


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 7 వెల : 4 గురువారం 19 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



## అవినీతిపై చర్యకు
# ప్రధాని వెనకడుగు

హైదరాబాద్,డిసెంబర్18: భారత వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకు పోయాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను పెంపొందించిందని చెప్పారు. అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తాకట్టుపెట్టారని ఆక్షేపించారు. ఆదానీని ప్రధాని వెనకేసుకుని వచ్చినా, అమెరికా మాత్రం వదలదని హెచ్చరించారు. ఆదానీపై చర్యలకు ఢిల్లీలో కూడా ధర్నాకు వెనకాడబోమని సిఎం రేవంత్ హెచ్చరించారు. మణిపూర్ అల్లర్లు, అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు 'చలో రాజ్‌భవన్' చేపట్టారు. రాజ్‌భవన్ సమీపంలో సీఎం బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయి. చట్టప్రకారం చర్యలు తీసు కోవాలని ఎఫ్‌బీఐ నివేదించడంతో అక్కడి ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. దేశం పరువును మంటగలిపిన అదానీపై విచారణ జరగాలి. దీనిపై విచారణకు జేపీసీ నేతృత్వం వహించాలి.

మిగతా 2లో...

## ఆదానీ గురించి మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు

●గురివింద చందంగా కాంగ్రెస్ వ్యవహారం ●సిఎం ధర్నా చేయడం దారుణం: కిషన్ రెడ్డి



/హైదరాబాద్,డిసెంబర్18: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. తన మంత్రివర్గ సహచరులతో పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి హైదరాబాద్ రాజ్ భవన్ ముందు ధర్నా చేయడం విడ్డూరంగా ఉందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి వ్యవహారం గురివింద గింజ సామెతను తలపిస్తోందని.. అదానీ అంశంపై మాట్లాడే నైతిక హక్కు రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రూ.100 కోట్లు అదానీ కంపెనీ నుంచి సీఎస్ఆర్ ఫండ్స్ రూపంలో తీసుకుని ఒప్పందాలు తీసుకున్నారని.. ఎందుకోసం రూ. 100 కోట్ల సహాయం అడిగారో, ఎందుకు కలిసి ఫొటోలు దిగారో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. వందకోట్ల రూపాయలను స్కిల్ యూనివర్సిటీకి ఖర్చు పెట్టేందుకు ఒప్పందం చేసుకున్నప్పుడు గుర్తులేదా అంటూ ప్రశ్నించారు. వందకోట్ల సహాయం ఎందుకు అడిగారు? ఎందుకు ఇస్తామన్నారు?.. ఇవన్నీ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీని సవాల్ చేస్తున్నా.. రేవంత్ అయినా రాహుల్ గాంధీ అయినా.. ఏ ప్రాతిపదికన అదానీ మీద చర్యలు తీసుకోవాలో చెప్పాలని ప్రశ్నించారు. ఒక సాక్ష్యం చూపిస్తారా అంటూ సవాల్ విసిరారు.

మిగతా 2లో...

## జమిలి కోసం జేపీసీ.. 31 మందితో కమిటీ !




న్యూఢిల్లీ,డిసెంబర్ 18:జమిలి ఎన్నికలకు సంబంధించి కేంద్రం జేపీసీ (జాయింట్ పార్లమెంటరీ కమిటీ)ని ఏర్పాటు చేసింది. పీపీ చౌదరి ఛైర్మన్‌గా మొత్తం 31 మంది సభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఇందులో 21 మంది లోక్ సభ ఎంపీలు, 10 మంది రాజ్యసభ ఎంపీలు ఉంటారు. కాంగ్రెస్ పార్టీ తరపున ప్రియాంక గాంధీ వాద్రా పేరును ప్రకటించారు.కాగా, వన్ నేషన్-వన్ ఎలక్షన్‌కు సంబంధించి లోక్‌సభలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుకు సంబంధించిన బిల్లులను ఈ కమిటీ పరిశీలిస్తుంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ రేపు (గురువారం) లోక్‌సభలో జేపీసీ ప్రతిపాదనను ప్రవేశపెట్టనున్నారు.

మిగతా 2లో...

## ఆటో డ్రైవర్ల వేషధారణలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు




హైదరాబాద్,డిసెంబర్18: ఆటో డ్రైవర్ల యూనిఫామ్ లు ధరించి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బుధవారం అసెం బ్లీకి వచ్చారు. ఆటోను నడుపుకుంటా అసెంబ్లీకి కేటీఆర్ వెళ్లారు. ఆటో డ్రైవర్లకు ఎన్నికల మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆటో కార్మి కుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆటో డ్రైవర్ల వేసుకునే ఖాకీ చొక్కాలు ధరించి బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అసెంబ్లీకి హాజరయ్యారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలతో రాష్ట్రంలో 93 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని కేటీఆర్ ఆరోపించారు. ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. అంతే కాకుండా ఆటో డ్రైవర్లకు రూ. 12 వేల ఆర్థిక సహాయాన్ని అందించాలని బీఆర్ఎస్ కోరింది. ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. నిన్న అసెంబ్లీలో లగచర్ల రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ తో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధు లు, అసెంబ్లీకి నల్ల చొక్కా లు, చేతులకు బేడీలు వేసుకొనిఅసెంబ్లీకి వచ్చారు. ఆటోరిక్షాలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అసెంబ్లీకి వచ్చిన విషయమై మంత్రి పొన్నం స్పందించారు. ఆటో రిక్షా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని ఆయన చెప్పారు.

# ధరణి స్థానంలో భూ భారతి

● ఇక పక్కాగా రెవెన్యూ రికార్డులు ● ప్రజలకు భరోసానిచ్చేలా కొత్త చట్టం ● ధరణి సమస్యలకు చెక్ పెట్టే విధంగా మార్పులు ● అన్ని వర్గాలతో చర్చలు..సలహాలతో కొత్త చట్టం ● వివాదాల పరిశీలనకు కొత్తగా ట్రిబ్యునల్ ఏర్పాటు ● గ్రామానికో రెవెన్యూ అధికారి నియామకం ● అసెంబ్లీలో కొత్త రెవెన్యూ చట్టం తెచ్చిన ప్రభుత్వం ● గత పాలకుల ధరణి మోసాలను ఎండగట్టిన పొంగులేటి



/హైదరాబాద్,డిసెంబర్18: తెలంగాణ భూభారతి 2024 బిల్లును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఇద్దరు వ్యక్తులు తయారుచేసిన ధరణి, ఆర్‌వోఆర్ చట్టాన్ని ప్రక్షాళన చేశామని మంత్రి తెలిపారు. దొరల గడీల్లో కూర్చుని తయారుచేసిన 2020 చట్టాన్ని పూర్తిగా ప్రక్షాళన చేశామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ నాలుగు గోడల మధ్యన కూర్చొని ధరణి పోర్టల్ తెచ్చారని, వేల పుస్తకాలు చదివిన మేధావి తెచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టంతో లక్షల సమస్యలు వచ్చాయన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఇద్దరు వ్యక్తులు తయారుచేసిన ధరణి, ఆర్‌వోఆర్ చట్టాన్ని ప్రక్షాళన చేశామని మంత్రి తెలిపారు. హరీష్ రావు తమకు లిఖితపూర్వకంగా ఇచ్చిన సూచనలను కూడా బిల్లులో పొందుపరచామన్నారు. దొరల గడిల్లో కూర్చుని తయారుచేసిన 2020 చట్టాన్ని

మిగతా 2లో...

## లోటుపాట్లు సరిచేసుకుంటాం

- అక్రమార్కులను వదిలేది లేదు.
- 5 నెలల్లో 200 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి



వివరాలు 2లో



వివరాలు 2లో

## ధరణి పేరుతో భారీగా భూదందా బదలాయింపు

- భూమాయతో కాళేశ్వరంను మించిన అవినీతి
- భూముల మాయపై ఫోరెన్సిక్ ఆడిట్
- డిప్యూటి సిం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

## గజ..గజ..సింగిల్ డిజిట్‌కే పడిపోయిన ఉష్ణోగ్రతలు

● వణుకుతున్న ప్రజలు

హైదరాబాద్,డిసెంబర్18:రాష్ట్రంలో చలి తీవ్రత మరింత పెరిగింది. పలు ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాయంత్రం 5 గంటల నుంచే చలి మొదలై.. ఉదయం 10 గంటల దాకా చలి తగ్గకపోవడంతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే జనం గజగజ వణికిపోతున్నారు. మంగళవారం రాత్రి రాష్ట్రవ్యాప్తంగా అన్నిచోట్ల సాధారణం కంటే 3 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అత్యల్పంగా హైదరాబాద్‌లో 6.2 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. పటాన్‌చెరులో 7డిగ్రీలు, మెదక్‌లో 7.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో 11.9 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పడిపోయాయి. శీతలగాలుల నేపథ్యంలో ఇప్పటికే ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఈ జిల్లాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ అధికారులు సూచించారు. రానున్న రెండు రోజుల్లో చలి తీవ్రత మరింత అధికంగా ఉండే అవకాశం ఉందని హెచ్చరించారు.



## ఎఫ్‌డిసి ఛైర్మన్‌గా దిల్‌రాజ్ బాధ్యతలు

- అభినందనలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి



వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జమిలి కోసం జేపీసీ.. 31 మందితో కమిటీ !

(మొదటి పేజీ తరువాయి)

చివరి వారంలో ఈ జేపీసీ కమిటీ తన నివేదికను సమర్పిం చనుంది. **జమిలి ఎన్నికల జేపీసీ కమిటీ సభ్యులు వీరే !...** పీపీ చౌదరి, డాక్టర్ సీఎం రమేష్, బన్సూరీ స్వరాజ్, పరుషోత్తం భాయ్ రూపాలా, అనురాగ్ సింగ్ ఠాకూర్, విష్ణు దయాల్ రామ్, భర్తృహరి మహతాబ్, డాక్టర్ సంబిత్ పాత్ర, అనిల్ బాలుని, విష్ణు దత్ శర్మ, ప్రియాంక గాంధీ వాద్రా, మనీష్ తివారీ, సుఖ్‌దేవ్ భగత్, ధర్మేంద్ర యాదవ్, కళ్యాణ్ బెనర్జీ, టీఎం సెల్వగణపతి, జీఎం హరీష్ బాలయోగి, సుప్రియా సూలే, డాక్టర్ శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే, చందన్ చౌహాన్, బాలశౌరి వల్లభనేని.. ప్రస్తుతానికి లోక్‌సభ నుంచి ఎంపికైన 21 మంది సభ్యుల పేర్లను మాత్రమే కేంద్రం వెల్లడించారు. మిగిలిన 10 మంది రాజ్యసభ ఎంపీల పేర్లను త్వరలోనే ప్రకటించనున్నారు.

## ఎఫ్‌డిసి చైర్మన్‌గా దిల్‌రాజ్ బాధ్యతలు

**- అభినందనలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి**

/హైదరాబాద్,డిసెంబర్18: రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా దిల్‌రాజు బుధవారం ఉదయం పదవీ భాద్యతలు స్వీకరించారు. మాసాబ్ ట్యాంక్ లోని ఎఫ్. డీ.సి కార్యాలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పదవీ భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యక్రమానికి హాజరై దిల్ రాజ్ ను అభినందించారు. తెలంగాణా లో ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఇండస్ట్రీకి చెందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వడంలో దిల్ రాజు సేవలు ఎంతగానో ఉపయోగపడతాయాని ఈ సందర్భంగామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ కి చెందిన షూటింగ్స్ తెలంగాణా లో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని కృషి చేస్తానని దిల్ రాజ్ పేర్కొన్నారు.

## లగచర్ల దాడి కేసులో ఊరట

**- నిందితులకు బెయిల్ మంజూరు**

/హైదరాబాద్,డిసెంబర్18:లగచర్లలో అధికారులపై దాడి కేసులో నిందితులందరికీ నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం బెయిల్‌ను మంజూరు చేసింది. పట్నం నరేందర్ రెడ్డితో పాటు సురేష్, మిగతా నిందితులు అందరికీ బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పట్నం





నరేందర్ రెడ్డి రెండు 50 వేల ష్యూరిటీలు, మిగతా వారు 20 వేల పూచీకత్తు సమర్పి ంచాలని కోర్టు ఆదేశించింది. మూడు నెలల పాటు ప్రతి బుధవా రం పోలీసుల ముందు విచారణ హాజరుకావాలని పట్నం నరేం దర్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా కంపెనీ స్థాపనపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , ఇతర రెవెన్యూ అధికారులపై స్థానికుల దాడి జరిగింది. ఈ దాడిలో అధికారులు ప్రయాణి స్తున్న వాహనాలను రాళ్లతో ధ్వంసం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై దాడి జరగడంతో రాష్ట్ర రాజకీ యాల్లో కలకలం రేపింది. కాంగ్రెస్ పార్టీ ఈ ఘటన వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందని ఆరోపించింది. స్థానికులను రెచ్చగొట్టి అధికారులపై దాడి చేయించారని కాంగ్రెస్ విమర్శలు చేసింది. బీఆర్ఎస్ నేతల ఆదేశాల మేరకు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తన అనుచరుడు భోగమోని సురేష్‌తో కలిసి ఈదాడి ఎలాన్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## విద్యార్థులకు జరిగిన నష్టానికి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే : హరీశ్‌రావు

/హైదరాబాద్,డిసెంబర్18: తెలంగాణలో ఎంబీబీఎస్, బీహెచ్‌ఎంఎస్/బీఏఎంఎస్ చేసిన వారికి స్థానిక కోటా పరిధిలోనే పీజీ కోర్సుల్లో అడ్మిషన్‌లు కల్పించాల్సి ఉంటుందని హైకోర్టు తేల్చిచెప్పడంపై బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు స్పందించారు. మెడికల్ అడ్మిషన్లలో కాంగ్రెస్ ప్రభుత్వం లోకల్ కోటా నిబంధనలు స్థానికుల అవకాశాలను దెబ్బతీస్తాయని తాము ఆనాడే చెప్పామని గుర్తుచేశారు. ఈరోజు కాంగ్రెస్ తెచ్చిన లోకల్ కోటా నియమాలను హైకోర్టు రద్దు చేసిందని తెలిపారు. ఎంబీబీఎస్ అడ్మిషన్లు ఆ తప్పుడు నియమాలతో జరిగినందువల్ల వందలాది మంది స్థానిక అభ్యర్థులకు నష్టం జరిగిందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు జరిగిన నష్టానికి పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఆయన స్పష్టం చేశారు.

# అవినీతిపై చర్చకు ప్రధాని వెనకడుగు

(మొదటి పేజీ తరువాయి)

అదానీ అవినీతిపై చర్చ, జేపీసీ వేసేందుకు కేంద్రం సిద్ధంగా లేదు. అలా చేస్తే అదానీ జైలుకి వెళ్లాల్సి వస్తుంది. ఆయన్ను కాపాడేందుకు ప్రధాని మోదీ యత్నిస్తున్నారు. ఈ అంశంపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు కష్టపడి దేశ ప్రతిష్టను కాంగ్రెస్ పెంచితే.. ప్రధాని మోడీ, ఆయన మిత్రుడు అదానీ కలిసి దేశ పరువు తీశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లస్ రోడ్ నుండి రాజ్ భవన్ వరకు కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి రాజ్ భవన్ రూట్‌లో బైఠాయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వ్యాపారం చేసేందుకు బిలియనీర్ అదానీ లంచాలు ఇచ్చినట్లు అమెరికా దర్యాప్తు సంస్థలు తేల్చాయి.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిలదీశారు.. కానీ ప్రధాని మోడీ దీనిపై మౌనంగా ఉంటున్నారని అన్నారు. అదానీతో ప్రధాని మోడీకి లాలూచీ ఒప్పందం ఉందని.. అందుకే అదానీ కాపాడటానికి ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు రాజ్ భవన్ ముట్టడించామని తెలిపారు. మా పోరాటం ఇక్కడితో ఆగదని.. అదానీ అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రపతి భవన్ ముందు ధర్నా చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వమే ధర్నాలు చేయడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు.. కానీ దేశ ప్రతిష్టను కాపాడుకోవడానికే రోడ్డుపై నిరసన తెలపాల్సి వచ్చిందన్నారు. పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే నిరసన చేపడుతున్నామని స్పష్టం చేశారు. విధిలేని పరిస్థితుల్లోనే మేం ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి వచ్చిందని.. ముఖ్యమంత్రి ధర్నా చేస్తారా అని బీఆర్ఎస్ అంటోంది.. నేను ధర్నా చేయను.. మరీ వాళ్లు వచ్చి చేస్తారా అని ప్రశ్నించారు. అదానీ అంశంపై బీఆర్ఎస్ వైఖరి ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పై అంటే అసెంబ్లీలో ఆదానీ అంశంపై చర్చించి తీర్మానం చేస్తామని అన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో ఆయన మిత్రుడు, బిలియనీర్ గౌతమ్ అదానీ దేశ సంపద దోచుకుంటున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని అదానీ దేశ ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని ఆరోపించారు. అదానీ దేశ ప్రజలను సొమ్మును ఏ విధంగా దోచుకుంటున్నారు.. బ్యాంకులను ఓ విధంగా మోసం చేశారో హిండెన్ బర్గ్, అమెరికా న్యాయవాదులు చెప్పారని గుర్తు చేశారు. అదానీ ఆర్థిక అవకతవకలపై పార్లమెంట్‌లో చర్చ కోసం కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఫైర్ అయ్యారు. కొన్ని నెలలుగా జాతుల మధ్య అల్లర్లతో మణిపూర్ అట్టుడికిపోతున్న మోడీ నోరు విప్పడం లేదని విమర్శించారు. ఈ క్రమంలోనే అదానీ ఇష్యూ, మణిపూర్ అల్లర్ల విషయంలో ప్రధాని మోడీ మౌనాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ఆందోళనలకు దిగామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు దీనిలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. అనంతరం రాజ్‌భవన్ సమీపంలో రోడ్డుపై సీఎం రేవంత్, మంత్రులు, నేతలు బైఠాయించి నిరసన తెలిపారు.

# ఆదానీ గురించి మాట్లాడే అర్హత రేవంత్‌కు లేదు

(మొదటి పేజీ తరువాయి)

ముందు, న్యాయస్థానాల ముందు, ప్రజలముందు ఆధారాలు చూపించకుండా.. విమర్శలు చేయడం సరికాదన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో ఇటీవల వివిధ రాష్ట్రాల ఎన్నికల్లో వరుసగా ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకుంటున్న పార్టీ.. ఇవాళ ఫ్రస్టేషన్‌లో అదానీ మాట మాట్లాడుతోందన్నారు. కేంద్ర ప్రభుత్వం పొరపాటు చేసిందని, కేంద్రం అవకతవకలకు పాల్పడిందని కాంగ్రెస్ పార్టీ ఇవాళ నిరూపించగలదా అంటూ ప్రశ్నలు గుప్పించారు. మాటమీద నిలబడే సత్తాలేక.. ఇవాళ విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏడాదిగా సరైన పాలన లేదని.. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవినీతి మీద విచారణ లేదని కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుండా అన్నిరకాల వైఫల్యంతో.. 12 ఏళ్లలో రావాల్సిన ప్రజావ్యతిరేకతను 12 నెలల్లోనే కూడగట్టుకున్నారన్నారు. ఇవాళ కేంద్ర ప్రభుత్వం మీద, మోడీ మీద వ్యక్తిగత విమర్శలు చేస్తూ.. రేవంత్ రెడ్డి ధర్నా చేయడాన్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. రేవంత్ రెడ్డి కేసీఆర్ వైపే ఉన్నారని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ దోస్తులేనంటూ కిషన్ రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతే.. మళ్లీ బీఆర్ఎస్ పార్టీయే రావాలని కాంగ్రెస్ అధిష్టానం.. రేవంత్ రెడ్డిని హెచ్చరించిందా అంటూ కిషన్ రెడ్డి ఆరోపణలు చేశారు.అందుకే రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ పాట పాడుతున్నాడా అంటూ ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ బొమ్మ బొరుసు లాంటి వ్యక్తులు అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. దొందూ దొందే అని.. ఈ రెండు పార్టీల పాలనకు తేడా లేదని అన్నారు. ప్రజలను వంచించడంలో తెలంగాణ సంపదను దోచుకోవడంలో, కుటుంబ పరిపాలన తీసుకురావడంలో, కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి తేడా లేదని విమర్శించారు. పార్టీ ఫిరాయింపుల విషయంలో.. ఆ రెండు పార్టీల పనిచేసే తీరు ఒక్కటేనన్నారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను మూకుమ్మడిగా.. ప్రజాతీర్పును అగౌరవపరిచిన పార్టీలు నాడు బీఆర్ఎస్, నేడు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పీఏసీ ఛైర్మన్‌గా, ఎంపీ అభ్యర్థిగా.. కాంగ్రెస్ నియమించడం కంటే బలమైన దోస్తీ ఉంటుందా అంటూ ప్రశ్నించారు. కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా కేసీఆర్ మారిస్తే.. రేవంత్ రెడ్డి మరింత దిగజారుస్తున్నాడని వ్యాఖ్యానించారు. ఎవరు, ఎప్పుడు అప్పులిస్తరో తెలుసుకునేందుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసిన చరిత్ర రేవంత్ రెడ్డిదంటూ విమర్శింటారు.

# ధరణి స్థానంలో భూ భారతి

(మొదటి పేజీ తరువాయి)

పెట్టి 40 రోజులు అభిప్రాయాలు సేకరించామన్నారు. 33 జిల్లాల్లో ప్రజల అభిప్రాయాలు తీసుకొని కొత్త భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని చెప్పారు.కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన దరావత్ రవి అనే బీఆర్ఎస్ ఎంపీటీసీ తన వద్దకు వచ్చారని, ఆ గ్రామంలో సర్వే నంబర్ 149 నుంచి 160 లో ఉన్న భూమి ధరణి వచ్చాక అటవీ భూమిగా మార్చారని చెప్పారన్నారు. వారి స్థానిక ప్రజాప్రతినిదులకే ధరణి న్యాయం చేయలేదన్నారు. అలాంటి వారికి న్యాయం చేసేలా కొత్త చట్టం తీసుకువచ్చామని చెప్పారు. 18లక్షల ఎకరాలు పార్ట్ బిలో ఉందన్నారు. గతంలో ఆ భూమికి పాస్ బుక్కులు ఉంటే ఎందుకు పార్ట్ బి లో చేర్చారని ప్రశ్నించారు. కొత్త చట్టం ద్వారా పార్ట్ బి లోని భూముల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అబాది, గ్రామ కంట భూములకు పరిష్కారాలు ఈ కొత్త చట్టంలో ఉన్నాయన్నారు. పొజిషన్‌కు, పాసుబుక్కులో ఉన్న భూ విస్తీర్ణ వ్యత్యాసాలను సరిచేసే అవకాశం ఉందన్నారు.మ్యుటేషన్‌పై అభ్యంతరాలు ఉంటే ఆర్డీవో ఆధ్వర్యంలో అప్పీల్ అథారిటీని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వారసత్వ ఆస్తుల అభ్యంతరాలపై అప్పీల్ అథారిటీకి వెళ్లే అవకాశం ఉంటుందన్నారు. క్రాస్ చెక్ చేసి మ్యూటేషన్ చేసే అధికారం ఆర్డీవోకి కొత్త చట్టంలో కల్పిస్తుందన్నారు. సభ్యుల నుంచి మంచి సూచనలు వస్తే ఈ బిల్లులో చేర్చడానికి తమకు ఎలాంటి బేషజాలు లేవని స్పష్టం చేశారు. ఎమ్మార్వో రిజిస్ట్రేషన్ చేస్తారన్నారు. ఆర్డిఓ, కలెక్టర్ అప్పీల్ అథారిటీగా ఉంటారన్నారు. ఆ తర్వాత అప్పీల్ చేసుకోవడానికి ఒక ట్రిబ్యునల్ కూడా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. 2020 కి ముందు 9,24,000 సాధబైనామా దరఖాస్తులు చేసుకున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.అర్ధరాత్రి అసెంబ్లీ బిజినెస్ ఎజెండాపై విపక్షాల గరం : అసెంబ్లీ బిజినెస్ ఎజెండాను ప్రభుత్వం అర్ధరాత్రి 12గంటల తర్వాత పెట్టడం సమంజంగా లేదంటూ ప్రతిపక్ష సభ్యులు ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్, సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీలో భూ భారతి బిల్లు ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఆ వెంటనే చర్చ పెట్టడంపై బీఆర్ఎస్ సహా ఎంఐఎం, బీజేపీలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పిదమే ఈ ప్రభుత్వం కొనసాగిస్తోందని, అర్ధరాత్రి 12గంటల వరకు అసెంబ్లీ బిజినెస్ ఎజెండా కనిపించడం లేదన్నారు. ఒక బిల్లుపై మాట్లాడాలంటే కనీసం 12గంటల సమయం అవసరమన్నారు.ఇప్పుడే బిల్లు పెట్టి ఇప్పుడే సలహాలు, సూచనలివ్వమంటే ఎలా కుదురుతుందని ప్రశ్నించారు. మరోసారి ఇలాంటి పొరపాట్లు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. బీజేపీ సభ్యుడు పాల్వాయి హరీష్ మాట్లాడుతూ అర్ధరాత్రి 12 గంటల తర్వాతా బిజినెస్ ఎజెండా పెట్టడాన్ని తప్పుబట్టారు. ఇది శాసన సభలో సభ్యుల హక్కులను ఈ సభ ఉల్లంఘిస్తుందని విమర్శించారు. బిల్లుపై కనీసం ఒక రోజు వర్కింగ్ డే ముందే మాకు అమెండ్మెంట్ పంపాలని కోరారు. సీపీఐ సభ్యుడు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ భూ భారతి ప్రాధాన్యతతో కూడిన బిల్లు కావడంతో దీనిపై సభ్యులకు అధ్యయనానికి ఈ రోజు సమయమిచ్చి రేపు బిల్లుపై చర్చ పెట్టాలని కోరారు.

# లోటుపాట్లు సరిచేసుకుంటాం

- అక్రమార్కులను వదిలేది లేదు.
- 5 నెలల్లో 200 ఎకరాల ప్రభుత్వ భూమి స్వాధీనం
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి



/హైదరాబాద్,డిసెంబర్18:లోటుపాట్లు ఏమైనా ఉంటే వాటిని సవరించుకొని మరింత నిబద్ధతతో హైడ్రా పనిచేస్తోందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. వివిధ సందర్భాలలో కోర్టులు ఇచ్చిన తీర్పులకు లోబడి హైడ్రా ముందుకు వెళ్తోంది. ప్రభుత్వం దిశానిర్దేశం మేరకు హైడ్రా పని చేస్తుంది. హైడ్రాను బలోపేతం చేయడానికి ప్రభుత్వం పలు అధికారాలను కట్టబెట్టింది. సాంకేతికంగా కూడా మరింత బలంగా తయారవుతుంది. గత 5 నెలల్లో హైడ్రా దాదాపు 200 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్ నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కీలక ప్రకటన చేసింది. హైడ్రా ఏర్పడక ముందు అనుమతిచ్చిన ఏ కట్టడాలనూ హైడ్రా కూల్చదని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.పేదలను ముందు పెట్టి వెనుక నుంచి చక్రం తిప్పుతున్న ల్యాండ్ గ్రాబర్స్ చర్యలను హైడ్రా తీవ్రంగా పరిగణిస్తుంది. మల్లంపేట కొత్వాల్ చెరువు, అమీన్‌పూర్‌లో కూల్చివేసినవి అక్రమ కట్టడాలే. ఎఫ్‌టీఎల్ మార్కింగ్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నాం. కాలనీ సంక్షేమ సంఘాలు, ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు హైడ్రా ప్రాధాన్యత ఇస్తుంది. 12 చెరువుల్లో కూల్చివేతలు చేపట్టాం.. చెరువుల పునరుద్ధరణకు ప్రభుత్వానికి నివేదించాం. ప్రభుత్వం అనుమతి ఇచ్చిన వెంటనే పనులు మొదలు పెడతాం. 5 నెలల అనుభవాల నుంచి హైడ్రా అనేక అంశాలపై స్పష్టమైన వైఖరితో ముందుకెళ్తోంది.

# ఆటో డ్రైవర్ల తీర్మానానికి బీఆర్ఎస్ వాయిదా

/హైదరాబాద్,డిసెంబర్18: ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ వాయిదా తీర్మానం ఇచ్చింది. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంతో పాటు.. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వ ముందుచూపు లేని విధానాల వల్ల రాష్ట్రంలో ఆటో డ్రైవర్లు ఉపాధి అవకాశాలు కోల్పోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ తమ వాయిదా తీర్మానంలో పేర్కొంది. కాబట్టి ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేసింది. ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ప్రతి ఆటోడ్రైవర్‌కు ఏటా 12వేల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని పేర్కొంది.

# ధరణి పేరుతో భారీగా భూదందా బదలాయింపు

- భూమాయతో కాళేశ్వరంను మించిన అవినీతి
- భూముల మాయపై ఫోరెన్సిక్ ఆడిట్
- డిప్యూటి సిం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



/హైదరాబాద్,డిసెంబర్18:తెలంగాణ రాష్ట్రంలో ధరణి పేరుతో పెద్దఎత్తున భూ బదలాయింపు దందా జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ భూములు పూర్తిగా ప్రైవేటు వ్యక్తుల పరం అయ్యాయని భట్టి ధ్వజమెత్తారు. సుమారు రూ. 1.50 లక్షల కోట్ల విలువైన భూములు చేతులు మారాయని ఉపముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు ఈ భూ దందాతో పోల్చితే కాళేశ్వరం వ్యవహారం చిన్న విషయమని ఆయన చెప్పారు. వ్యక్తిగత రెండు, మూడేళ్లపాటు ప్రతి రోజూ ఇదే చేశారని, పార్ట్-బి భూములన్ని సక్రమం చేసుకున్నారని భట్టి ఆరోపించారు. దీని మొత్తాన్ని ఫోరెన్సిక్ ఆడిట్ చేయబోతున్నట్లు ఉపముఖ్యమంత్రి తెలిపారు. హైదారాబాద్ పరిధిలోనే ఇలాంటి భూములు సుమారు 15 వేల ఎకరాలు ఉంటాయని అంచనా వేస్తున్నామని, అంత కంటే ఎక్కువగానే ఉండే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. పార్ట్-బిలో భూమి అనుకున్న వారి పేరు మీద రిజిస్ట్రేన్ చేశారని, ఆ తర్వాత వారు ఇంకొకరి పేరు మీద మ్యూటేషన్ చేశారని, ఇలా పెద్ద దందా జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ భూముల గురించి అడిగేవారు లేరని.. ఇనాం, ఎండోన్మెంట్, వక్ఫ్, అవెక్యు భూములన్నీ లూటీ చేశారని డిప్యూటీ సీఎం భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ భూముల యజమానులు దేశంలో లేరని, వారంతా పాకిస్థాన్ వెళ్లారని, ఎవ్వరూ అబ్జెక్షన్ చెప్పకపోవడంతో అధికారులు సైతం సహకరించారని భట్టి ఆరోపించారు. ధరణి వల్ల అక్రమంగా రిజిస్ట్రేషన్ అయిన భూమి ముగ్గురు, నలుగురు వ్యక్తుల మీద బదలాయింపు అయిందని ఆయన చెప్పారు. అదంతా ఇప్పుడు వాళ్ల హక్కు అయ్యిందని, ప్రభుత్వం ఎన్‌వోసీ ఇచ్చింది కాబట్టి భూమి వాళ్లదేనని చెప్పారు. ఫోరెన్సిక్ ఆడిట్‌లో అన్ని నిజాలూ నిగ్గు తేలుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క చెప్పారు.

# జమ్ముకశ్మీర్‌లో అగ్ని ప్రమాదం.. ఆరుగురి మృతి

శ్రీనగర్, డిసెంబర్ 18: జమ్ముకశ్మీర్‌లోని కథువాలో బుధవారం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. శివనగర్‌లోని ఓ ఇంట్లో మంటలు చెలరేగడంతో ఇల్లంతా దట్టమైన పొగ వ్యాపించింది. దీంతో ఊపిరాడక ఆరుగురు మరణించారు. మరో ముగ్గురు అపస్మారకస్థితిలోకి వెళ్లారు. వారిని చికిత్స నిమిత్తం కథువాలోని జీఎంసీ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలు



**ఇబ్రహీంపట్నం :**
దేశ ప్రతిష్టను దెబ్బతీసేలా గౌతమ్ అదానీ ఆర్థిక అవకతవకలు మణిపూర్ అల్లర్లపై ప్రధాని మోదీ నిర్లక్ష్య వైఖరికి ఏఐసీసీ పిలుపు మేరకు , టీపీసీసీ ఆధ్వర్యములో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం లో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారు పాల్గొనున్న ..చలో రాజ్ భవన్ కార్యక్రమనికి ఇబ్రహీంపట్నం ముద్దుబిడ్డ గౌరవ శాసనసభ్యులు శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి గారి ఆదేశానుసారం ఈరోజు చలో రాజ్ భవన్ కార్యక్రమానికి బయలు దేరిన ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ నాయకులూ ..గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ చిలుక . మధుసూదన్ రెడ్డి గారు , ఇబ్రహీంపట్నం వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ , జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల . సుధాకర్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పార్టీ నాయకులూ %ఛ% యూత్ కాంగ్రెస్ నాయకులూ తదితర నాయకులూ ..బయలు దేరడం జరిగింది .

## తెలంగాణ ప్రజల కోసం దేశ ప్రజల కోసం త్యాగాలు చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్ర

**సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి**





**మహేశ్వరం :** భారత స్వాతంత్ర పోరాటంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం ఆత్మ బలిదానాలు చేసి జైలు జీవితాలు గడిపిన వీర చరిత్ర కలిగిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి అన్నారు... కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని డిసెంబర్ 26న జరిగే ఉత్సవాల వాల్ పోస్టర్ ను బాలాపూర్ మండల కార్యాలయం లెనిన్ నగర్ లో ఈరోజు ఆవిష్కరించారు... ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు భూములు పంచాలని ప్రభుత్వ ఎజెండాగా మార్చిన ఘన చరిత్ర సిపిఐ పార్టీది అని అన్నారు... శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు నల్ల డబ్బును తీసుకువచ్చి పేదవాళ్లకు జీరో అకౌంట్ లో 15 లక్షలు వేస్తామని వేయలేదని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదని ధరలు నియంత్రించలేదని ఇవన్నీ చేయకపోగా వైశామ్యాలు రెచ్చగొట్టి మత రాజకీయాలు చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన సాగిస్తూ జెమిలీ ఎన్నికలు తీసుకువచ్చి రాష్ట్రాల హక్కులను హరించే విధంగా చేయడం దుర్మార్గం అని అన్నారు...ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారు చంద్రశేఖర్ రెడ్డి,గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు పిచ్చిరాజు గిరిజన సంఘం జిల్లా నాయకులు రమావత్ చత్రు నాయక్, జటావత్ రెడ్యా నాయక్, కేతావత్ శీను నాయక్, వడిత్య దత్తు నాయక్, సిపిఐ నాయకులు వీరస్వామి, మొగులయ్య, సిహెచ్ శ్రీనివాస్, నందు,పి విజయ్,మహిళా సంఘం నాయకులు మీసాల లక్ష్మమ్మ,,కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు...

# వరంగల్ నగరంలో పోలీసులతో కదం తొక్కిన సిపి



**వరంగల్ :** శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వరంగల్ నగరంలో పోలీసులతో పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ చార్‌బౌలి, పోతక్ మహల్, మ్యూజికల్ పార్క్, రంగంపేట్ విధుల్లో పెట్రోలింగ్ నిర్వహించి ప్రజల్లో భరోసాను కలిగించారు. ముఖ్యంగా నేరాల నియంత్రణతో పాటు, నేరస్థులను పట్టుకోవడంలో పెట్రోలింగ్ విధులు చక్కని ఫలితాలు ఇస్తాయని సిపి తెలిపారు.

## బిజెపి పార్టీ బూతు అధ్యక్షులుగా వక్కల రాజు, తొర్రి లక్ష్మణ్ యాదవ్, భూక్య పరమేష్



**వర్ధన్నపేట, డిసెంబర్ 18 (న్యూస్9):-** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల్ ఏనుగల్లు గ్రామంలోని 241వ బూత్, 242వ బూత్, 244వ బూత్ ల పర్వతగిరి బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు జాలోతు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ జరిగినది. బూతు అధ్యక్షులుగా వక్కల రాజు, తొర్రి లక్ష్మణ్ యాదవ్, భూక్య పరమేష్ ఎన్నుకోవడం జరిగినది. బూతు అధ్యక్షులుగా ఎన్నికైన వీరిని పట్టాపురం ఏకాంతం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు, వర్ధన్నపేట మండల సంస్థాగత ఎన్నికల ఇంచార్జ్, మరియు సాంబయ్య యాదవ్, పర్వతగిరి మండల సంస్థాగత ఎన్నికల ఇంచార్జ్ సన్మానించినారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వీరు మాట్లాడుతూ బిజెపి పార్టీ భారతదేశంలో నరేంద్ర మోడీ నాయకత్వాన అనేక కార్యక్రమాలు చేసుకుంటూ దేశ ప్రజల మన్ననలు పొంది మూడవసారి ప్రభుత్వాన్ని కైవసం చేసుకోవడం జరిగినది. దేశంలో శాంతి, సమానత్వం, యువత రాజకీయాల్లోకి రావాలన్నా ఇవాళ దేశంలో బిజెపి ఒకటే కనపడుతుంది. పారిశ్రామిక రంగంలో గానీ, సాంకేతిక రంగాల్లో కానీ, ప్రపంచ దేశాలలో శాంతి నెలకొల్పే విధంగా మోదీ పరిపాలన కొనసాగుతుంది. అందుకే ప్రతి గ్రామంలో యువకులు గాని కార్మికులు గాని రైతులు గాని మహిళలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పార్టీలో తమ నాయకత్వాన్ని నిరూపించుకోవడం కోసం పనిచేస్తున్నారు

# నిజాయితీతో పని చేసి ప్రజల మన్ననలను పొందండి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా







**వరంగల్ :** నిజాయితీతో పని చేసి ప్రజల మన్ననలను పొందాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా స్టేషన్ ఘన్ పూర్ ఏసిపి కార్యాలయమును వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం తనిఖీ చేసారు. తనిఖీ భాగంగా ఏసిపి కార్యాలయమునకు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేసారు. అనంతరం పోలీస్ కమిషనర్ ఏసిపి కార్యాలయము నకు సంబంధించిన రికార్డులను పరిశీలించడంతో పాటు, ఏసిపి అధ్వర్యంలో దర్యాప్తు జరిగిన కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ ఆరా తీయడంతో పాటు, గ్రేవ్ కేసుల్లో నిందితుల అరెస్టు, దర్యాప్తు జరుగుతున్న తీరును పోలీస్ కమిషనర్ ఏసిపి కిషన్ అడిగి తెలుసుకోవడంతో పాటు, పెండింగ్‌లో వున్న ఎస్సీ,ఎస్టీ కేసులు, ఇతర గ్రేవ్ కేసుల వివరాలకు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. ఈ



సందర్భంగా పరకాల సబ్-డివిజనల్ పోలీస్ అధికారులతో కమిషనర్ మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో పోలీస్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని,ప్రతి పోలీస్ స్టేషన్‌తో పాటు, బ్యాంకులు, ఇతర ప్రధాన కూడళ్లల్లో సిసి కెమెరాలు ఏర్పాటు అధికారులు చొరవ చూపించాలని, నేరాల కట్టడి కోసం అధికారులు మరింత శ్రమించడంతో పాటు, నేరం జరిగిన వెంటనే స్టేషన్ అధికారులు వేగంగా స్పందించాలని. చట్టాలను అతిక్రమించే వ్యక్తుల పట్ల వారిని ఎట్టిపరిస్థితిలో వదలవద్దని, సమాజంలో ఏం జరుగుతోందని ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, ముందస్తు సమాచార సేకరణ అవసరమని, క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూ, ఓపిక,సహనంతో ప్రజలు ఇచ్చే ఫిర్యాదుల పరిశీలించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. ఈ తనిఖీలో వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్ , ఎ. ఎస్పీ మన్నన్ భట్,ఏసిపి భీం శర్మ స్టేషన్ ఘన్పూర్ సబ్%-%డివిజనల్ పోలీస్ అధికారులు, ఇన్స్‌స్పెక్టర్ జి. వేణు, రఘునాథ్ పల్లి సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,, ఎస్.ఐ లు వినయ్ కుమార్, రమేష్, నవీన్ కుమార్, నరేష్, శ్రవణ్ కుమార్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఆలపాటి రాజేంద్రప్రసాద్ ప్రచారం



**విన్నన్నపేట:నేటి ఉ భోదయం (ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సిద్ధార్థ ఎలైట్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో కృష్ణ గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు శ్రీ సిద్ధార్థ విద్యా సంస్థ అధినేత మేడా మోహనరావు పూలదండలతో భారీ ఘన స్వాగతం పలికారు.అనంతరం గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులతో ఆయన సమావేశమయ్యారు.ఈ కార్యక్రమంలో సిద్ధార్థ కరస్పాండెంట్ ఎం సత్యనారాయణ,కాజా శ్రీను,రమణ కుమార్,కుమార్,పరిశీలకులు చిట్టి బాబు,అశోక్ బాబు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ వినోద్ మిశ్రాకి ఘన నివాళి



**విన్నన్నపేట:న్యూస్ -9(ప్రతినిధి కమలాకర్)** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ విస్సన్నపేట మండల పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ వినోద్ మిశ్రా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం హరినాథ్ మాట్లాడుతూ కామ్రేడ్ వినోద్ మిశ్రా గొప్ప దార్శనికులనీ సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్నారు,దివంగత నేత కామ్రేడ్ వినోద్ మిశ్రా 26వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ సిపిఐ ఎంఎల్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిన మహనీయుడని ప్రశంసించారు.వినోద్ మిశ్రా భారతదేశానికి హిందూమతోన్మాద ఫాసిజం ప్రమాదం గురించి ముందే హెచ్చరించారన్నారు.అద్వానీ రథయాత్ర చేసే సందర్భంలోనూ బాబ్రీ మసీద్ విధ్వంసం చేసినప్పుడు ఆయన ఫాసిజం గురించి హెచ్చరించారని హరినాథ్ గుర్తు చేశారు.విప్లవ వామపక్ష బావుటాను సమున్నతంగా నిలపడంలో ఆయన చేసిన కృషి మర్చిపోలేనిదన్నారు.ఆనాటి నుండి నేటి వరకు సిపిఐ ఎంఎల్ ఎవరిని త్యాగాలు చేసిందని దాని ఫలితమే 11 మంది ఎమ్మెల్యేలు ఇద్దరు ఎంపీలు ఒక ఎమ్మెల్సీ బీహార్లో ను జారు?ఝ్డో ఇరువురు ఎమ్మెల్యేలను సాధించగలిగిందన్నారు. పార్లమెంటు పార్లమెంటేతర పోరాటాలతో సిపిఐ ఎంఎల్ తన ప్రత్యేకత సంతరించుకుంటోందని ఆయన అన్నారు.నేడు పెచ్చు మీరు తున్న హిందూ మతోన్మాద ఫాసిస్ట్ శక్తులను ఎదిరించటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని హరినాథ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూతం మారయ్య, కృష్ణకుమారి పాల్గొన్నారు.

## నరసాపురం గ్రామ పంచాయితీలో

# పొలం పిలుస్తుంది కార్యక్రమం



**విన్నన్నపేట:న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)** విస్సన్నపేట మండలం నరసాపురం రైతు సేవ కేంద్రం వద్ద పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏడిఏ శశికళ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబీలో సాగు చేసే రైతులు అందరూ తప్పనిసరిగా పంటల భీమాను నమోదు చేయించుకోవాలని, రైతులు పంటల భీమా కట్టు కోవటానికి క్రాప్ ఇన్సూరెన్స్ కొరకు కావలసిన దాఖ్య మెంటులు ఆధార్ కార్డ్, పొలం పాస్ బుక్ జిరాక్స్,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ మరియు రైతు సేవ కేంద్రంలో ఇచ్చే క్రాప్ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ తో కామన్ సర్వీస్ సెంటర్ సి.ఎస్.సి లో రబీ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్లో వంట పొలాలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాల్సిందిగా శశికళ తెలియజేసారు. రైతు కట్టవలసిన ప్రీమియంవరి(గ్రామము యూనిట్)కి 126 రూపాయలు ఎకరానికి, మొక్కజొన్న(మండలము యూనిట్)గా 126 రూపాయలు ఎకరానికి అని తెలియచేస్తూ పంటలకు భీమా చేయటకు చివరి తేదీ 31-12-2024 అని వివరించారు,కావున రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా తెలియజేసారు. అదేవిధంగా రైతులందరూ రబీ పంటకు ఇ-క్రాప్ లో నమోదు చేయించుకోవాల్సిందిగా,ఏ.ఒ రాజ్యలక్ష్మీ తెలియజేసారుతదుపరి విస్సన్నపేట మండలంలోని ఎరువుల షాపులను ఏడిఏ శశికళ, మండల వ్యవసాయ అధికారి రాజలక్ష్మి తనిఖీ చేశారు డిపిపి ఎరువుల బస్తాలను కంపెనీల వారిగా ఇన్ వాయిస్ లను మరియు స్టాకులు చెక్ చేసి శాంపుల్ తీసి పరీక్ష నిమిత్తం ఎరువుల ల్యాబ్ కి పంపిస్తున్నట్లు తెలియజేశారు.

# అదానీ అవినీతిపై పార్లమెంటరీ జేపీసీ కమిటీ వేయాలి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట,డిసెంబర్18( న్యూస్ 9 ):-** అదానీ అవినీతిపై పార్లమెంటరీ జేపీసీ కమిటీ వేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. బుధవారం ఏఐసీసీ ఆదేశాల మేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో రాజ్ భవన్ నిరసన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదానీ ఆర్థిక అవకతవకలపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,సీఎం రేవంత్ రెడ్డి,ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్ ఇందిరా గాంధీ విగ్రహం నుండి రాజ్ భవన్ వరకు భారీ జన సమీకరణతో ఛలో రాజ్ భవన్ కార్యక్రమానికి తరలి వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఏఐసీసీ ఇంచార్జ్ దీప దాస్ మున్షి,టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారని తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అమెరికాలో గౌతమ్ అధాని పై వచ్చిన ఆర్థిక అవకతవకలు దేశ వ్యాపార,ఆర్థిక రంగాలలో పరువును దెబ్బతీసాయన్నారు.అదానీపై ఆర్థిక అవకతవకలు,నేరారోపణలు,అవినీతి,మోసం, మని లాండరింగ్,మార్కెట్ మనిపులేషన్ లాంటి అంశాలపై ఆరోపణలు దేశ ప్రతిష్టను దెబ్బతీసాయని,అలాగే మణిపూర్ లో వరుసగా జరిగిన అల్లర్లు,విధ్వంసాలపై మోడీ ఇప్పటి వరకు అక్కడకు వెళ్లలేదంటూ మండిపడ్డారు.ప్రజా వ్యతిరేక, నిరంకుశ బీజేపీ ప్రభుత్వ వైఖరిని ప్రజలు గమనించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థి నాయకులు,వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు

**-సర్వేలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య**



**వర్ధన్నపేట,డిసెంబర్18( న్యూస్ 9):-** అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు.బుధవారం మండలంలోని కట్య్రాల గ్రామంలో మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ఇందిరమ్మ ఇళ్ళ సర్వే వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఒక్క పేదవాడికి కూడా ఇల్లు మంజూరు చేయకపోగా నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్లను సైతం రద్దు చేశారని అన్నారు.నేడు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు కట్టించేందుకు ఎస్సీ,ఎస్టీలకు ఆరు లక్షలు,బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు స్పష్టం చేశారు. అయితే ఇందిరమ్మ ఇళ్ళ సర్వే కోసం వచ్చే అధికారులకు గ్రామ ప్రజలు సహకరించి పూర్తి వివరాలు నమోదు చేపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సెక్రటరీ బూస్సా శ్రీనివాస్,గ్రామస్థులు పాల్గొన్నారు.

## రుణమాఫీకి కాని రైతులు ఎవరు అధైర్య పడొద్దని మీకు నేను అండగా ఉంటానన్న

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట, డిసెంబర్ 18 (న్యూస్ 9):-** వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా రుణమాఫీ కానీ రైతులు ఎవరు అధైర్య పడద్దని ప్రతిపక్షాల మాటలు నమ్మి అపోహలకు పోవద్దని రుణమాఫీ కాని రైతులు బ్యాంక్, పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, రుణం పొందిన ఖాతా నెంబరుతో కూడిన పత్రాలను వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని మండల అధ్యక్షులను సంప్రదించి మీ పత్రాలను వారికి అందజేస్తే వారు హనుమకొండ లో నా నివాస క్యాంప్ కార్యాలయంలో మా కార్యాలయ సిబ్బందికి మీ ధ్రువపత్రాలను సమర్పిస్తారు. అనంతరం మా కార్యాలయ సిబ్బంది కలెక్టర్ కార్యాలయానికి పంపించి రుణమాఫీ కాకపోవడానికి గల కారణం తెలుసుకొని పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు..

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india
News9India_
news9telugudaily

## గీత కార్మికుడిని పరామర్శించిన టీజీవైఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్,వెంకటేష్ గౌడ్



**వర్ధన్నపేట,డిసెంబర్18( న్యూస్ 9 ):-** తాటిచెట్టు పై నుండి జారిపడి తీవ్ర గాయలైన గీత కార్మికుడిని తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్,నాగపురి వెంకటేష్ గౌడ్ లు పరామర్శించారు. మండలంలోని నల్లబెల్లి గ్రామానికి చెందిన కల్లుగీత వృత్తిదారుడు ముత్యం ఏకాంబ్రం గౌడ్ బుధవారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి కిందపడిన ఘటనలో తన రెండు చేతులు పూర్తిగా విరిగి తీవ్ర గాయాలయ్యాయని తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్ తెలిపారు.దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలని,బాధితుడికి భార్య, చదువుకునే ఇద్దరు పిల్లలు ఉన్నారని వారికి ప్రభుత్వమే అండగా ఉండాలని కోరారు. అంతేకాకుండా తన వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించాలని ఇది ప్రభుత్వ వైఫల్యమని దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ లో ప్రభుత్వం ఏర్పాటు కాగానే గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తామని చెప్పి అధికారం వచ్చి సంవత్సరం గడిచినా ఇచ్చిన హామీలు ఒక శాతం కూడా అమలు చేయలేదని ధ్వజమెత్తారు.ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గీత కార్మికుల పైన దాడులు మానుకొని గీత కార్మికుల రక్షణకై నడుంబించాలని,కలుగీత కార్పోరేషన్ తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.బాధితుడికి రెండు చేతులు విరిగి నరాలు తెగినందున ఆరోగ్యశ్రీ వర్తించడం లేదని,తన వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించి 10 లక్షల రూపాయల నష్ట పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గీత కార్మికుల రక్షణ కవచాలు పూర్తిస్థాయిలో అందించాలని లేని యెడల తెలంగాణ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ ఆఫీసుల ఎదుట ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.గతంలో ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్,కల్లుగీత ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ రాష్ట్రంలో ఏ గీత కార్మికుడు అయిన ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడితే 24 గంటల్లో తక్షణ సహాయం 25వేల రూపాయలు అందించడమే కాకుండా వారికి ప్రభుత్వం నుండి రావలసిన నష్టపరిహారాన్ని కూడా రెండు నెలలలో అందించేవారని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నుండి ప్రమాదవశాత్తు గాయపడిన, మరణించిన గీత కార్మికులకు అందవలసిన తక్షణ నష్టపరిహారం ఇవ్వడం లేదని తెలిపారు.రాష్ట్రంలో రోజుకు పదుల సంఖ్యలో గీతా కార్మికులు ప్రమాదానికి గురవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం,రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.తక్షణమే ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేసి గీత కార్పొరేషన్ ను ఏర్పాటు చేయకుంటే రాబోయే స్థానిక ఎన్నికలలో గౌడ జాతి మోకు దెబ్బ రుచి చూపిస్తామని హెచ్చరించారు.గీత కార్మికుని పరామర్శించిన వారిలో గౌడ సంఘం నాయకులు చెంగల ఏకాంబరం గౌడ్,సాగర్ గౌడ్, జిల్లా గౌడ సంఘం నాయకులు ఉన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు మండల అధ్యక్షులు జటోత్ శ్రీనివాస్ నాయక్



**వర్ధన్నపేట, డిసెంబర్ 18 (న్యూస్9):-**పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామంలో ఆకస్మిత మరణం చెందిన నాంపల్లి దువ్వయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. మరియు బాద నరసింగరావు గారిని మరియు అనపర్తి కొమ్మాలు గారిని పరామర్శించడం జరిగింది. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్ రావు మరియు పర్వతగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మిట్టపల్లి నాగార్జున యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కారింగుల రాము,వర్కల కిరణ్, ఎండి మహబూబ్ పాషా బెల్లం కుమారస్వామి గుడి చైర్మన్ బెల్లం రాజు, ఆకుల సతీష్ గొల్లపెల్లి తిరుపతి గొల్లపల్లి శ్రీధర్ గోరంట సావిత్రి నాంపల్లి అశోక్ నాంపల్లి బిక్షపతి నాంపల్లి దేశాయ్ జన్ను నరసయ్య పునా సుధాకర్ గొల్లపల్లి యాదగిరి,మాజీ ఎంపీటీసీ మహమ్మద్ ఆలీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు,బానోత్ భాస్కర్ నాయక్, సల్ల వెంకన్న తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రపంచం మీద డాలర్ పెత్తనం

అంతర్జాతీయ ఆర్థిక, ద్రవ్య వ్యవస్థ ద్వారా అన్ని దేశాలకూ సౌకర్యంగా ఉండే ఒక చెల్లింపుల విధానాన్ని రూపొందించుకుని ఆ ప్రాతిపదికన వాణిజ్యాన్ని కొనసాగించవచ్చని కొంత మంది ఆర్థికవేత్తలు భావిస్తారు. కాని వాస్తవం అందుకు పూర్తి భిన్నం. పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల పెత్తనం మీద ఆధారపడి అంతర్జాతీయ వ్యవస్థ ఏర్పడింది. ఈ ఆర్థిక, ద్రవ్యవ్యవస్థ తిరిగి అదే సామ్రాజ్యవాదానికి అండగా నిలబడుతుంది. ఈ అంతర్జాతీయ వ్యవస్థకు ఇరుసు అమెరికన్ డాలర్. ఐతే, అంతర్జాతీయ వాణిజ్యంలో పాల్గొనే వివిధ దేశాల మధ్య పరస్పరం జరిగే వాణిజ్యానికి ఈ డాలర్ పెత్తనం ప్రతిబంధకంగా ఉంటోంది. ఉదాహరణకు, 1వ దేశానికి 'క' అనే సరుకు అవసరం అనుకోండి. అది 2వ దేశం తయారు చేస్తోంది. ఈ 2వ దేశానికి 'చ' అనే సరుకు అవసరం అను కోండి. దాన్ని 1వ దేశం తయారు చేస్తోంది. అప్పుడు ఈ రెండుదేశాలూ ఆ రెండు సరుకులనూ పరస్పరం మార్పిడి చేసుకోవచ్చు కదా. కాని ప్రస్తుత అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థ ప్రకారం అలా మార్పిడి చేసుకోడానికి వీల్లేదు. ఆ రెండు దేశాల వద్దా తమకు కావలసిన సరుకులను కొనుగోలు చేయడానికి సరిపడా డాలర్ నిల్వలు ఉండాలి. అలా లేకపోతే ఆ రెండు దేశాలూ తమ సరుకులను మార్పిడి చేసుకోలేవు. అంతర్జాతీయ వ్యాపారం యావత్తూ డాలర్ కరెన్సీతోనే సాగుతుంది. ఈ నిబంధన గనుక లేకపోతే చాలా దేశాలు తమ తమ సరుకులను తక్కిన దేశాలతో తేలికగా మార్చుకోవచ్చు. డాలర్ మీద ఆధారపడడం అనేది తగ్గితే అది అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేస్తుంది. విధంగా డాలర్ మీద ఆధారపడటం తగ్గితే అది అమెరికాకు అంగీకారంగా ఉండదు. ప్రపంచమంతా డాలర్‌ను మారకపు సాధనంగా అంగీకరించడం, డాలర్ రూపంలో నిల్వఉంటే అది బంగారపు నిల్వతో సమానం అన్న అభిప్రాయం ప్రబలంగా ఉండడం అనేది అమెరికాకు చాలా పైచేయిని కల్పిస్తుంది. అమెరికా ఇప్పుడు ఎన్నటికీ తరగని ఒక బంగారపు గని మీద దర్జాగా కూర్చుని వుంది. ఇతర దేశాలనుండి తనకు కావలసిన వనరులను అది కొనుగోలు చేయవచ్చు, సంస్థలనే కొనుగోలు చేయవచ్చు, విదేశాలలో ఎంత కావాలంటే అంత పెట్టుబడి పెట్టవచ్చు. తన విదేశీ వ్యాపారంలో లోటుగనుక ఏర్పడితే దానిని పూడ్చుకోడానికి ఎన్ని డాలర్లు కావాలంటే అన్నింటిని ముద్రించుకోవచ్చు. అలా అపరిమితమైన కొనుగోలు శక్తిని అంతర్జాతీయ వాణిజ్య రంగంలో కలిగివుండడమే కాదు. ఇతర దేశాల మెడలు వంచి అవి తన పెత్తనానికి లోబడి

వుండేలా చేయడానికి కూడా డాలర్ పెత్తనం తోడ్పడుతుంది. ఆ యా దేశాల డాలర్ నిల్వలు సాధారణంగా పశ్చిమ దేశాల బ్యాంకుల్లోనే భద్రపరచడం జరుగుతుంది. అందుచేత అమెరికా తనకు నచ్చిన దేశానికి కావలసినంత మేరకు డాలర్ల ప్రవాహాన్ని పంపనూవచ్చు. తనకు నచ్చనప్పుడు ఆ దేశపు బ్యాంక్ అకౌంట్లను స్తంభింపజేసి డాలర్ల కొరతనూ సృష్టించవచ్చు. ఇరాన్ నుండి రష్యా వరకూ అనేక దేశాలు ఈ విధంగా శిక్షలు అనుభవిస్తున్నాయి. ఈ విధంగా వివిధ దేశాల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం ఈ మధ్య కాలంలో మరీ ఎక్కువైంది. దాంతో డాలర్ ప్రమేయంలేని వ్యాపారం కావాలన్న డిమాండ్ ఆ డాలర్ల కొరతను ఎదుర్కొంటున్న దేశాల నుండి పెరుగుతోంది.ప్రస్తుతం దాదాపు మూడోవంతు ప్రపంచ దేశాలు అమెరికా నుండి ఇటువంటి శిక్షలను ఎదుర్కొం టున్నాయి. అయితే ఆ విధంగా శిక్షించడానికి ఐరాస నుండి అమెరికాకు ఎటువంటి అనుమతీ లేదు. దక్షిణాఫ్రికా దేశం జాతి వివక్షతను పాటించిన కాలంలో అంతర్జాతీయ సమాజం ఆదేశాన్ని శిక్షించడానికి ఆమోదం ఇచ్చింది. అటువంటి సందర్భాలేవీ లేకపోయినా అమెరికా తన పెత్తనాన్ని చెలాయిస్తూ తనకు లొంగని దేశాల ఖాతాలను స్తంభింపజేస్తూ వాటిని ఇబ్బందులపాలు చేస్తోంది. వాటిలో మూడవ ప్రపంచ దేశాలు



ఎక్కువగా ఉన్నాయి. అమెరికా కన్నెర్రకు గురైన దేశాలు ఇప్పుడు డాలర్ ప్రమేయం లేని అంతర్జాతీయ వాణిజ్యం కావాలని కోరుకుంటున్నాయి. ఇటీవల కజన్‌లో జరిగిన 'బ్రిక్స్' దేశాల శిఖరాగ్ర సమావేశంలో ఈ ఆకాంక్ష బలంగా వ్యక్తమైంది.

మ పెత్తనం వల్లే ఇటువంటి ఆకాంక్షలు తలెత్తుతున్నాయని అమెరికన్ ప్రభుత్వం సైతం గుర్తించింది. అమెరికన్ ఆర్థిక శాఖ మంత్రి జేనెట్ యె÷-లలెన్ జులైలో జరిగిన ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ 'అమెరికా ఆంక్షలు ఎన్ని ఎక్కువ దేశాల మీద విధిస్తే అన్ని ఎక్కువ దేశాలు అమెరికన్ డాలర్ ప్రమేయం లేని వ్యాపారం కావాలని కోరుకుం టాయి.' అన్నారు. తన అడుగులకు మడుగులొత్తేలా ఒత్తిడి చేయడానికి అమెరికా ఆంక్షల బెదిరింపును వాడుకుంటోందని యె÷-లలెన్ చెప్పకనే చెప్పారు. అలా బెదిరింపులలకు బలౌతున్న దేశాల సంఖ్య పెరుగుతున్న సంగతినీ అంగీకరించారు. అలా ఏకపక్షంగా ఆంక్షలు విధించడం ద్వారా పెత్తనాన్ని చెలాయించేందుకు పూనుకోవడం వలన పరస్పర విరుద్ధ ఫలితాలు వస్తాయి. ఒకటో, రెండో దేశాల మీద ఆంక్షలు విధిస్తే అప్పుడు వాటి ప్రభావమూ గట్టిగా ఉంటుంది, ఆ ఆంక్షలు మొత్తం వ్యవస్థకూ ముప్పు తెచ్చిపెట్టవు. అదే అనేక దేశాల మీద ఆంక్షలు విధిస్తే అప్పుడు మొత్తం వ్యవస్థకే ముప్పు వాటిల్లుతుంది. నయా ఉదారవాద విధానాల ఫలితంగా పేదరికంలోకి దిగజారిపోతున్న దేశాల సంఖ్య పెరుగుతోంది. అందుచేత ఎదురు తిరిగే దేశాల సంఖ్య రానున్న కాలంలో ఇంకా పెరిగే అవకాశా లున్నాయి. వాటి మీద ఆంక్షలూ పెరుగుతాయి. అప్పుడు ఈ డాలర్ పెత్తనమే వద్దనే దేశాల సంఖ్యా పెరుగుతుంది. డాలర్‌ను అంతర్జాతీయ మారకపు సాధనంగా ఉపయోగించడం వలన అమెరికా దానిని అడ్డం పెట్టుకుని వివిధ దేశాల మెడలు వంచి వాటిపై తన పెత్తనాన్ని చెలాయించడం వల్లనే ఇలా జరుగుతోంది. అందుచేత డాలర్ మారకపు కరెన్సీగా ఉండడం అనేది అంతర్జాతీయ వాణిజ్యంలో అన్ని దేశాలకూ ప్రయోజనకరంగా ఉంటుందని ఉదారవాద ఆర్థికవేత్తలు చెప్తున్నది ఎంత డొల్ల వాదనో స్పష్టంగా తేలుతోంది.

డాలర్ ఈ విధంగా పెత్తనం చెలాయించగలగడానికి ఒక కారణం 1970 దశకంలో అమెరికాకు, చమురు ఉత్పత్తి దేశాలకు నడుమ కుదిరిన ఒప్పందం. ఆ ఒప్పందాన్ని సౌదీ అరేబియా మధ్యవర్తిత్వంతో కుదుర్చుకున్నారు. దాని ప్రకారం అంతర్జాతీయంగా ముడిచమురు ధరలను డాలర్‌లనో నిర్ణయిస్తారు. ఆ డాలర్లలోనే ఆ చమురు వ్యాపారం సాగుతుంది. చమురుకు ఉన్న ప్రాధాన్యత రీత్యా ఈ ఒప్పందం తర్వాత డాలర్ ప్రాధాన్యత ఒక్కసారి పెరిగింది. ముడి

చమురుకు ఇటువంటి ప్రాధాన్యత ఉంది కనుకనే ఇటీవల పశ్చిమ దేశాలు రష్యాపై ఆంక్షలు విధిం చాక వాటి నుండి తట్టుకోడానికి రష్యా తన ముడిచమురు కొనుగోలు చేసేవారు రూబుళ్లలోనే చెల్లింపులు చేయాలని నిబంధన విధించింది. అయితే, 1970 దశకంలో కుదిరిన ఆ ఒప్పందం ఒక్కటే డాలర్ ఆధిపత్యం నేటికీ కొనసాగడానికి కారణం కాబోదు. డాలర్ ప్రమేయం లేకుండా

అంతర్జాతీయ వ్యాపారం జరగాలన్న భావననే జేనెట్ యె÷-లలెన్ మొదట్లో తేలికగా కొట్టిపారేశారు. కాని ఇప్పుడు ఆమె ఆ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవలసి వస్తోంది. ఇప్పుడు ట్రంప్ డాలర్ పెత్తనాన్ని కాదనుకుంటున్న దేశాలను బెదిరించడానికి పూనుకుంటున్నాడు. అమెరికాకు ఆ దేశాలు ఎగుమతి చేసే సరుకులపై సుంకాన్ని వందశాతం పెంచుతానంటూ రంకెలు వేస్తున్నాడు. అంటే డాలర్ పెత్తనం ఎలాగైనా కొనసాగడానికి అమెరికన్ సామ్రాజ్యవాదం తన శక్తిని వినియోగిస్తోందన్నమాట. ఇటువంటి బెదిరింపుల ప్రభావం బలంగానే ఉంటుంది. ఎందుకంటే డాలర్ ప్రమేయం లేకుండా వ్యాపారం చేసుకోవడం అనేది ఒక్క పట్టున సాధ్యపడేది కాదు.

ఈలోపున అమెరికాకు ఆ దేశాలు చేసే ఎగుమతులు కుదించుకుపోతే అప్పుడు ఆ దేశాల దగ్గరుండే డాలర్ నిల్వలు మరీ వేగంగా హరించుకుపోతాయి. అప్పుడు ఆ దేశాలు మరింతగా ఇబ్బందుల పాలౌతాయి. తమ దేశీయ అవసరాలకు కావలసిన దిగుమతులను అవి డాలర్ ప్రమేయం లేని వ్యాపారం ద్వారా పొందవచ్చు. కాని ఇప్పటికే ఆ దేశాలు ఐ.ఎం.ఎఫ్, లేదా ప్రపంచబ్యాంక్ దగ్గర రుణాలు పొంది వుంటే ఆ రుణాలకు చెల్లించవలసిన వాయిదాలు డాలర్ల రూపంలోనే చెల్లించాలి. ఆ డాలర్ల నిల్వలు హరించుకుపోతే అప్పుడు ఆ దేశాలు రుణ ఎగవేతదారులుగా నిలబడవలసి వస్తుంది. దానివలన కొత్త షరతులను భరించవలసి వస్తుంది. అందుచేత ట్రంప్ ప్రకటిస్తున్న హెచ్చరికలను సీరియస్‌గానే తీసుకోవాలి. ఉదారవాద ఆర్థికవేత్తలు ఎంతో సౌమ్యంగా చిత్రించే సామ్రాజ్యవాదపు ఆధిపత్య రూపం కాస్తా ఇప్పుడీ ట్రంప్ బెదిరింపులతో పూర్తిగా బయటపడి పోయింది! అయితే ఈ బెదిరింపులను ఎదుర్కొనే దేశాలు డాలర్ పెత్తనం నుండి బయటపడవలసిన అవసరాన్ని మరింతగా గుర్తించడానికే ఈ బెదిరింపులు తోడ్పడతాయి. డాలర్-రహిత అంతర్జాతీయ వ్యాపారం పుంజుకోడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. ఈ సంగతి కజన్ శిఖరాగ్ర సమావేశానికీ తెలుసు. ట్రంప్ బెదిరించగానే భారత దేశంతో సహా పలు దేశాలు తమకు ఈ డాలర్-రహిత వాణిజ్యం పట్ల ఆసక్తి లేదంటూ ప్రకటించాయి. అమెరికా దృష్టిలో బుద్ధిమంతులని పించుకోడానికి ఈ ప్రకటనలు ఉపయోగపడవచ్చు. కాని అమెరికా పెత్తనానికి సవాలు తీవ్రంగానే ఎదురవుతోందన్నది మాత్రం వాస్తవం. తమ దేశాల ఆధిపత్యానికి సవాలు తీవ్రంగా ఎదురవుతోందన్న వాస్తవాన్ని గుర్తించిన పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల ప్రభుత్వాలే కాకుండా ఆ దేశాల్లోని సోషల్ డెమాక్రటిక్ పార్టీలు సైతం ఉక్రెయిన్ విషయంలో గాని, గాజా విషయంలో గాని మరింత ఐక్యంగా వ్యవహరిస్తున్నాయి. అయితే డాలర్‌కు ప్రత్యామ్నాయంగా ఏ విధమైన అంతర్జాతీయ వ్యవస్థను ఏర్పరచాలన్న విషయం మీద ఇంకా బ్రిక్స్ దేశాల నడుమ ఒక స్పష్టత రాలేదు. ఇలా ఏర్పడే ఆ ప్రత్యామ్నాయ వ్యవస్థ డాలర్‌కు బదులు మరొక దేశపు కరెన్సీకి ఆధిపత్యాన్ని కట్టబెట్టేదిగా మాత్రం ఉండకూడదు. అలా జరగాలంటే ఇప్పుడు ఏ సూత్రాల ప్రాతిపదికపై అంతర్జాతీయ వాణిజ్యం సాగుతోందో ఆ సూత్రాలే, ఆ నియమాలే మారిపోవాలి. అంతే కాదు. అంతర్జాతీయ వాణిజ్యంలో వాణిజ్యలోటు పెరుగుతున్న దేశాల మీద ఆ లోటును భర్తీ చేసే భారాన్ని మోపే పద్ధతి కూడా మారాలి.

# జమిలితో పాటు..మరిన్ని సంస్కరణలు ఆవశ్యం !

రాజకీయ సంస్కరణల విషయంలో అన్ని పార్టీలదీ ఒకటే దారి. తమకు అనుకూలంగా చట్టాలను మార్చు కుంటున్నారు. అన్నీ ఒకే తాను ముక్కలు గనక వాటి గురించి అంతా తలూపుతున్నారు. ఇప్పుడు జమిలి ఎన్నికల విషయంలో రాజీపడ్డట్లు కనిపించినా అందరికీ అవసరమే. కాకపోతే తరచూ ఎన్నికలను రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు, అధికారం పొందేందుకు మాత్రమే వాటి తాపత్రయం తప్ప..ప్రజలపై ప్రేమతో కాదు. ఇకపోతే జమిలితో పాటు అనేక సంస్కరణలు తేవాల్సి ఉంది. ప్రధానంగా రాజ్యాంగం,దేశంపై అవగాహన లేని క్రిమినల్ చరిత్ర ఉన్నవారు కూడా రాజకీయ నాయకులుగా ఎదుగుతున్నారు. వీరిని ఎన్నికలకు దూరం పెట్టగలగాలి. చదువు సంధ్యలు లేకుండా ఏకంగా పార్లమెంటులో అడుగుపెడుతున్నారు. అలాగే ఒకటికి మించి రెండుమూడు చోట్ల పోటీ చేసే పద్దతికి స్వస్తి చెప్పాలి. ఎందుకంటే కనీసం మూడుచోట్ల లేదా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీంతో గెలిచాక ఒకటి వదులుకున్నా, దాని ఖర్చు ప్రజలపై పడుతోంది. ఇలా పోటీ చేసి, రాజీనామా చేస్తే ఆ ఖర్చును వ్యక్తి లేదా, పార్టీ భరించేలా నిబంధన పెట్టాలి. లేదా అలాంటి వెసలుబాటు లేకుండా చేయాలి. మరో విషయం ఏమంటే ఎమ్మెల్యేలు,ఎంపిల జీతభత్యాలు, పెన్షన్లను రద్దు చేయాలి. వారికి ఇచ్చే భత్యాలు కూడా లెక్కకు మించి ఉంటున్నాయి. ఈ జమిలి ఎన్నికల సంస్కరణలోనే వీటిని చేర్చాలి. అప్పుడే రాజకీయ సంస్కరణకు అర్థం ఉంటుది. జమిలి ఎన్నికల ద్వారా తరచూ ఎన్నికలు జరిగే అవకాశం ఉండదు. కనక దేశాభివృద్దికి దోహద పడుతుందని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అభిప్రాయపడ్డారు. ఇది ముమ్మాటికీ నిజం. తరచూ ఎన్నికల వల్ల ఖజానా గుల్ల కావడంతో పాటు, ప్రజలను సమస్యల నుంచి తప్పిస్తున్నారు. ఒకేసారి ఎన్నికల ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల పక్రియ సరళతరం కానుంది. ఓ రకంగా చెప్పాలంటే అది అభివృద్దికి మరింత ఊతమిస్తుంది. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుంది. ఏటా ఓట్ల కోసం వచ్చే నేతలతో ఓటర్లు విసిగిపోయారు. ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు తప్ప..తమ హయాంలో జరిగిన అవినీతి గురించి మాట్లాడడం లేదు. అందుకే ప్రజలు తరచూ అటువంటి పరిస్థితి కోరుకోవడం లేదు. జమిలి బిల్లు పార్లమెంటుకు వచ్చిన తరుణంలో ఇంకా అనేక ప్రతిపాదనలను జోడించి రాజ్యాంగ సవరణకు పూనుకో వాలి. సమిలి కార్యరూపం




దాలిస్తే..ఏదో ఒక ఎన్నిక కోసం ఓటర్లు ఏటా పోలింగ్ బూత్‌లకు వెళ్లాల్సిన పని ఉండదు. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రస్తుతమున్న జీడీపీకి అదనంగా మరో 1.5శాతం పెరుగుతుంది. ఒకవేళ ఇదే జరిగితే జీడీపీ 10శాతం పెరగడానికి ఎక్కువ సమయం పట్టదు. దాంతో ప్రపంచంలోనే మూడు, నాలుగో ఆర్థిక శక్తిగా మన దేశం నిలుస్తుంది. ఓట్లు అడగాల్సి వస్తే.. అభివృద్ధికి సంబంధించిన హామీలు ఎందుకు అమలు చేయడంలేదు అన్న ప్రశ్నకు ప్రజలకు సమాధానం ఇవ్వాలి. అయితే జమిలి ఒక్కటే పరిష్కారం కాదు. తరచూ ఎన్నికల నిరోధంతో పాటు, రాజకీయ పార్టీల పెత్తనానికి కళ్లెం వేయగలిగేలా చూడాలి. ప్రజాధనం వృధాను అరికట్టగలగాలి. ఈ క్రమంలో దేశంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న చర్చకు తెరపడింది. ఎట్టకేలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా ఒకే దేశం - ఒకే ఎన్నికకు సంబంధించిన బిల్లులను లోక్ సభలో ప్రవేశపెట్టారు. అంతకుముందు ఈ రెండు బిల్లులకు డిసెంబర్ 12న కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ఈ బిల్లును డిసెంబర్ 17న కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అయితే ఈ బిల్లు అమలయ్యాక ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం పడిపోతే ఆ పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు చాలా మందిలో మెదులుతోన్న ప్రశ్న.రాష్ట్రంలో ప్రభుత్వం పడిపోయిన తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎలా పని చేస్తుందనేది ఆ ప్రశ్నలలో ఒకటి. ఈ బిల్లు అమలు తర్వాత ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం పడిపోతే, ఏం చేయాలి అన్న విషయాన్ని చర్చించాలి. అయితే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులో అనేక రకాల నిబంధనలు రూపొందించారు. అవిశ్వాస తీర్మానం వల్లనో, లేదా మరేదైనా కారణంతోనో ప్రభుత్వం పడిపోతే.. అలాంటి పరిస్థితుల్లో ఏం చేస్తారనే నిబంధన కూడా ఇందులో ప్రస్తావించారు. ఈ నిబంధన ప్రకారం, ఆ సమయంలో ఆ రాష్ట్రంలో మళ్లీ మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలి. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. కొత్త అసెంబ్లీ పదవీకాలం వచ్చే లోక్‌సభ ఎన్నికల వరకు మాత్రమే ఉంటుంది. అంతే కాకుండా ఎన్నికల నిర్వహణకు ముందు అవసరమైన అన్ని అవసరాలను పూర్తి చేయాలని కూడా ఎన్నికల కమిషన్‌ను బిల్లులో ఆదేశించింది. ఈవీఎంలు, వీవీప్యాట్‌ల కోసం ఎన్నికల సంఘం కూడా ముందస్తుగా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని బిల్లులో వివరంగా తెలిపింది. బిల్లులో తెలిపిన నిబంధన ప్రకారం, లోక్‌సభ లేదా అసెంబ్లీని మధ్యలోనే రద్దు చేయాల్సి వస్తే, మిగిలిన కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారు. బిల్లులో ఆర్టికల్ 82 (ఎ), 172, 327లను చేర్చాలనే ప్రతిపాదన కూడా ఉంది. లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన 82 (ఎ)లో ఉంది. ఇది కాకుండా, 83లో పార్లమెంటు సభల పదవీకాలానికి సంబంధించిన నిబంధన కూడా ఉంది. అంతే కాకుండా సార్వత్రిక ఎన్నికల తర్వాత రాష్ట్రపతి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే విషయాన్ని కూడా చట్టంలో పేర్కొన్నారు. అయితే 2029 లోక్‌సభ ఎన్నికలు మునుపటిలా నిర్వహించనున్నారు. ఆ తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు అమలులోకి వస్తుందని తెలుస్తోంది. ఈ బిల్లుకు అనుకూలంగా 269 ఓట్లు, వ్యతిరేకంగా 198 ఓట్లు వచ్చాయి. దీంతో బిల్లుపై చర్చలో జేపీసీకి అభ్యంతరం లేదని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేయడంతో దీనిని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ప్రతిపాదించారు. సమిలితో పాటు పైన ప్రస్తావించిన అనేక అంశాలను చట్టంలో పొందుపరిస్తేనే బిజెపి చిత్తశుద్ధి చాటుకోగలదు. అందుకు అన్ని రాజకీయ పార్టీలు ఇందుకోసం పట్టబట్టాల్సి ఉంది.

# మరో 48 గంటల్లో ఏపీలో వర్షాలు.. చేపల వేటకు వెళ్లొద్దని హెచ్చరిక





**అమరావతి :** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడ్డ తీవ్ర అల్పపీడనం ఉత్తర దిశగా ప్రయాణిస్తుంది. కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో మరో 48 గంటల్లో వర్షాలు పడుతాయని విశాఖ వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. గంటకు 35-45 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముందని, ఉత్తర, దక్షిణకోస్తాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడుతాయని తెలిపారు. అల్పపీడనంతో కోస్తాంధ్రలో మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముందని వివరించారు. రేపు కాకినాడ, విశాఖ,అనకాపల్లి, అల్లూరి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేయనున్నట్లు తెలిపారు. మత్స్యకారులు రేపటి నుంచి సముద్రంలో చేపల వేటకు వెళ్లవద్దని విశాఖ వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు.

# రాజస్థాన్‌లో మందుగుండు పేలుడు.. ఇద్దరు జవాన్ల దుర్మరణం



**హైదరాబాద్ :** రాజస్థాన్ బికనీర్ జిల్లాలో ఘోర ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు మందగుండు పేలడంతో ఇద్దరు జవాన్లు ప్రాణాలు కోల్పో యారు. మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ నార్త్ క్యాంప్ ఆర్టిలరీ ప్రాక్టీస్ సమయంలో ఈ దుర్ఘ టన చోటు చేసుకున్నది. ఈ పేలుడులో ఇద్దరు జవాన్లు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా.. మరో సైనికుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని వెంటనే సూరత్‌గఢ్‌లోని మిలటరీ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. సైనిక విన్యాసాల జరుగుతున్న ఫైరింగ్ రేంజ్‌లోని చార్లీ సెంటర్‌లో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంపై సమాచారం అందుకున్న సైనికాధికారులు ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు. మహాజన్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్ కశ్యప్ సింగ్ ప్రమాదాన్ని ధ్రువీకరించారు. సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ లో ఆర్మీ ప్రాక్టీస్ కొనసాగుతోందని కశ్యప్ సింగ్ తెలిపారు. ట్యాంక్‌లోకి మందుగుండును ఎక్కిస్తున్న సమయంలో పేలుడు చోటు చేసుకున్నది. మహాజన్ ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్‌లో వారం వ్యవధిలో సైనికులు ప్రాణాలు కోల్పోవడం ఇది రెండో ఘటన. ఈ నెల 15న ట్రైనింగ్ సమయంలో ఓ సైనికుడు వీరమణం పొందాడు. చంద్ర ప్రకాష్ పటేల్ టోయింగ్ వాహనానికి తుపాకీని అటాచ్ చేస్తున్నప్పుడు, తుపాకీ గన్ మౌంట్ ర్యాంప్‌పై ట్రాక్షన్ కోల్పోయి వెనుక్కు జారింది. దాంతో జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఫీల్డ్ ఆసుపత్రికి తరలించగా.. వైద్యులు అప్పటికే చనిపోయినట్లుగా తెలిపారు.

# పట్టపగలే.. రైలు పట్టాలు దాటుతూ కెమెరాకు చిక్కిన పెద్ద పులి



**ఆసిఫాబాద్ :** తెలంగాణలో పెద్ద పులులు కలకలం సృష్టిస్తున్నాయి. గోదావరి నదీ పరివాహక ప్రాంతంలో పులుల సంచారం ఎక్కువైంది. కుమ్రం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ఆదిలాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెద్ద పులులు సంచరిస్తున్నాయి. ఇక ఈ పులుల జాడ తెలుసుకునేందుకు ఆయా జిల్లాల పరిధిలోని అటవీ శాఖ అధికారులు చర్యలు ముమ్మరం చేశారు. తాజాగా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా మాకాడి వద్ద పులి కలకలం సృష్టించింది. పట్టపగలే రైలు పట్టాలు దాటుతూ ఓ పెద్ద పులి కెమెరాకు చిక్కింది.

ఇక పట్టాలు దాటుతూ ఆ పులి అటుఇటు చూసింది. పట్టాలపై నడుచుకుంటూ ఓ వ్యక్తి పులి వైపు వెళ్లేందుకు ప్రయత్నించాడు. కానీ ఆ పులి అటు నుంచి ముందుకు వెళ్లిపోయిన దృశ్యాలు కనిపించాయి. రైల్వే స్టేషన్‌కు సమీపంలోనే పులి సంచారంతో స్థానికులు, ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. పులి సంచారంపై స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.

# శ్రీశైలం మల్లన్న ఆలయానికి రూ. 5.96 కోట్లు ఆదాయం



**అమరావతి :** నంద్యాల జిల్లా శ్రీశైలం మల్లన్న ఆలయంలో ఉభయ ఆలయాల హుండీ లెక్కింపు నిర్వహించారు. చంద్రవతి కళ్యాణ మండపంలో లెక్కింపు నిర్వహించగా రూ.5,96,92,376 కోట్లు ఆదాయం వచ్చిందని ఈవో శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ ఆదాయాన్ని గత 26 రోజులులో కానుకల రూపంలో భ్రమరాంబ మల్లికార్జునస్వామి అమ్మవార్ల ఉభయ ఆలయాలు, పరివార దేవాలయాల హుండీలో వేశారని వివరించారు. ఈ హుండీ లెక్కింపులో నగదుతో పాటు 232 . 400 మిల్లి గ్రాముల బంగారం7 కేజీల 850 గ్రాములు వెండిని భక్తులు కానుకగా వేశారని తెలిపారు. యూఎస్‌ఏ డాలర్లు 558, సౌదీఅరేబియా రియాల్స్ 3, ఓమన్ బైసా 200, కువైట్ దినార్ 12, కత్తారు రియాల్స్ 4, సింగపూర్ డాలర్లు 7 వచ్చాయని తెలిపారు. ఆస్ట్రేలియా డాలర్లు 60, కెనడా డాలర్లు 35, హాంకాంగ్ డాలర్లు 10, యూకే ఫౌండ్స్ 5, ఈరోస్ 115, కెన్యా షిల్లింగ్స్ 50, ఫిలిపిన్స్ పిసో 20, యూఏఈ దిర్హామ్స్ 15, జాంబియా క్వచ 20, జపాన్‌యన్స్ 1000 మొదలైన వివిధ దేశాల విదేశీ కరెన్సీ ఈ హుండీ లెక్కింపులో లభించాయని వెల్లడించారు.

# రూ.22,280 కోట్ల విలువైన మాల్యా, చోక్సీ ప్రాపర్టీలు సీజ్



**న్యూఢిల్లీ:** ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తన విచారణలో భాగంగా అనేక కేసులకు సంబంధించిన ప్రాపర్టీలను సీజ్ చేసి అటాచ్ చేసింది. ఆర్థిక నేరాలకు లింకున్న ఆ ప్రాపర్టీలను స్వాధీనం చేసుకున్నారు. లోక్‌సభలో ఓ ప్రశ్నకు కేంద్ర మంత్రి సీతారామన్ బదులిస్తూ.. విజయవంతంగా ఈడీ సుమారు 22,280 కోట్ల విలువైన ప్రాపర్టీలను సీజ్ చేసినట్లు చెప్పారు. దీంట్లో విజయ్ మాల్యాకు చెందిన 14,131.6 కోట్లు ఆస్తి ఉన్నట్లు తెలిపారు. ఇక నీరవ్ మోదీ కేసులో 1,052.5 కోట్ల ఆస్తుల్ని బ్యాంకులు జప్తు చేసుకున్నట్లు చెప్పారు. నేషనల్ స్పాట్ ఎక్స్‌చేంజ్ స్కామ్‌లో 17.47 కోట్లు బ్యాంకులు సీజ్ చేశాయన్నారు. ఎస్ఆర్ఎస్ గ్రూపుకు చెందిన 20.15 కోట్లు, రోజ్ వాలీ గ్రూపుకు చెందిన 19.40 కోట్లు, సూర్య ఫార్మసీకి చెందిన 185.13 కోట్లు, నౌషేరా షేక్ గ్రూపుకు చెందిన 226 కోట్లు, నాయుడు అమృతేశ్ రెడ్డికి చెందిన 12.73 కోట్ల ప్రాపర్టీలను చేసుకున్నాయి.

# భోజనం చేసిన వెంటనే సోంపు తింటే ఇన్ని ప్రయోజనాలా..? తెలిస్తే వెంటనే మొదలు పెడతారు..!



**హైదరాబాద్ :** భోజనం చేసిన అనంతరం చాలా మంది రకరకాల ఆహారాలను తింటుంటారు. లేదా జ్యూస్‌లు, ఇతర డ్రింక్స్‌ను సేవిస్తుంటారు. భోజనం చేశాక కొందరు టీ, కాఫీ తాగుతారు. అయితే వాస్తవానికి భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను తింటుండాలి. మన పెద్దలు భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను నోట్లో వేసుకుని నమిలే వారు. అందుకనే వారు ఎంతో ఆరోగ్యంగా ఉండేవారు. కానీ మనం అలా చేయడం లేదు. దీంతో అనారోగ్యాల బారిన పడుతున్నాం. భోజనం చేసిన అనంతరం సోంపు గింజలను నమలడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని వైద్యులు సైతం చెబుతున్నారు. మనకు కలిగే అనారోగ్య సమస్యలను నయం చేయడంలో సోంపు గింజలు ఎంతగానో పనిచేస్తాయి. భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను గుప్పెడు తీసుకుని నమిలితే ఎన్నో లాభాలను పొందవచ్చు. జీర్ణ వ్యవస్థ పనితీరుకు..సోంపు గింజల్లో అనేక పోషకాలు ఉంటాయి. పోషకాలకు వీటిని గనిగా చెప్పవచ్చు. ఈ గింజల్లో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం, మెగ్నిషియం సమృద్ధిగా ఉంటాయి. అందువల్ల ఈ గింజలను తింటే మనకు పోషణ లభిస్తుంది. ఈ పోషకాలు మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఈ గింజల్లో అనెథోల్ ఉంటుంది. ఇది జీర్ణాశయ ఎంజైమ్‌లను ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీంతో జీర్ణక్రియ మెరుగు పడుతుంది. అలాగే కడుపు ఉబ్బరం, అసిడిటీ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది..సోంపు గింజల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. కనుక ఈ గింజలను నోట్లో వేసుకుని నమిలితే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. దీంతో నోరు శుభ్రమవుతుంది. నోటి దుర్వాసన నుంచి విముక్తి లభిస్తుంది. కనుకనే భోజనం చేసిన అనంతరం నోరు శుభ్రంగా ఉండేందుకు మన పెద్దలు అప్పట్లో సోంపు గింజలను నమిలే వారు. అలాగే ఈ గింజలను నమిలితే ఫైబర్, మినరల్స్ సమృద్ధిగా లభిస్తాయి. ఇవి శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలో ఉండు కొవ్వు కరుగుతుంది. దీని వల్ల అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలని చూస్తున్న వారు భోజనం చేసిన అనంతరం రోజూ సోంపును తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. బీపీ కంట్రోల్ అవుతుంది..సోంపు గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ముఖ్యంగా ఫ్లేవనాయిడ్స్, క్వర్సెటిన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఈ గింజల్లో సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు డ్యామేజ్ అవకుండా ఉంటాయి. అలాగే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. కాబట్టి భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను తినడం అలవాటు చేసుకోవాలి. అలాగే ఈ గింజల్లో ఉండే పొటాషియం శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో హైబీపీ తగ్గుతుంది. బీపీ ఉన్నవారికి సోంపు గింజలు ఒక వరమనే చెప్పవచ్చు. వీటిని రోజూ తింటుంటే బీపీని కంట్రోల్ చేయవచ్చు. ఇలా భోజనం చేసిన వెంటనే సోంపు గింజలను నమలడం వల్ల అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

# ఫార్ములా-ఈ రేస్‌పై అసెంబ్లీలో చర్చకు అనుమతివ్వండి.. స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల లేఖ..




**హైదరాబాద్ :** ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో అసెంబ్లీలో చర్చకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు స్పీకర్ లేఖ రాశారు. గత కొద్ది రోజులుగా ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దినెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై అనేక నిరాధార ఆరోపణలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంపై ఈ వారం జరిగిన కేబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ జరిగినట్లుగా వార్తలు వచ్చాయని.. గవర్నర్ ఆమోదం వచ్చిందంటూ సీఎం కార్యాలయం నుంచి రకరకాల లీకులు మీడియాకు ఇస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ అంశంపై నాలుగు గోడల మధ్య చర్చ కన్నా శాసనసభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరిగితే నిజానిజాలేంటో అందరికీ తెలుస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా- ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకుందని.. ఈ రేస్తో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల లబ్ధి చేకూరినట్లుగా నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. 2024లో మరో దఫా రేస్ జరగాల్సి ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేసిందని ఆరోపించారు. అప్పటి నుంచి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగింది అనే అపోహలు సృష్టించే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. నిజానికి ఫార్ములా-ఈ రేస్ ఒప్పందం అంతా పారదర్శకంగా జరిగిందని.. రేస్ నిర్వాహకులకు చెల్లింపులు కూడా పారదర్శకంగానే జరిగాయని కేటీఆర్ వివరించారని తెలిపారు. అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దుష్ప్రచారం మానడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు నిజాలేమిటో తెలుసుకునే హక్కు ఉందని.. శాసనసభలో ఈ అంశంపై చర్చకు అనుమతించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. అన్ని విషయాలు సవివరంగా రాష్ట్ర ప్రజలకు శాసన సభ వేదికగా చెబుదామని.. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగున్నందున అనుకూలమైన రోజే చర్చ పెట్టాలని కోరుతున్నామన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తల అత్యుత్సాహం.. పెళ్లిపీటలపై ఆగిన ఐపీఎస్ వివాహం




**గుంటూరు :** కాంగ్రెస్ కార్యకర్తల అత్యుత్సాహంతో ఓ యువ ఐపీఎస్ వివాహం పెళ్లిపీటలపై ఆగిపోయింది. దీంతో పెళ్లికుమార్తె తల్లికి గుండెపోటు వచ్చింది. పెళ్లి కొడుకు ఇంటిముందు పెళ్లికూతురు బంధువులు ఆందోళన చేయగా.. చివరకు ఐపీఎస్ పెళ్లికి అంగీకరించాడు.

అసలేం జరిగిందంటే..గుంటూరు నగరానికి చెందిన ఐపీఎస్ అధికారితో తెలంగాణలోని మహబూబ్‌నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కుమార్తెతో పెళ్లి నిశ్చయించారు. దీంతో డిసెంబర్ 17న సాయంత్రం గుంటూరులోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో పెళ్లికి ఏర్పాట్లు చేశారు. అయితే ఈ పెళ్లి వేడుకకు తెలంగాణ నుంచి భారీగా కాంగ్రెస్ కార్యకర్తలు గుంటూరుకు తరలివచ్చారు. ఆ క్రమంలో పెళ్లి కుమారుడు ఇంటి నుంచి కాంగ్రెస్ జెండాలతో భారీ ఊరేగింపుగా తీసుకువెళ్లేందుకు నాయకులు ప్రయత్నించారు. ఆ ప్రయత్నం మంచిది కాదని పార్టీ కేడర్‌ను ఐపీఎస్ బంధువులు వారించారు. అందుకు వధువు తరఫు బంధువులు ససేమిరా అన్నారు. ఈ నేపథ్యంలో వరుడు ఐపీఎస్ అధికారి కావడంతో.. పార్టీ జెండాలు మంచిది కాదంటూ.. పెళ్లి కుమార్తె బంధువులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కానీ వధువు బంధువులు అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో యువ ఐపీఎస్ అధికారి ఆగ్రహం కట్టలు తెంచుకొంది. ఈ పెళ్లి చేసుకొనేందుకు ఐపీఎస్ అధికారి నిరాకరించాడు. ఈ విషయం తెలిసి.. పెళ్లి కుమార్తె తల్లికి తీవ్ర గుండెపోటు వచ్చింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ కేడర్.. ఐపీఎస్ అధికారి నివాసం వద్ద ఆందోళన చేపట్టింది. ఈ ఆందోళనపై సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. చివరకు ఏడు గంటల చర్చల అనంతరం పెళ్లి..ఐపీఎస్ అధికారిని వివాహానికి ఒప్పించేందుకు..
చర్చి పెద్దలు, పాస్టర్లు చర్యలు చేపట్టారు. గత అర్ధరాత్రి 12.00 గంటల నుంచి బుధ్‌వారం ఉదయం 7.00 గంటల వరకు చర్చలు జరిగాయి. చివ రకు ఈ చర్చలు ఫలప్రదమయ్యాయి. బుధవారం.. అంటే ఈ రోజు సాయంత్రం.. అదే వివాహ వేదికగా పెళ్లి ముహూర్తం ఇ రు వర్గాల పెద్దలు కలిసి నిశ్చయించారు. ఈ ఐపీఎస్ అధి కారి గుజరాత్ కేడర్‌లో విధులు నిర్వహిస్తున్నారు. అదీకాక.. జిల్లాలో సదరు కాంగ్రెస్ నాయకుడికి భారీగా కేడర్ ఉంది. దీం తో త మ నాయకుడు కుమార్తె వేడుకకు వారంతా గుంటూరు తరలి వచ్చారు.

# ప్రోటీన్లు కావాలా.. ఈ నట్స్‌ను రోజూ తినండి.. కండరాలు నిర్మాణం అవుతాయి..!



**హైదరాబాద్ :** మన శరీరం ఆరోగ్యంగా ఉండాంటే అందుకు అనేక పోషకాలు అవసరం అవుతాయన్న సంగతి తెలిసిందే. అయితే పోషకాల్లో రెండు రకాలు ఉంటాయి. స్థూల పోషకాలు, సూక్ష్మ పోషకాలు. కార్బొహైడ్రేట్లు, ప్రోటీన్లు, కొవ్వులు అని వీటిని స్థూల పోషకాలు అంటారు. ఇవి మనకు ఎక్కువ మొత్తంలో రోజూ అవసరం అవుతాయి. విటమిన్లు, మినరల్స్, ఇతర పోషకాలను సూక్ష్మ పోషకాలు అంటారు. వీటిని రోజూ తీసుకోవాల్సిన పనిలేదు. కానీ ఇవి మన శరీరానికి అవసరమే. ఇవి చాలా తక్కువ మొత్తంలో అవసరం అవుతాయి. అయితే చాలా మంది రోజూ పిండి పదార్థాలను ఎక్కువగా తింటుంటారు. దీంతో బరువు పెరుగుతారు. కానీ పిండి పదార్థాలతోపాటు ప్రోటీన్లను కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ప్రోటీన్లు మన శరీరానికి అనేక విధాలుగా పనిచేస్తాయి. బాదం పప్పు..ప్రోటీన్లు మన శరీరంలో కండరాలను నిర్మాణం చేస్తాయి. ఎముకలను ఆరోగ్యంగా ఉంచి దృఢంగా మారుస్తాయి. మనకు ప్రోటీన్లు శక్తిని కూడా అందించి అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయి. అయితే ప్రోటీన్లను సరిగ్గా తీసుకోవడం లేదని బాధపడుతున్నవారు పలు రకాల డ్రై ఫ్రూట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే చాలు. దాంతో ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. ప్రోటీన్లు మనకు మాంసాహారంలోనే కాదు, పలు డ్రై ఫ్రూట్స్‌లోనూ లభిస్తాయి. 100 గ్రాముల మేర బాదంపప్పు ద్వారా సుమారుగా 21 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. బాదంపప్పులో మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఫైబర్ కూడా సమృద్ధిగానే లభిస్తుంది. బాదంపప్పును తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. ఇది అధిక బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. అలాగే బాదం పప్పును తింటే విటమిన్ ఇ ని పొందవచ్చు. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. వాల్ నట్స్..వాల్ నట్స్‌లోనూ ప్రోటీన్లు సమృద్ధిగానే ఉంటాయి. 100 గ్రాముల వాల్ నట్స్‌ను తింటే సుమారుగా 15 గ్రాముల మేర ప్రోటీన్లు లభిస్తాయి. ఈ నట్స్‌లో ఆల్ఫా లినోలియిక్ యాసిడ్ ఉంటుంది. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కనుక వాల్ నట్స్‌ను రోజూ గుప్పెడు తింటుంటే పోషకాలను సమృద్ధిగా పొందవచ్చు. పిస్తా పప్పును 100 గ్రాముల మేర తినడం ద్వారా సుమారుగా 20 గ్రాముల వరకు ప్రోటీన్లను పొందవచ్చు. రోజూ గుప్పెడు పిస్తా పప్పును తింటున్నా కూడా ప్రోటీన్లు మనకు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. పల్లీలు..జీడిపప్పులో కేవలం ప్రోటీన్లు మాత్రమే కాదు మన శరీరానికి ఉపయోగపడే అనేక రకాల విటమిన్లు, మినరల్స్ ఉంటాయి.

# తెలంగాణ టెట్ షెడ్యూల్ విడుదల, జనవరి 2 నుంచి 20 వరకు పరీక్షలు

**హైదరాబాద్ :**తెలంగాణ టెట్ షెడ్యూల్ విడుదలైంది. పాఠశాల విద్యాశాఖ బుధవారం టెట్ షెడ్యూల్ విడుదల చేసింది. జనవరి 2 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. టీచర్ పోస్టుల భర్తీలో టెట్ మార్కులకు వెయిటేజీ ఉంటుంది. ప్రతి ఏడాది టెట్ నిర్వహిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.తెలంగాణ టెట్ షెడ్యూల్ ను పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ విడుదల చేశారు. సబ్జెక్టు వారీగా టెట్ షెడ్యూల్ విడుదైలంది. జనవరి 2 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. రెండు సెషన్లలో ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4.30 వరకు పరీక్ష జరగనున్నాయి .తెలంగాణ టెట్ షెడ్యూల్ ఇలాజనవరి 8, 9, 10, 18 తేదీల్లో టెట్ పేపర్-1 పరీక్షలను నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నారు. జనవరి 2వ తేదీన ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో సోషల్ స్టడీస్(పేపర్-2) జరగనుంది. జనవరి 5న



ఉదయం సెషన్‌లో సోషల్ స్టడీస్(పేపర్ -2), మధ్యాహ్నం మ్యాథమేటిక్స్ అండ్ సైన్స్(పేపర్-2) పరీక్ష జరగనుంది.ఈసారి టెట్ పరీక్షల కోసం మొత్తం 2,48,172 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులోనూ పేపర్-1కు 71,655 అప్లికేషన్లు రాగా పేపర్-2కు 1,55,971 దరఖాస్తులు వచ్చాయి. ఉదయం సెషన్ 9 గంటలకు ప్రారంభమై.. 11. 30 గంటలకు ఎగ్జామ్ ముగుస్తుంది. ఇక రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమై... 04. 30 గంటలకు పూర్తవుతుంది. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే 91 7075028882 / 85 నెంబర్లను సంప్రదించవచ్చు. ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఈ నెంబర్లు అందుబాటులో ఉంటాయి. ఫిబ్రవరి 5వ తేదీన టెట్ తుది ఫలితాలను ప్రకటిస్తారు.తెలంగాణ టెట్ 2024పరీక్షలను జనవరి 2 నుంచి నిర్వహించున్నారు. టెట్ హాల్ టికెట్లను ఈనెల 26వ తేదీ నుంచి అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు. తెల ంగాణ టెట్ హాల్ టికెట్లు డౌన్ లోడ్టీజీ టెట్ హాల్ టికెట్ల కోస ం అభ్యర్థులు లేదా వెబ్ సైట్ లోకి వెళ్లాలి.హెూంపేజీలో కనిపించే '2024 ఆప్షన్ పై నొక్కాలి.రిజిస్ట్రేషన్ వివరాలతో పాటు పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయాలి.సబ్మిట్ బటన్ పై నొక్కితే మీ హాల్ టికెట్ డిస్ ప్లే అవుతుంది.డౌన్లోడ్ అనే ఆప్షన్ పై నొక్కి హాల్ టికెట్ కాపీని పొందవచ్చు.పరీక్ష కేంద్రంలోకి వెళ్లాలంటే తప్పనిసరి.

# మాజీ ఎమ్మెల్యే అనుచరుల అత్యుత్సాహం, కాంగ్రెస్ జెండాలతో ర్యాలీ.. నిలిచిన ఐపీఎస్ పెళ్లి



**హైదరాబాద్ :**కూతురు పెళ్లిలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే అనుచరులు చేసిన హంగామాతో చివరకు పెళ్లి నిలిచిపోయింది. తెలంగాణలోని గద్వాల జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే కుమార్తెకు ఏపీలోని పల్నాడు జిల్లాకు చెందిన యువకుడితో పెళ్లి సంబంధం కుదిరింది. వధువు డాక్టర్‌గా పనిచేస్తున్నారు. పెళ్లి కొడుకు గుజరాత్ క్యాడర్ ఐపీఎస్ అధికారిగా పని చే స్తున్నారు. ప్రస్తుతం ప్రొబేషన్‌లో ఉన్నారు. పెళ్లి సంబంధం ఖరారైన నేపథ్యంలో మంగళవారం రాత్రి గుంటూరు నగరంలోని ప్రైవేట్ స్కూల్లో పెళ్లి నిర్వహణ కోసం ఏర్పాట్లు చేశారు.ఈ క్రమంలో మంగళవారం యువ ఐపీఎస్ అధికారి వివాహం అర్ధాంతరంగా నిలిచిపోయింది. తెలంగాణకు చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ నాయకుడి కుమార్తెతో ఐపీఎస్ అధికారి వివాహానికి మంగళవారం ఏర్పాట్లు చేశారు. గుంటూరు నగరంలోని డాన్ బాస్కో స్కూల్లో ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలో పెళ్లి వేదికకు వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాలతో హంగామాతోమాజీ ఎమ్మెల్యే అనుచరులు హడావుడి చేశారు. వివాహానికి ముందు తెలంగాణ సాంప్రదాయం ప్రకారం పట్టాభిపురం మెయిన్ రోడ్డులోని జ్యూట్ మిల్లు నుంచి పెళ్లి జరిగే స్కూల్ వరకు పెళ్లికొడుకుతో ఊరేగింపుగా వెళ్లాలని వధువు బంధువులు చెప్పారు. గుజరాత్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి అయిన పెళ్లి కొడుకు తాను సివిల్ సర్వీసెస్‌లో ఉన్నందున రాజకీయ జెండాలతో హడావుడి చేయడం తగదని పెళ్ళి కుమార్తె తరపు వారికి చెప్పాడు. అయితే అమ్మాయి బంధువులు, మాజీ ఎమ్మెల్యే అనుచరులు దానిని పట్టించుకోకుండా పెళ్లి వేడుక వద్ద కాంగ్రెస్ పార్టీ జెండాలతో హంగామా కొనసాగించారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన పెళ్లి కొడుకు పెళ్ళిని రద్దు చేసుకుంటున్నట్టు ప్రకటించాడు. విషయం తెలియడంతో పెళ్ళికూతురు తల్లి అస్వస్థతకు గురై ఆస్పత్రి పాలైంది. వధువు తల్లికి గుండె పోటు రావడంతో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వరుడి ఇంటికి కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావడంతో వరుడు గుంటూరు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో భారీ ఎత్తున పోలీసులను మొహరించారు. దీంతో పెళ్లి కొడుకు ఇంటిముందు మంగళవారం రాత్రి పెళ్ళికూతురు బంధువులు ఆందోళనకు దిగారు. మొదట సంప్రదింపుల ద్వారా సమస్య పరిష్కరించేందుకు ప్రయత్నించిన వరుడు పెళ్లికి అంగీకరించలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో వరుడి ఇంటి వద్దకు చేరుకున్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ, మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, సుంకర పద్మశ్రీతో పాటు పలువురు నాయకులు వరుడి ఇంటికి చేరుకుని బుజ్జగించే ప్రయత్నాలు చేశారు. వరుడి తరపున స్థానిక చర్చి పెద్దలు మధ్యవర్తిత్వం వహించారు. అర్థరాత్రి వరకు ఈ చర్చలు కొనసాగాయి. పెళ్లి ఊరేగింపుపై వరుడు అభ్యంతరం వ్యక్తం చేసిన నేపథ్యంలో జరిగిన ఘటనపై వధువు తరపు బంధువులు విచారం వ్యక్తం చేశారు. ఇరుపక్షాల మధ్య చివరకు సయోధ్య కుదరడంతో పెళ్లి చేసుకోడానికి యువ ఐపీఎస్ అధికారి అంగీకరించడంతో కథ సుఖాంతమైంది.

# 'పోలీస్ అక్క'లు వచ్చేశారు..! సిరిసిల్ల జిల్లా పోలీసుల వినూత్న కార్యక్రమం

**హైదరాబాద్ :**వినూత్న కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసులు సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మహిళల రక్షణ కోసం 'పోలీసు అక్క' అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. షీ టీమ్ కు అదనంగా ప్రతి పోలీస్ స్టేషన్ కు "పోలీస్ అక్క" పేరుతో మహిళ కానిస్టేబుల్ ఎంపిక చేశారు. వారు పొక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, మహిళ చట్టాలపై అవగాహన కల్పించనున్నారు.సిరిసిల్లలో షీ టీమ్ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన "పోలీస్ అక్కా" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. జిల్లాలో మహిళా రక్షణకు ప్రథమ బాధ్యతగా తీసుకుంటూ మహిళ రక్షణయే దెయ్యంగా షీ టీమ్ ఆధ్వర్యంలో విన్నూత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే "పోలీస్ అక్క" పేరుతో జిల్లాలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ కానిస్టేబుల్ ఎంపిక చేయడం జరిగిందన్నారు.పోలీస్ అక్కగా




ఎంపిక కాబడిన వారు షీ టీమ్ కి సహాయకంగా ఉంటారని ఎస్పీ పేర్కొన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని అన్ని పాఠశాలలు, కళాశాలలను సందర్శిస్తూ విద్యార్థులకు పొక్సో యాక్ట్, సెక్సువల్ హార్స్మెంట్, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళ చట్టాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు సమస్యలు ఎదురైనప్పుడు వారు సంప్రదించే విధంగా షీ టీమ్, డయల్ 100, పోలీస్ అక్క నంబర్లు ఆయా పాఠశాలల్లో, కళాశాలల్లో ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని ఎస్పీ మహాజన్ సూచించారు. సోషల్ మీడియాలో వేదికగా విద్యార్థినుల పట్ల వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే నిర్భయంగా జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు ఫిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.ఆటకట్టిస్తున్న షీ టీమ్ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏర్పాటు చేసిన షీ టీమ్ సత్ఫలితాలు ఇస్తుందని ఎస్పీ తెలిపారు. విద్యార్థుల మహిళల సమస్యలపై వచ్చిన ఫిర్యా దులపై వెంటనే స్పందిస్తూ ఈ సంవత్సరం 52 మంది ఆక తాయిలను రెండ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం మహిళలను, విద్యార్థులను జరిగిందని తెలిపారు.

# ఈనెల 26న తెలంగాణ టెట్ హాల్ టికెట్లు విడుదల - జనవరి 1 నుంచి పరీక్షలు




**హైదరాబాద్ :**తెలంగాణ టెట్ 2024 పరీక్షలకు సమయం దగ్గరపడింది. ఈ మేరకు విద్యాశాఖ ఏర్పాట్లు చేస్తోంది. ఈనెల 26వ తేదీ నుంచి అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవచ్చు. ఇక ఇందుకు సంబంధించిన పరీక్షలు జనవరి 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి.జనవరి 20, 2025తో టెట్ పరీక్షలు ముగుస్తాయి. అయితే ఎగ్జామ్ టైమ్ టేబుల్ కు సంబంధించిన షెడ్యూల్ ఇంకా ప్రకటించాల్సి ఉంది. ఈ రెండు రోజుల్లో పూర్తి వివరాలతో కూడిన పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు విద్యాశాఖ కసరత్తు చేస్తోంది.ఈసారి టెట్ పరీక్షల కోసం మొత్తం 2,48,172 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులోనూ పేపర్-1కు 71,655 అప్లికేషన్లు రాగా%ొ% పేపర్-2కు 1,55,971 దరఖాస్తులు వచ్చాయి. ఉదయం సెషన్ 9 గంటలకు ప్రారంభమై.. 11. 30 గంటలకు ఎగ్జామ్ ముగుస్తుంది. ఇక రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమై... 04. 30 గంటలకు పూర్తవుతుంది. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే 91 7075028882 / 85 నెంబర్లను సంప్రదించవచ్చు. ఫిబ్రవరి 5వ తేదీ వరకు ఈ నెంబర్లు అందుబాటులో ఉంటాయి. ఫిబ్రవరి 5వ తేదీన టెట్ తుది ఫలితాలను ప్రకటిస్తారు.తెలంగాణ టెట్ హాల్ టికెట్లు - డౌన్లోడ్ ఇలాతెలంగాణ టెట్ అభ్యర్థులు ముందుగాలేదా వెబ్ సైట్ లోకి వెళ్లాలి.హెూం పేజీలో కనిపించే '2024 ఆప్షన్ పై నొక్కాలి.రిజిస్ట్రేషన్ వివరాలతో పాటు పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయాలి. సబ్మిట్ బటన్ పై నొక్కితే మీ హాల్ టికెట్ డిస్ ప్లే అవుతుంది.డౌన్లోడ్ అనే ఆప్షన్ పై నొక్కి హాల్ టికెట్ కాపీని పొందవచ్చు.పరీక్ష కేంద్రంలోకి వెళ్లాలంటే హాల్ టికెట్ తప్పనిసరి.టెట్ సిలబస్ విడుదల:ఇటీవలనే టెట్ సిలబస్ ను విద్యాశాఖ విడుదల చేసింది. ఈ మేరకు వెబ్ సైట్ లో సిలబస్ ఆప్షన్ ను తీసుకొచ్చింది. మొత్తం 15 పేపర్లకు సంబంధించిన సిలబస్ వివరాలను అందుబాటులోకి తీసుకొచ్చింది. లింక్ పై క్లిక్ చేసి అభ్యర్థులు సిలబస్ కాపీలను డౌన్లోడ్ చేసుకోవచ్చు. అయితే గత టెట్‌కు, తాజా టెట్ సిలబస్‌కు ఎటువంటి మార్పు లేదు.టెట్ సిలబస్ ఇలా డౌన్లోడ్ చేసుకోండి:టెట్ అభ్యర్థులు వెబ్ సైట్ లోకి వెళ్లాలి.హెూంపేజీలో కనిపించే ఆప్షన్ పై క్లిక్ చేయాలి. ఇక్కడ కొత్త విండో ఓపెన్ అవుతుంది.ఇక్కడ హెూం పేజీలో కనిపించే ఆప్షన్ పై నొక్కాలి.15 పేపర్ల పేర్లు కనిపిస్తాయి. ఆ పక్కనే సిలబస్ డౌన్లోడ్ ఆప్షన్ ఉంటుంది. దానిపై నొక్కితే సిలబస్ కాపీ డౌన్లోడ్ అవుతుంది.ప్రింట్ ఆప్షన్ పై నొక్కి కాపీని పొందవచ్చు.టెట్ లో రెండు పేపర్లు ఉంటాయి. అందులో పేపర్-1 సెకండరీ గ్రేడ్ టీచర్లుగా నియామకానికి, పేపర్-2 స్కూల్ అసిస్టెంట్ పోస్టుల కోసం అర్హత సాధించేందుకు నిర్వహిస్తారు. పేపర్-2లో మళ్లీ గణితం, సైన్స్, సాంఘికశాస్త్రం రెండు వేర్వేరు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్ 150 మార్కులకు ఉంటుంది. పేపర్-1కు 1-8 తరగతులు, పేపర్-2కు 6-10 తరగతుల ప్రామాణికంగా ప్రశ్నలు ఉంటాయి.ప్రతి పేపర్‌కు 2. 30 గంటల సమయం అందుబాటులో ఉంటుంది. ఒక్కసారి అర్హత సాధిస్తే జీవిత కాలంపాటు సంబంధిత సర్టిఫికెట్ తో డీఎస్సీ రాయవచ్చు. ఇక టెట్ లో మంచి స్కోర్ సాధిస్తే.. డీఎస్సీలో మార్కులు యాడ్ అవుతాయి. రెండింట్లో వచ్చిన చేస్తారు.

## కొలనుపై ఎగురుతున్న డ్రోన్‌ను అమాంతం మింగేసిన మొసలి.. తర్వాత ఏమైందంటే..!



**హైదరాబాద్ :**మనుషులు బాధ్యతారాహిత్యంగా వన్యప్రాణుల ప్రాణాలతో చెలగాటమాడిన ఘటనలు ఇప్పటికే చాలా చోటుచేసుకున్నాయి. ఇలాంటి చర్యలవల్ల వన్యప్రాణులకు హాని జరుగుతుంది. తాజాగా అలాంటిదే మరో ఘటన చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియోను చూసి నెటిజన్‌లు డ్రోన్ పైలట్‌కు చీవాట్లు పెడుతు న్నారు. ఎందుకింత బాధ్యతారాహిత్యమని మండిపడుతున్నారు. అనే ఇన్‌స్టాగ్రామ్ పేజీలో ఈ ఘటన గురించి షేర్ చేశారు. ఆ వీడియోలో.. జార్జ్ అనే పేరుగల మొసలి బురదనీటిలో పడుకుని ఉంది. ఆ మొసలిని అత్యంత సమీపం నుంచి చిత్రించేందుకు ఓ డ్రోన్ పైలట్ దానిపైకి డ్రోన్‌ను పంపారు. ఆ డ్రోన్‌ను గమనించిన మొసలి దాన్ని తినే వస్తువుగా భావించి అమాంతం పైకెగిరి అందుకుంది. క్షణాల్లో మొసలి నోటి నుంచి దట్టమైన పొగలు బయటికి వచ్చాయి.ఎందుకంటే ఆ డ్రోన్‌లోని లిథియం అయాన్ బ్యాటరీలు మొసలి నోట్లో పేలడంతో పొగలు వ్యాపించాయి. కాసేపటికి పొగలు తగ్గిన తర్వాత గమనిస్తే.. మొసలి ఆ డ్రోన్ కసిగా నములుతూ కనిపించింది. ఈ దృశ్యాలను ప్రత్యక్షంగా చూస్తున్న వారు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్న మాటలు కూడా వీడియోలో స్పష్టం వినిపిస్తున్నాయి. అయితే ఈ వీడియో చూసిన నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి బాధ్యతారహితమైన పనులవల్ల వన్యప్రాణుల ప్రాణాలకు హాని జరుగుతుందని అంటున్నారు. ఈ విషయం గురించి తెలుసుకున్న తర్వాతనైనా మిగతా వాళ్లు ఇలాంటి పనులు చేయకుండా ఉంటారనే ఉద్దేశంతోనే తాను ఈ ఘటనను సోషల్ మీడియాలో పంచుకున్నానని ఇన్‌స్టా యూజర్ తెలిపారు.

## పంటకు కనీస మద్దతు ధర ఇవ్వాలంటూ పంజాబీ రైతుల రైల్‌రోకో




**చండీఘడ్:** పంజాబీ రైతులు రైల్ రోకో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఛలో ఢిల్లీ ప్రయత్నం విఫలం కావడంతో.. ఆ రైతులు ఇప్పుడు రైళ్లను ఆపేస్తున్నారు. మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు రైళ్లను నిలిపివేశారు. రాష్ట్రంలోని అనేక మార్గాల్లో మూడు గంటల పాటు రైల్ రోకో నిర్వహించారు. పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని రైతులు ఆందోళన చేపడుతున్న విషయం తెలిసిందే.సంయుక్త కిసాన్ మోర్చాతో పాటు కిసాన్ మజ్దూర్ మోర్చాలు రైల్ రోకో నినాదాన్ని ఇచ్చాయి. రైల్వే ట్రాకులపై రైతులు బైఠాయించినట్లు కిసాన్ మజ్దూర్ మోర్చా నేత సర్వాన్ సింగ్ పందేర్ తెలిపారు. ఢిల్లీ మార్చును అడ్డుకోవడంతో ఫిబ్రవరి 13వ తేదీ నుంచి శంభూ, కన్నౌరి బోర్డర్ల మధ్య రైతులు ధర్నా చేపడుతున్న విషయం తెలిసిందే.కన్నౌరు బోర్డర్ పాయింట్ వద్ద పంజాబీ రైతు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ ఆమరణ దీక్ష చేపడుతున్నారు. పంటలకు ఎంఎస్పీ ఇవ్వాలని కేంద్రాన్ని రైతులు డిమాండ్ చేస్తున్నారు. 101 మంది రైతులు డిసెంబర్ 6,8, 14వ తేదీల్లో ఢిల్లీలో ప్రవేశించేందుకు ప్రయత్నించారు. కానీ ఆ ప్రయత్నాలను హర్యానా భద్రతా దళాలు అడ్డుకున్నాయి.పంటలకు ఎంఎస్పీతో పాటు రుణమాఫీ, పెన్షన్, విద్యుత్తు ధరల తగ్గింపు, పోలీసు కేసులు ఎత్తివేత లాంటి డిమాండ్లపై రైతులు పోరాడుతున్నారు. రైల్ రోకో నిర్వహిస్తున్న పంజాబ్ రైతులు

## కలకలం.. నెల్లూరులో ఆరేళ్ల బాలుడికి జికా వైరస్ ?



**అమరావతి :** ఏపీలో జికా వైరస్ కలకలం సృష్టిస్తోంది. నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలుడికిజికా వైరస్ సోకిందన్న వార్త వైరల్ కావడంతో జిల్లా యంత్రాంగం అప్రమ త్తమయ్యింది. వెంటనే బాలుడి నుంచి రక్త నమూనాలను సేకరించి పుణె ల్యాబ్ పంపించారు.ఈ సందర్భంగా మంత్రి ఆనం రాంనారాయణరెడ్డి స్పందిస్తూ బాలుడికి జికా వైరస్ సోకిందని నిర్ధరణ కాలేదని అన్నారు. బాలుడికి కార్పొరేట్ వైద్యం అందించేందుకు చెన్నైకు తరలించామని, గ్రామస్థులు భయపడాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. వ్యాధి సోకిన బాలుడికి మెరుగైన చికిత్స అందిస్తామని మంత్రి ప్రకటించారు.గ్రామస్తులందరికీ వైద్య పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రస్తుతం బాలుడి పరిస్థితి మెరుగ్గానే ఉందన్నారు. గ్రామంలో మొత్తం 150 గృహాలు ఉండగా ప్రతి కుటుంబానికీ వైరస్‌పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జ్వరాలు సోకిన వారికి రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని, పుకార్లను నమ్మవద్దని, అనారోగ్యంగా ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని గ్రామస్థులను కోరారు.

## శాసనసభలో భూభారతి బిల్లును ప్రవేశపెట్టిన పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ :** శాసనసభలో భూభారతి బిల్లును రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా భూభారతి బిల్లుకు సంబంధించిన ముఖ్యాంశాలను పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభకు వివరించారు.ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి స్థానంలో భూభారతిని తీసుకొస్తున్నాం. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు లిఖితపూర్వకంగా సూచించిన అంశాలను పొందుపరిచాం. ముసాయిదా బిల్లును 40 రోజులు వెబ్‌సైట్‌లో ఉంచాం. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టాం. రాష్ట్రంలోని 33 కలెక్టరేట్లలో ఒక రోజు చర్చ కూడా నిర్వహించాం. 18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలను పరిశీలించి భూభారతి తీసుకొచ్చాం. ప్రతి గ్రామానికి ఓ రెవెన్యూ అధికారిని నియమిస్తాం. భూ వివాదాలపై అప్పీల్‌కు ట్రైబ్యునల్ ఏర్పాటు చేస్తాం. అనుభవదారుల కాలాన్ని కూడా ఈ కొత్త బిల్లులో పొందుపరిచాం. 33 మాడ్యూల్స్‌తో ఉన్నదాన్ని 6 మాడ్యూల్స్‌తో పునఃప్రక్షాళన చేస్తున్నాం అని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## మూడోరోజు స్టాక్ మార్కెట్ల పతనం.. 502.25 పాయింట్లు దిగజారిన సెన్సెక్స్..!



**హైదరాబాద్ :**దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం కొనసా గుతున్నది. యూఎస్ ఫెడ్ రిజర్వ్ త్వరలోనే వడ్డీ రేట్లపై నిర్ణయం ప్రకటించనున్నది. ఈ సారి వడ్డీ రేట్లలో కోత విధించవచ్చన్న ఊహాగా నాలున్నాయి. విదేశీ సంస్థాగత పెట్టుబ డిదారులు తమ పెట్టుబడులను ఉపసంహరి ంచుకుంటున్నారు. అదే సమయంలో రూపాయి పతనం కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో మదుపరులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. మదుపరులు లాభాల స్వీకరణకు దిగుతుండడంతో మార్కెట్లన్నీ కుదేలవుతున్నాయి. బుధవారం వరుసగా మూడో రోజు మార్కెట్లు నష్టపోయాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 80,666.26 పాయింట్ల వద్ద ఫ్లాట్‌గా మొదలైంది.ఆ తర్వాత కొద్దిసేపటికే సెన్సెక్స్ నష్టాల్లోకి జారుకున్నది. ఇంట్రాడేలో 80,868.02 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. 80,050.07 పాయింట్ల కనిష్ఠానికి చేరుకుంది. చివరకు 502.25 పాయింట్ల నష్టంతో 80,182.20 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 137.15 పాయింట్లు పతనమై.. 24,198.85 వద్ద ముగిసింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,379 షేర్లు పురోగమించాయి. మరో 2,456 షేర్లు పతనం కాగా.. మరో 92 షేర్లు మారలేదు. ఇక సెక్టోరల్ ఫ్రంట్‌లో ఫార్మా ఒకశాతం పెరిగింది. ఆటో, ఎనర్జీ, పీఎస్‌యూ బ్యాంక్, మెటల్, మీడియా, రియాల్టీ 0.5 శాతం నుంచి 2 శాతం వరకు దిగజారాయి. నిఫ్టీలో ట్రెంట్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, సిప్లా, విప్రో, బజాజ్ ఆటో లాభాల్లో సాగగా.. టాటా మోటార్స్, భారత్ ఎలక్ట్రానిక్స్,చొప్పున తగ్గాయి.

# కేంద్ర మంత్రి ప్రయాణిస్తున్న విమానం దారి మళ్లింపు



**అమరావతి :** కేంద్ర రక్షణ సహాయ మంత్రి సంజయ్‌సేథ్ ప్రయాణిస్తున్న విమానానికి వాతా వరణం అనుకూలించకపోవడంతో ముందు జాగ్రత్తగా విమానాన్ని హైదరాబాద్‌కు దారి మళ్లించారు. నౌకాదళం హైడ్రో గ్రాఫిక్ సర్వేల కోసం ఉద్దేశించిన ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌకను విశాఖ నావెల్ డాక్ యార్డ్?లో ఉదయం జరగనున్న కార్యక్రమానికి జాతికి అంకితం చేసే కార్యక్రమానికి ఆయన విమానాశ్రయంలో బయలు దేరారు.విమానంలో సాంకేతిక లోపం ఏర్పడడంతో విమానాన్ని దారి మళ్లించడంతో కార్యక్రమాన్ని మధ్యాహ్నానికి వాయిదా వేశారు. కోల్?కత్తాలోని జీఆర్ఎస్ఈలో దేశీయంగా 80 శాతం పరికరాలతో ఐఎన్ఎస్ నిర్దేశక్ నౌక నిర్మాణం జరిగింది. 110 మీటర్ల పొడవు,
3800 టన్నుల బరువైన ఈ నౌకను రెండు ఇంజిన్లతో రూపకల్పన చేశారు. అత్యాధునిక హైడ్రో గ్రాఫిక్ ఓషనో గ్రాఫిక్ సర్వే పరికరాలతో ఈ నిర్దేశక్‌ను తీర్చిదిద్దారు. హైడ్రోగ్రాఫిక్ సర్వేలకు సంబంధించిన రెండో నౌక ఇదే కావడం గమనార్హం. గతంలో 32 ఏళ్ల పాటు భారత నౌకాదళంలో సేవలందించి 2014లో వీడ్కోలు తీసుకున్న నిర్దేశక్ స్థానంలో ఈ కొత్త నౌక రూపుదిద్దుకుంది. 25 రోజుల పాటు నిరంతరాయంగా 18 నాట్ల గరిష్ట వేగంతో ప్రయాణించడం ఈ నౌక ప్రత్యేకత అని నౌక అధికారులు తెలిపారు.

# తిరుమలలో ఏడుకొండలస్వామి దర్శనానికి 12 గంటల సమయం




**తిరుమల :** తిరుమలలో వేంకటేశ్వరస్వామి సర్వదర్శనానికి టోకెన్లు లేని భక్తులకు 12 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వివరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 11 కంపార్టుమెంట్లలో వేచియున్నారు. నిన్నస్వామివారిని 63,598 మంది భక్తులు దర్శించుకోగా 20,102 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామివారికి సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.59 కోట్లు ఆదాయం వచ్చిందని వివరించారు.జనవరి 10 నుంచి 19 వరకూ వైకుంఠ ద్వార దర్శనంముక్కోటి ఏకాదశి సందర్భంగా వచ్చే ఏడాది జనవరి 10 నుంచి 19 వరకూ వైకుంఠ ద్వారం ద్వారా శ్రీవారి దర్శనానికి టికెట్ల జారీ షెడ్యూల్‌ను టీటీడీ విడుదల చేసింది. టీటీడీ ఈఓ జే శ్యామలరావు, అదనపు ఈఓ సీహెచ్ వెంకయ్య, వివిధ విభాగాల అధిపతులతో సమీక్షించారు.ఈ సమీక్షలో పలు నిర్ణయాలు తీసుకున్నారు. వైకుంఠ ద్వారం ద్వారా శ్రీవారి దర్శనానికి పది రోజుల పాటు భక్తుల దర్శన టికెట్లను ఈ నెల 23 ఉదయం 11 గంటలకు టీటీడీ ఆన్ లైన్ లో విడుదల చేస్తుంది. 10 రోజుల ఎస్ఈడీ టోకెన్లను 24 ఉదయం 11 గంటలకు ఆన్ లైన్ లో విడుదల చేస్తారు.

# సర్వేల్ గురుకుల పాఠశాలలో దారుణం.. ప్రిన్సిపాల్ వైఖరితో విద్యార్థికి తీవ్ర గాయాలు



**హైదరాబాద్ :**యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలంలోని సర్వేల్ గురుకుల పాఠశాల దారుణం చోటుచేసుకుంది. ప్రిన్సిపాల్ వంట వాళ్లకు బదులుగా విద్యార్థులను వంటపనికి వినియోగించడంతో ఓ విద్యార్థి ఒంటిపై వేడి నూనె పడింది. ఈ ఘటనలో విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు.సర్వేల్ గురుకుల పాఠశాలలో వంట మనుషులు సరిపడా లేకపోవడంతో విద్యార్థులను వంట పనికి వినియోగిస్తున్నారు. ఈ క్రమంలో 8వ తరగతి విద్యార్థి వంట చేస్తూ వేడి నూను మీద పడేసుకున్నాడు. ఈ ఘటనపై విద్యార్థి తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు. ప్రిన్సిపాల్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం విద్యార్థి ఆస్పత్రిలో పొందుతున్నాడు.

# నింగిలోకి దూసుకెళ్లాక.. విఫలమైన జపాన్ రాకెట్



**టోక్యో:** జపాన్ శాటిలైట్ పరీక్ష విఫలమైంది. ఆ దేశానికి చెందిన స్పేస్ వన్ కంపెనీ ఇవాళ కైరోస్ రాకెట్ ప్రయోగించింది. ఉపగ్రహాలను మోసుకెళ్తున్న ఆ రాకెట్.. నింగిలోకి వెళ్లిన తర్వాత విఫలమైంది. ఆ కంపెనీ రాకెట్ విఫలం కావడం 9 నెలల్లో ఇది రెండోసారి. సెంట్రల్ జపాన్‌లో ఉన్న వకయామా పర్వత శ్రేణుల నుంచి రాకెట్ లిఫ్టాఫ్ అయ్యింది.అయితే మిషన్ పూర్తి చేయడంలో రాకెట్ విఫలం అయిన్నట్లు ఆ కంపెనీ ప్రకటించింది. కక్ష్యలో ఉపగ్రహాలను ప్రవేశపెట్టేందుకు జపాన్ ఈ రాకెట్‌ను ప్రయోగించింది. నిజానికి శనివారం జరగాల్సిన ప్రయోగం.. బలమైన గాలుల వల్ల బుధవారానికి వాయిదా పడింది.
మార్చిలో జరిగిన ప్రయోగం కూడా విఫలమైన విషయం తెలిసిందే. అప్పుడు టేకాఫ్ తీసుకున్న 5 సెకన్లలోనే ఆ రాకెట్ పేలిం ది.ఇవాళ జరిగిన పరీక్షలో.. లిఫ్టాఫ్ తర్వాత కైరోస్ రాకెట్‌లో సాంకేతిక సమస్యలు వచ్చాయి. కైరోస్ ఓ చిన్నతరహా, ఘన ఇంధనంతో ఎగిరే రాకెట్. తక్కువ ఖర్చులో పేలోడ్స్‌ను నింగికి మోసుకెళ్లే రీతిలో ఈ రాకెట్‌ను డిజైన్ చేశారు. ఇవాళ ఎగిరిన రాకెట్ 5 చిన్నతరహా శాటిలైట్లను మోసుకెళ్లింది.

# ఇండియాకు వార్నింగ్ ఇచ్చిన ట్రంప్



**న్యూయార్క్:** ఇండియాకు వార్నింగ్ ఇచ్చాడు ట్రంప్. కాబోయే అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన ట్రంప్.. పన్నుల అంశంలో భారత విధానాన్ని తప్పుపట్టారు. అమెరికా ఉత్పత్తులపై భారీగా దిగుమతి సుంకాన్ని భారత్ వసూల్ చేస్తున్నదని, దానికి ప్రతీకారంగా మేం కూడా ట్యాక్స్‌ను వసూల్ చేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఒకవేళ భారత్ పన్ను వసూల్ చేస్తే, వాళ్లకు కూడా మేం ట్యాక్స్ వేస్తామని, ఇది ప్రతిచర్యగా ఉంటుందని, దాదాపు అన్ని అంశాల్లో భారత్ అధిక దిగుమతి సుంకాన్ని వసూల్ చేస్తున్నదని, కానీ తామేమీ ట్యాక్స్ వసూల్ చేయడం లేదని ట్రంప్ తెలిపారు. చైనాతో జరిగిన వాణిజ్య ఒప్పందంపై ప్రశ్న సమాధానం ఇచ్చారు.

# 'ఇందిరమ్మ' ఇంటి కోసం ఎలా దరఖాస్తు చేసుకోవాలి..?

**హైదరాబాద్ :**ఇందిరమ్మ ఇళ్ల కోసం లబ్ధిదారులను గుర్తించటంపై సర్కార్ ఫోకస్ పెట్టింది. ఇప్పటికే అన్ని జిల్లాల్లో యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నారు. 30 - 35 ప్రశ్నల ఆధారంగా వివరాలను సేకరించి.. ఆన్ లైన్ లో ఎంట్రీ చేస్తున్నారు. అన్ని కోణాల్లో వివరాలను క్రోడీకరించి%ొ% అసలైన అర్హులకే స్కీమ్ ను వర్తింపజేయనున్నారు.భారీగా దరఖాస్తులుగత ఏడాది డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు ప్రజా పాలన కార్యక్రమం చేపట్టిన సంగతి తెలిసిందే. గ్యారెంటీ పథకాల కోసం మొత్తం 1,25,84,383 దరఖాస్తులు అందాయి. వీటిలో అత్యధికంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం 82,82,332 అప్లికేషన్లు అందాయి. భారీ సంఖ్యలో దరఖాస్తులు రావటంతో వీటి వడపోత ప్రభుత్వానికి అతిపెద్ద సవాల్ గా మారింది. ఈ నేపథ్యంలో అత్యాధునిక సాంకేతికను జోడించి లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా సర్వే చేయిస్తోంది.ఈ స్కీమ్ కింద గృహనిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయాన్ని అందిచనుంది. ఈ నేపథ్యంలో ఈ స్కీమ్ పకడ్బందీగా అమలు చేయాలని చూస్తోంది ప్రభుత్వం. అయితే ఒకే ఆధార్ నెంబర్ తో వేర్వురు ప్రాంతాల్లో చేసిన దరఖాస్తులను గుర్తించేందుకు కూడా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలను వినియోగించుకుంటోంది. ఫలితంగా ఏదో ఒక చోట స్వీకరించిన దరఖాస్తును మాత్రమే పరిణనలోకి తీసుకునే పనిలో పడింది. ఇప్పటికే అన్ని జిల్లాల్లో సర్వే జరుగుతోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి వివరాలను సేకరిస్తోంది. యాప్ లో దరఖాస్తుదాడికి ఫొటోలతో పాటు ప్రస్తుతం ఉన్న ఇళ్లు, ఖాళీ స్థలం చిత్రాలను కూడా అప్ లోడ్ చేస్తోంది.అర్హతలు - ముఖ్య వివరాలుతెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారే ఈ పథకానికి అర్హులు అవుతారు.ఇందిరమ్మ ఇంటిని మహిళల పేరు మీదే మంజూరు చేస్తారు.పేదవాళ్ల ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం ఇవ్వటం, స్థలం లేని వారికి ఇంటి స్థలంతో పాటు ఆర్థిక




సాయం అందజేయటం ఈ స్కీమ్ ప్రధాన ఉద్దేశ్యం.దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలను పరిగణనలోకి తీసుకోనున్నారు. పూర్తిగా ఇల్లు లేకుండాఎలాంటి ఆధారం లేని వారిని తొలి విడతలోనే ఎంపిక చేస్తారు. సొంత జాగాలు ఉన్నవారికి ఈ దశలో ఇళ్లను మంజూరు చేయనున్నారు.సర్కార్ ఇచ్చే రూ.5 లక్షలను దఫాలవారీగా ఇస్తారు. మొదటి విడతగా లక్ష రూపాయలు ఇస్తారు. బేస్‌మెంట్ స్థాయిలో రూ.లక్ష, శ్లాబ్ నిర్మాణం జరిగే సమయంలో రూ.లక్ష ఇస్తారు. పైకప్పు నిర్మాణం పూర్తయిన తరవాత రూ.2 లక్షలు, ఇంటి నిర్మాణం పూర్తయ్యాక మరో రూ.లక్ష ఇస్తారు.ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతో పాటు రూ.5 లక్షలు అందిస్తారు.ఇందిరమ్మ ఇంటికి సంబంధించి ఇటీవలనే ప్రభుత్వం నమూనాలను ఖరారు చేసింది. స్థలాన్ని బట్టి సింగిల్‌బెడ్ రూమ్, డబుల్ బెడ్ రూమ్, నిర్మించుకునే వెసులుబాటు కల్పించింది. 400 చదరపు అడుగుల కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఇంటిని నిర్మించుకున్న వారికి కూడా ఆర్థిక సాయాన్ని అందిస్తామని ప్రభుత్వం చెప్పింది.జిల్లా ఇంఛార్జ్ మంత్రి అధ్యక్షతన లబ్ధిదారుల పేర్లను కలెక్టర్లు ఫైనలైజ్ చేస్తారు.ప్రతి ఏడాది 4.50 లక్షల ఇళ్లను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్‌గా పెట్టుకుంది. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయనుంది. దాని ప్రకారం రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాలకు 4,16,500 ఇళ్లు కేటాయిస్తుంది. మిగిలిన 33,500 ఇళ్లను రిజర్వు కోటా కింద ఉంచాలని సర్కార్ నిర్ణయించింది.రాష్ట్ర వ్యాప్తంగా 580 మోడల్ హౌజ్ లను నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పలు జిల్లాల్లో ఈ పనులు ప్రారంభమయ్యాయి.కొత్తగా ఎక్కడ దరఖాస్తు చేసుకోవాలి..?
ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఇళ్ల మంజూరు కోసం ప్రభుత్వం దరఖాస్తులను స్వీకరించింది. అయితే ఈ సమయంలో దరఖాస్తు చేసుకోలేని వారు ఎక్కడ అప్లికేషన్ చేసుకోవాలనే దానిపై గందరగోళానికి గరువుతున్నారు. అయితే కొత్తగా కూడా ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఇదే విషయంపై ఇటీవలే గృహ నిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు.ప్రజాపాలన లో దరఖాస్తు చేయని వారు స్పెషల్ కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాలను సంప్రదించాల్సి ఉంటుంది. ఒకవేళ దరఖాస్తు చేసిన వారి కుటుంబ సభ్యులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులు దరఖాస్తు చేసుకోవచ్చని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.ఇక ఇప్పుడు దరఖాస్తు చేసుకోలేని వారు ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వం వచ్చిన కొత్తలోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది సెప్టెంబర్ 17 నుంచి పది రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. ఇందులో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం రెండుసార్లు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి అప్లికేషన్లను స్వీకరించింది. మరోసారి ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రకటిస్తే%ొ% అందులో ఇందిరమ్మ ఇంటికోసం అప్లికేషన్ చేసుకోవచ్చు.

# ఫార్ములా ఈరేసు వ్యవహారం విచారణ కోసం ఏసీబీకి సీఎస్ లేఖ, 10 ముఖ్యమైన అంశాలు




**హైదరాబాద్ :**ఫార్ములా-ఈ రేసు వ్యవహారంపై విచారణ జరిపేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ కేసులో కేటీఆర్‌పై విచారణ జరిపేందుకు ఇటీవలనే గవర్నర్ అనుమతి ఇవ్వటంతో విచారణ ప్రక్రియ షురూ అయ్యే అవకాశం ఉంది. ఇందులో భాగంగా ఈరేసు వ్యవహారంపై విచారణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏసీబీకి లేఖ రాశారు. గవర్నర్ అనుమతి లేఖను కూడా ఇందుకు జత చేశారు.సీఎస్ లేఖ రాయటంతో ఏసీబీ విచారణ షురూ చేయనుంది. ప్రాథమికం ఆధారాల ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేస పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసే అవకాశం ఉంది. ఫార్ములా ఈరేస్ కేసులో రూ. 50 కోట్లకుపైగా నిధులు దారి మళ్లియాని ప్రభుత్వం ఆరోపిస్తోంది. అధికార దుర్విని యోగం జరిగిందని ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపిం చాలని నిర్ణయించింది. ఇందుకు కేబినెట్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో ఫార్ములా ఈరేసు కేసు ఏసీబీకి చేతుల్లోకి వెళ్లనుంది .నిజానికి ఈ వ్యవహారంలో జరిగిన చెల్లింపులపై ఇప్పటికే పురపాలక శాఖ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. హెచ్ఎండీఏ ఒప్పం దం, ఆర్బీఐ అనుమతి లేకుండా రూ.46 కోట్ల మేర విదేశీ కరెన్సీ చెల్లించడం వంటి అంశాలను ఏసీబీ దృష్టికి తీసుకెళ్లింది. పురపాలకశాఖ అప్పటి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ తో పాటు మరికొందరు అధికారుల పేర్లను కూడా ప్రస్తావించింది. ఇక అప్పడు మంత్రిగా కేటీఆర్ ఉన్నారు. దీంతో ఆయన పేరును కూడా పేర్కొంది. అధికారులపై విచారణకు అనుమతి ఉన్నప్పటికీ కేటీఆర్ పై విచారణ జరిపేందుకు గవర్నర్ అనుమతిని కోరింది. ఇందుకు ఇటీవలే గ్రీన్ సిగ్నల్ రావటంతో సీఎస్ ఏసీబీకి లేఖ రాశారు.ఫార్ములా ఈరేసింగ్ వ్యవహారం - 10 ముఖ్యమైన అంశాలు:గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా ఫార్ములా ఈ రేసింగ్ ఈవెంట్ నిర్వహిం చింది. ఈ మేరకు విదేశీ సంస్థతో ఒప్పందం చేసుకు ంది.20 23లో తొలిసారిగా ట్యాంక్ బండ్ పై భారీ ఏర్పాట్లు చేసి ఈవె ంట్ నిర్వహించారు. 2023 ఫిబ్రవరి 11న నిర్వహించిన మొదటి ఫార్ములా-ఈ కార్ల పోటీకి మంచి స్పందన కూడా వచ్చింది. ఇది సక్సెస్ కావటంతో 2024 ఫిబ్రవరి 10న మరోసారి(సెషన్-10) నిర్వహించేందుకు ఫార్ములా-ఈ ఆపరేషన్(ఎఫ్ఈవో)తో పురపా లక పట్టణాభివృద్ధి సంస్థ (ఎంఏయూడీ) 2023 అక్టోబరులో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు హెచ్ఎండీఏ రూ.55 కోట్లు ఎఫ్ఈవోకు చెల్లించింది.రెండోసారి ఈవెంట్ జరగాల్సి ఉం డగా.. అప్పటికే రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో ఈ ఒప్పందాన్ని రద్దు చేసింది. ఎఫ్ఈ వోకు చెల్లించిన రూ. 55 కోట్లపై విచారణకు ఆదేశించింది.ఆర్థిక శాఖ నుంచి ముందస్తు అనుమతి తీసుకోకుండానే ఈ డబ్బులను చెల్లించారని సర్కార్ గుర్తించింది. విదేశీసంస్థకు నిధుల బదిలీ ప్రక్రియలో కూడా ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా వ్యవహరించినట్లు ప్రాథమికంగా గుర్తించటంతో ఈ మొత్తం వ్యవహారపై దర్యాప్తునకు ఆదేశించింది.ఇప్పటికే ఈ కేసులోని అధికారుల పాత్రపై దర్యాప్తునకు అనుమతి రాగాఅప్పటి మున్సిపల్ మంత్రిగా ఉన్న కేటీఆర్ పై విచారణ జరపాలని సర్కార్ నిర్ణయించింది. ఇందులో భాగంగా గవర్నర్ అనుమతి కోరగా.. ఇటీవలే అనుమతి వచ్చింది.గవర్నర్ నుంచి అనుమతి రావటంతో ఈరేసు వ్యవహారంపై విచారణ కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏసీబీకి లేఖ రాశారు. గవర్నర్ అనుమతి లేఖను కూడా ఇందుకు జత చేశారు.ఈ కేసు వ్యవహారంపై కేటీఆర్ పలుమార్లు స్పందించారు. ఈ-రేస్‌కు కోసం ప్రభుత్వం తరపున చేసిన ఖర్చు కేవలం రూ. 40 కోట్లు మాత్రమే అని కానీ హైదరాబాద్‌కు వచ్చిన ప్రయోజనం రూ. 700 కోట్లు అని క్లారిటీ ఇచ్చారు. ఈ-రేస్‌ను ప్రభుత్వం తరఫున కార్యక్రమంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు రూ. 55 కోట్లు ఖర్చు చేశామని కూడా చెప్పుకొచ్చారు. ఇందులో అరవింద్ కుమార్ తప్పు ఏం లేదని నేను ఈ మొత్తానికి బాధ్యత తీసుకుంటానని కూడా స్పష్టం చేశారు.విదేశీ సంస్థకు హెచ్ఎండీఏ బోర్డు, ఆర్థిక శాఖ, ఆర్బీఐల అనుమతి తీసుకోకుండానే నేరుగా రూ.55 కోట్లు చెల్లించడంపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి పెట్టింది. అయితే ఏసీబీ విచారణలో పూర్తిస్థాయిలో అసలు విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.ఈ కేసులో ప్రాథమిక విచారణలో లభించే ఆధారాల తర్వాత ఏసీబీ లోతుగా దర్యాప్తు చేసే అవకాశం ఉంది.

# సిరిసిల్ల నేతన్నలకు 'పొంగల్' ఉపాధి - భారీగా చీరల ఆర్డర్ ఇచ్చిన తమిళనాడు సర్కార్...!

**హైదరాబాద్ :**ఏడాది కాలం ఉపాది లేమితో సిరిసిల్ల నేత కార్మికులు కొట్టుమిట్టాడుతున్నారు. వారికి కాస్త ఊరటనిచ్చేలా తమిళనాడు ప్రభుత్వం భారీ ఆర్డర్ ఇచ్చింది. వచ్చే నెల జనవరి లో జరిగే పొంగల్ పండుగను తమిళ ప్రజలు వైభవంగా జరుపుకుంటారు. అక్కడి ప్రభుత్వం మహిళలకు పొంగల్ కానుకగా చీరలను అందజేయనుంది. అందుకు కావాల్సిన చీరల ఆర్డర్ ను తమిళ ప్రభుత్వం సిరిసిల్ల నేతన్నలకు ఇచ్చింది. దీంతో నేతన్నలకు చేతినిండా పని దొరికింది. తమిళనాడు చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నల ఇంటా ముందస్తు సంక్రాంతి శోభ సంతరించుకుంది.



నేతన్నల్లో ఆనందం.తమిళనాడు ప్రభుత్వం ప్రతి సంవత్సరం సంక్రాంతి (పొంగల్) పండుగకు పేదలకు చీరలను పంపిణీ చేస్తుంది. ఈసారి 3.12 కోట్ల చీరలు, పంచెల ఉత్పత్తికి రూ.485.25 కోట్లు కేటాయించింది. అందులో1.56 కోట్ల చీరలు ఉన్నాయి. ఇవి తమిళనాడు లోని తిరుపూర్, కోయంబత్తూర్, సేలం, ఈరోడ్ ప్రాంతాల్లోని మరమగ్గాలకు ఆర్డర్లు ఇవ్వగా.. సమయం తక్కువగా ఉండడంతో పండుగకు సకాలంలో చీరలు కావాలని టెండర్ల ద్వారా సిరిసిల్ల కు ఆర్డర్లు ఇచ్చారు.11 లక్షల మీటర్ల చీరల బట్ట ఉత్పత్తి అర్డర్లు (సుమారు 2 లక్షల చీరలు) రావడంతో నేత కార్మికులకు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు చీరలు ఉత్పత్తి చేయడం ద్వారా నెల రోజులపాటు కార్మికులకు ఉపాధి లభిస్తుందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడు తరహాలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నేతన్నలను ఆదుకోవాలని కోరుతున్నారు.
ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా కోటి 30 లక్షల చీరెలు ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలని పాలిస్టర్ బట్ట తయారు చేస్తే కనీస గిట్టు బాటు కావడం లేదని ప్రభుత్వమే కార్మికులను ఆదుకోవాలని కోరుతున్నారు.
గ్రామాల్లో చీరల సందడి...తమిళనాడు ప్రభుత్వానికి అవసరమైన చీరల ఉత్పత్తితో సిరిసిల్లతోపాటు చుట్టుపక్కల గ్రామాల్లో చీరల సందడి నెలకొంది. సిరిసిల్లతోపాటు చంద్రంపేట, తంగళ్ళపల్లి, రాజీవ్ నగర్, గంగాధర మండలం గర్షకుర్తి ప్రాంతాల్లో తమిళనాడు చీరల ఉత్పత్తి చేస్తూ నేతన్నలు ఉపాధి పొందుతున్నారు. ఒక్క మీటరు బట్ట నేసి ఇస్తే రూ.6 ఇస్తున్నారు. అదే లేబర్ కు ప్రతీ మీటరుకు రూ.2.50 చెలిస్తారు. సాంచాలపై ఉత్పత్తి చేసిన బట్ట ఆధారంగా ఆసామికి, కార్మికుడికి కూలి లభిస్తుంది.
విభిన్న రకాలు.సిరిసిల్లలో గతంలో తెల్లని పాలిస్టర్ బట్టను మాత్రమే ఉత్పత్తి చేసే నేత కార్మికులు పవర్ లూమ్స్ పై టెక్నాలజీ జోడించి వివిధ డిజైన్ లో బతుకమ్మ చీరలను ఉత్పత్తి చేసే స్థాయికి ఎదిగారు. మగ్గాలకు జకార్డ్, దాబీలను అమర్చుకొని కొంగు, చీరల బార్డర్, అంచుల్లో రకరకాల పలు రంగులను కలిపి అందమైన చీరలు నేశారు. దీంతో ఇప్పుడు సిరిసిల్ల వస్త్రానికి నవ్యత, నాణ్యత అదనుపు ఆకర్షణగా నిలుస్తున్నాయి.
త్వరలో మహిళా సంఘాల కు చీరలు పంపిణీ చేస్తామని తెలిపిన తెలంగాణ ప్రభుత్వం సిరిసిల్లలోనే ఆ చీరలను నేయించే సన్నాహాలు జరుగుతున్నాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# జి ప్లస్ త్రీ లిఫ్టు సౌకర్యంతో అక్రమ నిర్మాణం ప్రజా ప్రభుత్వంలో ఆదాయానికి గండి

**చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు**
**జి ప్లస్ త్రీ అక్రమ నిర్మాణం పై స్పందించేది ఎవరు ?**
**పంచాయతీలపై పర్యవేక్షణ వేసే అధికారే లేరా ?**
**పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్న పట్టించుకోరా**
**లేక ఎవరు ఏమి చెప్పినా మా పని మేమే చేస్తామని తీరా**
**జి ప్లస్ త్రీ నిర్మాణం పూర్తి కావస్తున్న పంచాయతీ అధికారులకు తెలవదా**
**పంచాయతీలో ఏం జరుగుతుందో తెలుసుకునేది ఎవరు?**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 18 :** చుంచుపల్లి విద్యానగర్ గ్రామపంచాయతీలో కేరాఫ్ అక్రమ నిర్మాణాలకు అడ్డగా మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదు. ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ జి ప్లస్ నిర్మాణంతోపాటు లిఫ్టు సౌకర్యంతో అక్రమ నిర్మాణం కడుతున్న అధికారులకు కనిపించడం లేదా అని పలువురు విమర్శిస్తున్నారు. పంచాయతీలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడమేనా అనే సందేహం వ్యక్తం కాక తప్పదు. పర్యవేక్షణ ఉంటే జి ప్లస్ త్రీ తో పాటు లిఫ్ట్ సౌకర్యంతో కడుతున్న ఎవరి కళ్ళకు కనిపించలేదా కనిపించిన ఎవరు ఏమి చర్యలు ఎందుకు తీసుకోలేకపోయారు దీని వెనుక ఎవరున్నారు. ఏ నాయకులకు భయపడి పంచాయతీ మండలాధికారులు పంచాయతీలలో పర్యవేక్షించలేక పోతున్నారు. పంచాయతీలకు ఆదాయానికి గండి కొట్టాలని చూస్తున్న నాయకులు ఎవరు. వారి ఒత్తిడి తోటే ఇటువంటి అక్రమ నిర్మాణాలను చూచి చూడనట్లు అధికారులు వదిలేస్తున్నారా . పంచాయతీ ఆదాయాలకు గండి కొడుతున్న నాయకులని మండల పంచాయతీ అధికారులను జిల్లా అధికారులు ఒకసారి వీరిపై దృష్టి పెడితే బాగుంటుంది.ఎదేచ్ఛగా సాగుతున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు 1/70 ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కి బహుళ అంతస్తుల నిర్మాణంతోపాటు లిఫ్టు సౌకర్యం కూడా ఏర్పాటు చేస్తున్నప్పటికీ పంచాయతీ అధికారులు కానీ మండల అధికారులు కానీ జిల్లా అధికారులు కానీ పట్టించుకోకపోవడంతో పలువురు ప్రజా ప్రభుత్వం పై విమర్శలకు దిగుతున్నారు . చుంచుపల్లి మండలం విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల రాంనగర్ ఏరియాలో ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతు బహుళ అంతస్తుల నిర్మాణం కొనసాగిస్తున్నారు. 1/70 యాక్ట్ చట్టం ప్రకారం బహుళ అంతస్తుల నిర్మాణం చేపట్టరాదని నిబంధనలు ఉన్నప్పటికీ, అవేమీ పట్టనట్లుగా అక్రమ నిర్మాణాలు కొనసాగిస్తూనే ఉన్నారు. జిల్లా కలెక్టర్ ఆయన స్పందించి అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయవలసిందిగా కోరుతున్న ప్రజలు.

# రేపే పాల్వంచ లో జిల్లా సిఎం కప్ అథ్లెటిక్స్ చంపియన్షిప్

**జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె.మహీధర్**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 18** :కొత్తగూడెం జిల్లా యూత్ మరియు క్రీడల శాఖ అద్వర్యం లో ప్రతిష్టాకం గా నిర్వహిస్తున్న సిఎం కప్ బద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ పోటిలు 20 వ తేదీ పాల్వంచ ,శ్రీనివాస కాలనీ లో మినీ స్టేడియం జరుగు తాయని జిల్లా అథ్లెటిక్స్ అసోసి యేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ మరియు జిల్లా స్కూలు గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరి వాసిరెడ్డి నరేశ్ సంయుక్త ప్రకటనలో తెలిపారు .ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు విధిగా వెబ్బై సైట్ లో తమ పేర్లని నమోదు చేసుకోవాలని తెలిపారు . వివరాలకు అథ్లెటిక్స్ చీఫ్ కోచ్ పి .నాగేందర్ 8328616737 ,పిడి జి .రాము 8328518331 సంపాదించాలని కొరారు.

# శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో గణితం మేధస్సు పరీక్ష



**హుజూరాబాద్, డిసెంబర్ 18:**హుజూరాబాద్ డివిజన్ పరిధిలోనీ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు ఈ నేల 22 వ తేదిన గణిత శాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి ఉత్సవ వేడుకలలో భాగంగా శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల హుజూరాబాద్ వారి నేతృత్వంలో తేదీ 20 డిసెంబర్ 2024 రోజున మధ్యాహ్నం రెండు గంటల నుండి నాలుగు గంటల వరకు గణిత మేధస్సు పరీక్ష నిర్వహించబడునని కళాశాల కరస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇట్టి పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ బహుమతిగా 3000, ద్వితీయ బహుమతిగా 2000, తృతీయ బహుమతిగా ఒక వెయ్యి ఇవ్వబడుననీ, తెలిపారు. కావున తల్లిదండ్రులు గణిత అధ్యాపకులు తమ పిల్లలను ప్రోత్సహిం చాలని మరిన్ని వివరాలకు శ్రీ వాగ్దేవి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ్ రెడ్డి, 9502372382 నంబర్ నందు సంప్రదించగలరని, ఇట్టి పరీక్ష ఫలితాల విడుదల 22 డిసెంబర్ 2024 రోజున విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేయబడుతుందనీ తెలిపారు.

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 18** :హేమచంద్రపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏఆర్ అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో ప్రార్థనలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరుల ందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన,సాంస్కృతిక పండుగ అని అన్నారు.ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు.ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు.అన్ని మతాల ప్రజలు మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.అనంతరం సెమీ క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అనందాన్ని పంచుకున్నారు.ఈ వేడుకలలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఆర్ఐలు నరసింహారావు,కృష్ణారావు,లాల్ బాబు మరియు ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## ఎస్టీ కార్పొరేషన్ సబ్సిడీ నిధులను విడుదల చేయాలి అని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు గుగులోత్ భద్రు నాయక్ డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 18** :భద్రాచలం ఎస్టీ కార్పొరేషన్ సబ్సిడీ నిధులు విడుదల చేయాలని ఐ టి డి ఏ, ఏ పి ఓ డేవిడ్ రాజు ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. 2020 ఆర్థిక సంవత్స రానికి అప్పట్లో ఆన్లైన్ ఇచ్చి లబ్ధిదారుల ఎంపిక జరిగింది కానీ 2024 ఆర్థిక సంవత్సరం ము గుస్తున్న ఇప్పటికీ సబ్సిడీ నిధులు రీలీజ్ కాలేదు. ఏళ్లు గడుస్తున్న సబ్సిడీ రాకపోవడం చాలా బాధాకరం. గిరిజనులు అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో పెట్టారు.
ఈ స్కీం కి సబ్సిడీ నిధుల త్వ రగా రిలీజ్ చేయాలని గిరిజనులు వేడుకుంటున్నారు. చెక్ నెంబర్లు జనరేట్ అయి ఏళ్లు గడు స్తున్న కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం సంవత్సర కాలం గడిచింది దీని మీద శ్రద్ధ వహించి సబ్సిడీ నిధులను త్వరగా విడుదల చేయాలని సేవాలాల్ సేన విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ ఎన్ ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా నాయకులు నునవత్ రాజా, బానోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి క్రీడాకారులను ప్రోచేహిస్తే సత్ఫలితాలు

**జాతీయ స్థాయికి ఎదిగి జిల్లాకు వన్నె తేవాలి**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 18** :కొత్తగూడెం గెలుపు, ఓటమిని క్రీడాకారులు సమానంగా తీసుకొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా క్రీడాకారులకు సూచించారు. రామచంద్ర కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డిపోటీల్లో గెలుపొందిన క్రీడా జట్లకు షీల్డులు, ప్రశంశా పత్రాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో సాబీర్ పాషా మాట్లాడుతూ విద్యాసంస్థలు, పాలకులు, విద్యార్థుల తల్లిదండ్రులు క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహిస్తే మెరుగైన ఫలితాలు అందుతాయని, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు. భద్రాద్రి జిల్లాలో క్రీడాకారులకు కొదువలేదని, వారికి కావాల్సిన సదుపాయాలు, సౌకర్యాలు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లా స్థాయిలో రాణించిన క్రీడాకారులు రాష్ట్ర, జీతీయ స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి జిల్లాకు వన్నె తేవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులూ కొత్వాల శ్రీను, నాగా సీతారాములు, డిఎస్వో పరంధామిరెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ అధక్షులు యుగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ బాధితులకు అండగా నిలిచిన ఎంపీ అరవింద్ స్పందించిన కేంద్రమంత్రి జయశంకర్ కు ధన్యవాదాలు తెలిపిన ఎంపి అరవింద్



**కోరుట్ల , డిసెంబర్ 18:**తెలంగాణలో మృతి చెందిన ముగ్గురు ప్రవాస వాసిలా డెడ్ బాడీలు తరలించాలని కేంద్ర మంత్రి లేఖ ద్వారా విన్నవించిన ఎంపీ ధర్మపురి అరవింద్ లేఖ కు కేంద్రమంత్రి జయశంకర్ కు స్పందించినట్లు ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు. డిసెంబర్ 15వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో దుబాయిలో దర్వీస్ కంపెనీ 83 మంది కార్మికులు అజ్మన్ నుండి కోర్ఫక్కన్ వెళ్లే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో 9 మంది భారతీయులు మృత్యువాత చెందగా ముగ్గురు తెలంగాణ వాసులు మృత్యువాత చెంది తీవ్ర గాయాల పాలైన తెలంగాణ వాసులను ఆదుకోవాలని ధర్మపురి అరవింద్ కేంద్ర మంత్రి జయశంకర్ తో మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు ధర్మపురి అరవింద్ ప్రగాఢ సానుభూతి తెలియజేసి గాయపడిన వారిని కూడా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. మృతి చెందిన వారి డెడ్ బాడీలను తరలింపునకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని గాయపడిన వారికి హాస్పిటల్ లో చికిత్స అందించాలని విన్నవించగా తక్షణమే స్పందించి డిసెంబర్ 16వ తేదీ తగు ఏర్పాటు చేసిన కేంద్ర మంత్రి జయశంకర్ కు ధర్మపురి అరవింద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక చట్టాల ప్రకారం బాధిత కుటుంబ సభ్యులకు పరిహార ఇవ్వాలని ఆ లేఖలో పేర్కొన్నారు. చనిపోయిన వారి మృతదేహాలను తక్షణమే పంపిస్తామని బాధిత కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని బాధిత కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని సీరియస్ గా ఉన్న వారిని ఐసీయు లో మిగతా వారిని ఆయా శాఖల ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు కేంద్ర విదేశాంగ శాఖ సంబంధిత అధికారులు జయశంకర్ కు లేఖ ద్వారా తెలిపారని అందుకు ధర్మపురి అరవింద్ కేంద్రమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆపత్కాలంలో తక్షణమే స్పందించి చనిపోయిన వారి డెడ్ బాడీలను తెప్పించేందుకు, గాయపడిన వారిని చికిత్స చేపిస్తున్న నిజామాబాద్ పార్లమెంటు సభ్యులు ధర్మపురి అరవింద్ కు అభినందనలు వెల్లువెత్తాయి.

# శుభకార్యాలలో పాల్గొన్న చైర్పర్సన్ సీతాలక్ష్మి






**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 18** :కొత్తగూడెం రామవరం సింగరేణి కమ్యూనిటీ హాల్లో కొరిమి రమేష్ రమ్యకృష్ణ ల ప్రథమ కుమార్తె చరిత ఓణీల ఫంక్షన్ కు హాజరై ఆశీర్వదించి అనంతరం పాల్వంచ పెద్దమ్మ గుడి దగ్గర సీతామాలక్ష్మి ఫంక్షన్ హాల్లో కొత్తగూడెం రామ వరం ఆరో వార్డులో నివాసముండే శిరీష రమేష్ దంపతుల ముద్దుల కుమార్తె సుచిత్ర మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన చైర్ పర్సన్ కాపు సీతా లక్ష్మి

# అల్ ఇండియా బహుజన సేవ్ సంఘ్ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేసిన ఏ.ఐ.బి.యస్.యస్ కమిటీ సభ్యులు డాక్టర్ శంకర్ నాయక్

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ యం.ఎల్.సీ సభవత్ రాములు నాయక్**
**బంజారాల ఆత్మీయ సమ్మేళనం**
**అత్యధికంగా పాల్గొన్న బంజారా నాయకులు శంకర్ నాయక్**
**మన సమస్యలు మనం పరిష్కరించుకోవాలి:రాములు నాయక్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 18 :** కొత్తగూడెం నియోజకవర్గం లో కొత్తగూడెం క్లబ్ నందు డాక్టర్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో అల్ ఇండియా బహుజన సేవ్ సంఘ్ ఆధ్వర్యంలో సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమములో మాజీ యం.ఎల్.సీ తెలంగాణ ఏ.ఐ.బి.యస్.యస్ ప్రసిడెంట్,రాములు నాయక్ మరియు ఏ.ఐ.బి.యస్.యస్ కమిటీ సభ్యులు డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఏ.ఐ.బి యస్.యస్ అంటే ఒక గొప్ప సంగం ఈ సంగం లో పని చేసిన వారు మహారాష్ట్ర లో రెండు సార్లు ముఖ్యమంత్రి అయినారు,పొలిటికల్ గా మనం ఎదగాలని, మనకు భారత దేశంలో అత్యధికంగా మన బంజారాలు ఉన్నారు అందరం కలిసి కట్టుగా ఉండి ముందుకు వెళ్ళాలని, ఇంత అత్యధిక జనాభా కలిగిన కానీ మనకు నామినేటెడ్ పోస్టులు ఎందుకు దక్కడం లేదు,ఎక్కడ తప్పు జరుగుతుంది అనే అంశం కోసం అందరం చర్చించుకోవాలి,మామ జాతి బిడ్డలు అందరూ కూడా ఐకమత్యంతో ఉండాలి ఎవరికి ఏ కష్టం వచ్చిన ముందుండాలి,ఢిల్లి లో ఇప్పుడు ఉన్న పార్లమెంట్ కూడా మన బంజారులది,మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలి,మన ఎదుగుదలను మనమే కాపాడుకోవాలి ,అదే విధంగా మన హైదారాబాద్ లో బంజారా హిల్స్ కూడా మన బంజారులది,మనం దేనిలో కూడా తక్కువ కాదు రాజకీయంగా కూడా ఇంకా బలపడాలి,మన బంజారులము తలచుకుంటే ఏ ప్రభుత్వాన్ని అయిన పడగొట్టే సామర్థ్యం మనకు మాత్రమే ఉంది మొన్న జరిగిన ఎన్నికల్లో కెసిఅర్ ప్రభుత్వం ఓడింది అంటే కేవలం మన బంజరులదే కీలక పాత్రని రాములు నాయక్,శంకర్ నాయక్ తెలి పారుఈ కార్యక్రమములో: థల్ సింగ్ నాయక్,రాజేష్ నాయక్,హాతిరం నాయక్,శంకర్, రమేష్ నాయక్,లక్ష్మణ్ నాయక్,దయానంద్,మరియు బంజారా నాయకులు అత్యధికంగా పాల్గొన్నారు



# వ్యవసాయాభివృద్ధికి తక్షణ చర్యలు

**పంటలకు కనీస మద్దతు ధరల స్థిరీకరణ ముఖ్యం - పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ వెల్లడి**

**న్యూఢిల్లీ,డిసెంబర్18:** వ్యవసాయ చట్టాలు తీసుకుని వచ్చినప్పుడు ప్రధాని మోడీ కనీసం ఏ ఒక్కరితోనూ చర్చించలేదు. దేశవ్యాప్తంగా నిరసనలు రావడంతో దానిని వెనక్కు తీసుకున్నారు. అప్పుడు చట్టంలోని మంచిని గానీ చెడును గానీ పార్లమెంటులో కనీసంగా అయినా చర్చించలేదు. ఈ క్రమంలో పంటలకు అందిస్తున్న కనీస మద్దతు ధరలకు (ఎంఎస్పి) చట్టబద్ధత కల్పించి అమలు చేయాలని వ్యవసాయం, పశుసంవర్ధకం, ఫుడ్ ప్రాసెసింగ్పై ఏర్పాటు చేసిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని అన్నదాతలు, పలు రైతు సంఘాలు చాలా కాలం నుంచి డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఎంఎస్పిలకు చట్టబద్ధత కోరుతూ శంభు, ఖనౌరీ సరిహద్దుల వద్ద రైతులు ఆందోళన నిర్వహిస్తున్న సమయంలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఈ సిఫారసు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి, జలంధర్ ఎంపీ చరణ్జిత్ సింగ్ చెన్నీ నేతృత్వంలోని కమిటీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వ్యవసాయం, రైతుల సంక్షేమానికి సంబంధించిన గ్రాంట్ల డిమాండ్లపై లోక్సభకు తన తొలి నివేదికను అందజేసింది. నిజానికి మద్దతు ధరలతో పాటు, వ్యవసాయ రంగంలో అనేక సంస్కరణలు రావాల్సి ఉంది. రైతులకు మద్దుతతో పాటు, వ్యవసాయ ప్రోత్సాహకాలు అందాలి. అలాగే దేశంలో ఆహారధాన్యాల దిగుబడిని పెంచుకునేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అలాగే వీటి దిగుబడులు తగ్గించుకోవడం ద్వారా దేశీయంగా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది.దేశంలో వ్యవసాయ సంస్కరణలు, రైతుల సంక్షేమం కేంద్రంగా జరుగుతున్న చర్చలో ఎంఎస్పీల అమలు కేంద్ర బిందువుగా ఉన్నదని కమిటీ అభిప్రాయపడింది. ఎంఎస్పిలకు చట్టబద్ధత కల్పిస్తే దేశంలో రైతుల ఆత్మహత్యలను తగ్గించవచ్చునని పేర్కొంది. రైతులకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పించడం, మార్కెట్లో నెలకొంటున్న అస్థిర పరిస్థితుల నుండి వారికి రక్షణ కల్పించడం, రుణ భారాన్ని తగ్గించడం ద్వారా ఆత్మహత్యల నుండి రైతులను కాపాడవచ్చు. ఈ అంశాలను దృష్టిలో పెట్టుకొని ఎంఎస్పిలకు చట్టబద్ధత కల్పించాలని కమిటీ సిఫారసు చేసింది. రైతుల ఇక్కట్లకు, ఆత్మహత్యలకు రుణభారమే కారణమని కమిటీ అభిప్రాయపడింది. అన్నదాతలు, వ్యవసాయ కార్మికుల రుణాలను మాఫీ చేసేందుకు ఓ పథకాన్ని ప్రవేశపెట్టాలని కేంద్రానికి సూచించింది. 2021-22, 2024-25 మధ్యకాలంలో వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖకు అధిక కేటాయింపులు జరిపినప్పటికీ కేంద్ర ప్రణాళికా వ్యయంలో ఈ శాఖ వాటా 3.53 శాతం నుండి 2.54 శాతానికి తగ్గిపోయిందని కమిటీ అందజేసిన గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్పాదకతను మెరుగుపరచడానికి వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కేంద్రాన్ని కమిటీ కోరింది.

## ఎటువంటి ఆధారాలు లేకుండా సిపిఎం పార్టీ నాయకులను సస్పెండ్ చేయడం కరెక్ట్ కాదు

**సిపిఎం పార్టీ లో 30 సంవత్సరాలుగా పనిచేసిన నాయకుల సస్పెన్షన్ ఎత్తివేయాలి సిపిఎం పార్టీ నాయకుల డిమాండ్**



**వరంగల్ :డిసెంబర్18, :** వరంగల్ జిల్లాలోని ప్రధాన సిపిఎం పార్టీ అయినా కరీమాబాద్ మరియు రంగశయపేట ఏరియా నాయకులు ముక్కెర రామస్వామి ,మాలోత్ సాగర్, కరీమాబాద్, రంగసాయిపేట ఏరియా శాఖ కార్యదర్శిలను సిపిఎం పార్టీ అవినీతి ఆరోపణలు రుజువు చేసి తొలగించాలని, లేనియెడల సిపిఎం రాష్ట్ర పార్టీ సస్పెన్షన్ ను ఎత్తివేయాలని, సిపిఎం పార్టీకి ఎలాంటి ద్రోహం చేయలేదని, జిల్లా కార్యదర్శి రంగయ్య తప్పుడు ప్రచారం చేశారని సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులను వేడుకోవడం జరుగుతుంది. అదేవిధంగా 2022 - 23 సంవత్సరాల సభ్యత్వం రుసుము ఒక్కొక్క గుడిసె వాసుల నుండి రెండు వేల రూపాయలు చొప్పున వసూలు చేసి సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య కి ఇవ్వడం జరిగింది. ఆధారాల ప్రకారం లెక్కలు అడిగినందున సిపిఎం పార్టీ కరీమాబాద్ నుండి ముక్కెర రామస్వామి అదేవిధంగా రంగశయపేట నుండి మాలోత్ సాగర్ ల పై మీద నిరాధార ఆరోపణలు చేశారని, వీరి పై సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు సస్పెన్షన్ వెనకకి తీసుకోవాలని కోరడం జరుగుతుంది.

## రాజగోపాలస్వామి మరియు మహా లింగేశ్వర స్వామి పూజకు ఆవు దూడ బహుకరణ



**ఓదెల : డిసెంబర్ 18 :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలోని రాజగోపాల స్వామి మరియు భవాని సహిత మహా లింగేశ్వర స్వామి ఆలయం పూజలు నిర్వహించడానికి పుల్లూరి రాంబాబు పరమేశ్వరి దంపతులు అలాగే నస్పూరి రామస్వామి సుగుణ దంపతులు, ఆవు, దూడ లను ఆలయం కొరకు బహుకరించారు.

## ప్రభుత్వ గిరిజన పాఠశాల3రోజులనుండి తెరుచుకోని సులుగుపల్లి పాఠశాల

**సమ్మె బాటలో సి ఆర్ టి లు**



**బెజ్జూర్ :డిసెంబర్ 18:**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండలం లోని సులుగుపల్లి ప్రభుత్వ గిరిజన పాఠశాల గత 3రోజులు గా తేరా తెరవడం లేదు. సి ఆర్టీ లు సమ్మె బాట పట్టడం తో పాఠశాల తలుపులు మూసి ఉంచారు. దింతో విద్యార్థులు పాఠశాలకు వచ్చి తిరిగి ఇంటికి వెళ్ళ వలసి వస్తుందని స్థానికులు వాపోయారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## నూతన అంగన్వాడి భవన నిర్మాణ పనులు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ సిర్పూర్(టి) ఇంచార్జ్ రావి శ్రీనివాస్



**సిర్పూర్ టౌన్, డిసెంబర్ 18,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని లక్ష్మం పూర్ గ్రామం (బెంగాల్ క్యాంపు) లో ప్రభుత్వ నిధుల ద్వారా మంజూరైన నూతన అంగ న్వాడి భవన నిర్మాణ పను లను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సిర్పర్(టి) నియోజకవర్గ ఇంచార్జ్ రావి శ్రీనివాస్,మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య, మండల అధ్యక్షులు చౌదరి తిరుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సమీర్,శంకర్, తిరుపతి,మాజీ జెడ్పిటి సి రామ్ నాయక్,సీనియర్ నాయకులు పైసల్ బిన్ సులేమాన్ లతో కలసి సిర్పూర్ ఇన్చార్జి రావి శ్రీనివాస్ మాట్లాడుతూ!తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ నిధులతో మంజూరైన నూతన అంగన్వాడి భవ నానిర్మాణ పనులను ప్రారంభించామని అన్నారు. రానున్న రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోండు శంకర్,శేఖర్,మారుతి,మా నేపల్లి శంకర్,సంతపురి మహేందర్,బాబురావు, రమేష్ గౌడ్,అనిల్ తదిత రులు పాల్గొన్నారు.

## సిర్పూర్(టి) ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసి న జిల్లా అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి



**సిర్పూర్ టౌన్ డిసెంబర్ 18,** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోని ప్రభుత్వ సామా జిక ఆస్పత్రిని సందర్శించి న అదనపు కలెక్టర్ దీపక్ తివారి. ఆస్పత్రి సూపరిడ్డెంట్ డాక్టర్ చెన్నకేశవ,ఎంపీడీవో స్పెషల్ ఆఫీసర్ పి.సత్యనారాయణ డాక్టర్ అనూష లతో కలసి పేషెంట్లకు ఇస్తున్న మందులు, భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు వివిధ అనా రోగ్యాల కాం ణంతో ఆస్ప త్రిలో అడ్మిట్ అయిన పేషెంట్లకు కలిసి వారితో మాట్లాడుతూ, డాక్టర్లు సిబ్బంది సకాలంలో మం దులు ఇస్తున్నారా లేదా అడిగి తెలుసు కున్నారు. మంచినీటి సౌకర్యాలు, భోజనం, ఏ విధంగా ఉందని తెలుసు కున్నారు. డాక్టర్లు సిబ్బంది స్థానికంగా ఉండి సమయ పా లన పాటించి,పారదర్శ కత,జవాబుదారి తనంతో విధులు నిర్వహించి పేషం ట్లకు అందు బాటు లో ఉండి సేవలు అందించాలని అన్నారు.ఈ కార్యక్రమములో సుప్రీం డెంట్ డాక్టర్ చెన్నకేశవ్ రావు, స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ,పి.సత్యనారా డాక్టర్ అనుష,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**దహెగాం :డిసెంబర్ 18, :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం దహెగం మండలం లోని లగ్గాం గ్రామములో ప్రభుత్వం ఎర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సిర్పూర్ అసెంబ్లీ ఇంచార్జి రావి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ కార్యక్రమములో మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ తొగేశ్ ,మండల నాయకులు వెంకటేష్ భీమ్మన ,శ్రీనివాస్ రమేష్ రాజు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు రౌతు సంజీవ్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోరు కన్నా ఊరు మిన్న. ఊరికి తిరిగి రండి నక్సల్స్ సూచించిన డిఎస్పి రామానుజన్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, పెంచికల్ పేట్ :డిసెంబర్ 18,** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజక వర్గం నియోజ కవర్గం పెంచికల్పేట్ మండలం అగర్ గూడా గ్రామంలో ఉన్న నక్సల్స్ కుటుం బాలను కాగజ్నగర్ డిఎస్పి రామానుజన్ సందర్శించారు. పోరు కన్న ఊరు మిన్న-మన ఊరికి రండి అనే కార్యక్రమంలో భాగంగా నక్సల్స్ కుటుంబాలతో మాట్లాడినట్లు డిఎస్పి రామానుజన్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల లో నివసిస్తున్ననక్సల్స్ కుటుంబాలతో మాట్లాడినట్లు డిఎస్పి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాగజ్నగర్ రూరల్ సీఐశ్రీనివాస్ రావుతో పాటు, పెంచికల్పేట్ ఎస్ఐ కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీఎస్ నీళ్లతో ఆగమాగం జోగులాంబ గద్వాల, అల్లంపూర్



**డిసెంబర్ 18,** సాగునీటిని అందించే ఆర్డీఎస్ కాలువ నీల్లు అధికమై కొంతమంది రైతులు ఆగమాగం అవుతున్నారు. రోడ్లు పూర్తిగా మునిగే విధంగా ఆర్డీఎస్ నీళ్లు ప్రవహిస్తున్నాయి .దీంతో రైతులు, ఆయా గ్రామాల ప్రజలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళ్తే మానవ-పాడు మండల పరిధిలోని నారాయణపురం గ్రామ శివా రులో డీ-30 ఆర్డీఎస్ కాల్వ సైఫన్ పై భాగం నుంచి సాగునీరు ప్రవహిస్తుండడంతో గ్రామంలోకి నీళ్లు ప్రవహిస్తున్నాయి. దీంతో రహదారులు సైతం కాల్వలను తలపిస్తున్నాయి. రైతు కళ్లాలోకి నీళ్లు ప్రవేశించడంతో పశువులు తినే గడ్డివాములు పూర్తిగా తడిసి ముద్దవుతున్నాయి. రోడ్ల వెంట నడవాలన్నా ఇబ్బందిగా మారిందని, ఎన్నోసార్లు తెలిపినా అధికారులు పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు.ఆర్డీఎస్ కాలువలో పేరుకుపోయిన సిల్టు తొలగించకపోవడం ఎప్పుడు పడితే అప్పుడు కాల్వకు నీళ్లు వదలడంతో సాగునీరు అధికమై కాలువ పై భాగం నుండి నీళ్లు బయటకు వస్తున్నాయని, దీంతో గ్రామంలోకి కాలువ నీళ్లు ప్రవహిస్తుండడంతో ఇబ్బందిగా మారిందని గ్రామస్తులు వాపోతున్నారు. రైతు కళ్లాలోని వరిగడ్డి, మేతలు తడిసిపోవడంతో రైతులకు పరిహారం ఇప్పించాలని వేడుకుంటున్నారు. కాలువ నీళ్లు రోడ్ల పై ప్రతిరోజు ప్రవహిస్తుండడంతో రోడ్లు కూడా పూర్తీగా దెబ్బతిన్నాయని, చాలామంది రైతులు నీళ్లలో వెళ్లలేక జారిపడుతున్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్డీఎస్ అధికారులు, మండల అధికారులు స్పందించి ఆర్డీఎస్ కాలువను పరిశీలించాలని, నీళ్లు గ్రామంలోకి ఎలా వస్తున్నాయో నేరుగా పరిశీలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా ఈ పరిస్థితి ఉందని గ్రామస్తులు అంటున్నారు.

## కదీమ్ మస్జీద్ హాస్మి భూమి గురించి చర్చించిన మోహిత్ ఖాన్



**నారాయణఖేడ్ : డిసెంబర్ 18, :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం లో ఖదీమ్ మస్జిద్ హాష్మీ భూమి గురించి మీడియాతో మాట్లాడిన మోహిత్ ఖాన్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇన్స్టిట్యూషన్ మస్జిద్ ఖాదీం హాష్మీ మస్జిద్ సర్వే నంబర్ 114 ఈ ల్యాండ్ మస్జిద్ ల్యాండ్ ఉంది ఖాజీ ల్యాండ్ కాదు, ఈ నారాయణఖేడ్ ముస్లిం అందరిదీ ల్యాండ్. 1989 లో ల్యాండ్ జడ్జిమెంట్ వచ్చింది.ఈ ల్యాండ్ మస్జిద్ ఖదీమ్ హాష్మీ మస్జిద్ అని, ఖాజి ఈ ల్యాండ్ మాది అని మాట్లాడుతున్నారు. ఈ ల్యాండ్ సర్వే ఆపాలని హైకోర్టు నుంచి సస్పెన్షన్ ఆర్డర్ తీసుకు వచ్చినాము. ఈ భూమి ఖదీమ్ మస్జీద్ హాశిమి మస్జీద్ భూమి ఉంది. ఎమ్మార్వో తో కలిసి కోర్ట్ ఆర్డర్ ఇస్తున్నాము.ఈ కార్యక్రమం లో భాగంగా నారాయణఖేడ్ హాసీమి ల్యాండ్ ముతావల్లి డాక్టర్ మొహమ్మద్ అబ్దుల్ ఖాదర్, మోహిత్ ఖాన్ సాబ్ , అంజాద్ ముల్సబ్ ,ఖదీర్ ముల్సబ్, ముమ్మతాజ్ సబ్, తౌసిఫ్ సబ్ , సాజిద్ సబ్, సికందర్ సబ్, జక్రియ సబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయండి




**గార్ల: డిసెంబర్ 18,:** మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో ఈ నెల 26,27 తేదీలలో జరిగే ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సమావేశాలను జయప్రదం చేయాలని అ సంఘం జిల్లా కో కన్వీనర్ జి.సూర్య ప్రకాష్ అన్నారు. స్దానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రాష్ట్ర సమావేశాల గోడ పత్రికను ఆవిష్కరించి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాల లలో ఒత్తిడి కి తట్టుకోలేక విద్యార్థులు రోజు రోజుకు ఆత్మహత్య చేసుకుంటున్నారని, విచ్చలవిడిగా నడుపుతున్న కార్పొరేట్ కళాశాలలు, పాఠశాల లపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పెండింగ్లో ఉన్న ఫీజురియంబర్స్ మెంట్,స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యరంగం పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై జిల్లా కేంద్రం లో రెండు రోజుల పాటు జరగనున్న సమావేశాలలో చర్చించుకుని భవిష్యత్తు ఉద్యమాలకు రూపకల్పన చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు మనోజ్, తనీష్,వరుణ్,అఖిల, భార్గవి, వినయ్, అనిల్ తదితరులు ఉన్నారు.

## ఉత్సాహంగా కొనసాగుతున్న సిపిఎం ఇంటింటి సర్వే



**గార్ల: డిసెంబర్ 18,:** ఇందిరమ్మ ఇండ్ల కు లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి లు కోరారు. సిపిఎం అధ్వర్యంలో గార్ల, సీతంపేట, పినిరెడ్డిగూడెం తదితర గ్రామాలలో బుధవారం ఇంటింటి సర్వే ను ఉత్సాహం గా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు రావాలంటే రాజకీయ పార్టీలు,ఇందిరమ్మ కమిటీల ప్రమేయం లేకుండా ఉండాలని ప్రజలు సర్వే బృందం దృష్టి కి తీసుకవచ్చారు.ఆన్ లైన్ లో ఇండ్లు లేని నిరుపేదల పేర్లు రాకపోవడంతో ఇందిరమ్మ ఇండ్ల ధరఖాస్తులు తీసుకోవడం లేదని, వెంటనే అధికారులు స్పందించి ఆన్ లైన్ లో పేర్లు లేని వారికి కూడా ధరఖాస్తూ చేసే విధంగా అధికారుల దృష్టికి తీసుకవెళ్లాలని, గ్రామంలో దళిత వాడలో కొన్ని బజార్ లలో సిసి రోడ్లు లేవని,పినిరెడ్డిగూడెం గ్రామంలో ఆసరా పింఛన్లు, రేషన్ బియ్యం ఇచ్చే విధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని,గ్రామంలో బెల్ట్ షాపు లు లేకుండా చూడాలని సర్వే బృందం దృష్టి కి తీసుకొచ్చినట్లు చెప్పారు.సీతంపేట,పినిరెడ్డిగూడెం,గార్ల,జీవంచిపల్లి లో ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రేషన్ కారు లు ఇవ్వాలని ప్రజలు సిపిఎం బృందం దృష్టి కి తీసుకొచ్చి నట్లు తెలిపారు.ఈ సర్వే లో మండల కార్యదర్శి వర్గ సభ్యులు గడ్డి పాటి రాజారావు, వంగూరి వెంకటేశ్వర్లు, మల్లెల నాగమణి, డి.కై బాబు,శాఖ కార్యదర్శులు అలవాల రామకృష్ణ,వంగూరి కొండయ్య, కుంట రామకృష్ణ,సభ్యులు యం.అశోక్, ఎస్ నాగరాజు,జి.వీరభద్రం, టి.శంకర్, జి.సీతారాం,కార్యకర్తలు ఉన్నారు.

## మా కోడి వద్ద పెద్దపులి కలకలం పట్టాలు దాటు తున్న పెద్దపులిని సెల్ ఫోన్ లో చీత్రికరించిన స్ఠానికులు స్ఠానికులు



**సిర్పూర్ టౌన్,డిసెంబర్ 18** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్( టి)మండల కేంద్రంలోని మాకోడి శివా రులో పెద్దపులి సంచారం చేస్తూ కనిపించడంతో,రైలు పట్టాలు దాటుతున్న క్రమం లో పెద్దపులి చిత్రా లను స్థా నికులు వారి యొక్క మొబై ల్ ఫోన్లో పెద్దపులి రైలు పట్టాలు దాటుతున్న దృశ్యాన్ని చిత్రీకరించారు. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సిర్పూర్(టి)మాకోడి మార్గ మధ్యమంలో తెలంగాణ సరిహద్దుల్లో సంచరిస్తున్న పులిని చూసి ప్రజలు భయాందోళన చెందుతు న్నారు.

అటవి శాఖ అధికా రులు,సిర్పూర్(టి)మారు మూల గ్రామాలలో సంచరి స్తున్న పెద్దపులిని గుర్తించి ఇక్కడి నుండి తరలించి మూగజంతువులకు,మను షులకు నష్టం వాటిల్లకుండ తగు జాగ్రత్తలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం -2005 సొసైటీ ఆధ్వర్యంలో ఆర్టిఐ పై అవగాహన కార్యక్రమం

**ఆదిలాబాద్ రూరల్ : డిసెంబర్ 18,**ఆదిలాబాద్ జిల్లా ఆదిలాబాద్ రూరల్ మండలం ఖండాల గ్రామంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసై టీ ఆధ్వర్యంలో ఆర్టిఐ పై అవగాహన కార్య్ర కమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆర్టీఐ ఆక్టివిస్టు, సమాచార హక్కు రక్షణ చట్టం 2005 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్ యక్షులు కొండగుర్ల కమలాకర్ మాట్లాడుతూ జవాబుదారితనం, పారదర్శకత కోసమే సహ చట్టం ఉందన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచారం పొందడం ప్రతి ఒక్కరి రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 51(ఎ) ప్రకారం పౌరులకు గల ప్రాథమిక విధులు, బాధ్యతల నిర్వహణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ చట్టాల పైన, పథకాల పైన, రాజ్యాంగం పైన కనీస అవగాహన కలిగి ఉండాలన్నారు. సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, దరఖాస్తు విధానం గురించి తెలియజేశారు. సమాచార హక్కు చట్టం సెక్షన్ (3) ప్రకారం దేశ పౌరులు అందరూ సమాచారం పొందే హక్కు కలదని, సెక్షన్ 6 (1) ప్రకారం సమాచారం కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని, సెక్షన్ 4(4) ప్రకారం సమాచారాన్ని తెలుగులో పొందవచ్చు అని, సెక్షన్ 4(1) బి ప్రకారం స్వచ్ఛందంగా సమాచారం పొందవచ్చని, సెక్షన్ 2 జె(1) ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో రికార్డ్ వెరిఫికేషన్ చేసుకోవచ్చని, సెక్షన్ 5(3) ప్రకారం దరఖాస్తు దారులకు ప్రజా సమాచార అధికారులు సహాయం అందించాలని, సెక్షన్ 19(1) ప్రకారం మొదటి అప్పీల్, 19(3) ప్రకారం రెండవ అప్పీల్ చేసి, చట్ట ప్రకారం నిర్ణీత సమయంలో సమాచారం పొందవచ్చని అన్నారు. సమాచార హక్కు చట్టం ద్వారానే ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారితనం సాధ్యమవుతుందన్నారు. సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ సహా చట్టం అమలుకు ప్రభుత్వ అధికారులతో కలిసి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వర్ని సంతోష్, ఆర్టిఐ కార్యకర్త భూమన్న, జగ్జీవన్, కృష్ణ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## లింగనబోయిన రామకృష్ణ మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు గుగులోతు కృష్ణ నాయక్, కడియం వెంకట్ రెడ్డి

?



**గరిడేపల్లి : డిసెంబర్ 18,** :గరిడేపల్లి మండలం అప్పన్నపేట మాజీ సర్పంచ్ మరియు తెలంగాణ ఉద్యమ నాయకులు లింగన్న బోయిన రామకృష్ణ మృతి చెందటం పార్టీకి తీరని లోటు.వారి పార్థివ దేవానికి పూలమాలవేసి వాళ్ళ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో గరిడేపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు గుగూలోతు కృష్ణ నాయక్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, కడియం వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ,మండల అధికార ప్రతినిధి రామ్ సైదులు, మాజీ సర్పంచ్ నకిరేకంటి ప్రసాద్, మాజీ ఎంపిటిసి కడప ఇసాక్,పెండెం వీరయ్య,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ రాజ్ మహ్మద్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు యడవల్లి వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కొలతల్లో తేడాలు





**డిసెంబర్ 18:** అంగన్వాడి పాఠశాలల్లో చదువుకునే పిల్లలందరూ ఏకరూప దుస్తులు ధరించడంతో తక్కువ ఎక్కువ అనే అభిప్రాయాలు లేకుండా అందరం ఒకటే అనే భావనతో వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందే అవకాశం ఉంది. కానీ సూర్యాపేట జిల్లాలో అన్ని మండలాల్లో ఇక్కడ ఏకరూప దుస్తులు పిల్లలు ధరించడంతో ఇబ్బందులు పడుతున్నారు. కారణం పిల్లలు కొలతలు తీసుకోకుండానే అంచనాలతో అందరికీ ఒకే రకమైన దుస్తులు కుట్టించడం దీంతో కొందరికి పెద్దగా మరికొందరికి చిన్నగా ఉంటూ అసౌకర్యానికి గురవుతున్నారు.

**ప్రణాళిక లోపం :** పిల్లలకు అందించిన ఎకురూప దుస్తుల తయారీకి అంగన్వాడి అధికారులకు పద్ధతి ప్రణాళిక లేదని పిల్లలు ధరించిన దుస్తులను చూస్తేనే తెలుస్తోంది కొలతలు తీసుకోకుండా గంప గుత్తాగా కుట్టించడంతోనే ఒకే పిల్లలకు భిన్న సైజుల్లో దుస్తులు అందాయి.

- **కూర్చోవడానికి ఇబ్బందే :** పిల్లలకు పోషకాహారం భోజనం సమయంలో పొట్టి దుస్తులు వేసుకొని బాలికలు కూర్చోవడానికి ఇబ్బంది పడుతున్నారు. చలి తీవ్రతతో పిల్లలు ఏకాగ్రత కోల్పోతున్నారు. కొందరు పిల్లలు సాధారణ దుస్తులలోనే అంగన్వాడి పాఠశాలలకు వస్తున్నారు పిల్లలు శరీరాన్ని బట్టి దుస్తులు తయారు చేయాలని తల్లిదండ్రులు వాపోతున్నారు.

# పేటలో పెన్షనర్స్ దినోత్సవం



**నారాయణఖేడ్ (పెద్దశంకరంపేట) డిసెంబర్ 18:** పేటలో విశ్రాంత ఉద్యోగుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ మండల కార్యవర్గం సభ్యులు పలువురిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మృతిచెందిన వారికి నివాళులర్పించారు. సంఘం ద్వారా నిర్వహించే కార్యక్రమాలు, చేపడుతున్న పనుల గురించి మండల అధ్యక్షులు సాంబయ్యగారి నర్సింలు సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పల%ఇ% గ్రామాల సభ్యులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో క్రీడోత్సవాలను ప్రారంభించిన

## – మున్సిపల్ చైర్మన్ – పరిగి ఎస్ఐ





**వికారాబాద్ డిసెంబర్ 18 పరిగి :** పట్టణ పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో క్రీడోత్సవాలను ప్రారంభించిన పరిగి పట్టణ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,పరిగి ఎస్ ఐ సంతోష్ కుమార్,ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు జీవితంలో ఒక ముఖ్యమైన భాగం కాబట్టి విద్యార్థినిలు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

– సీఎం కప్ క్రీడోత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్,కమిషనర్

పరిగి: ప్రజాస్వామ్య సీఎం కప్ క్రీడోత్సవాల్లో భాగంగా పరిగి పట్టణ కేంద్రంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడొస్తవాల్లో పాల్గొని విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించి అభినందించిన పరిగి పట్టణ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్,మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, పరిగి మండల ఎంఈఓ గోపాల్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి.జిల్లాస్థాయితో సరిపెట్టుకోకుండా రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ మీర్ తాహెర్ ఆలీ,అర్చన రవికుమార్,ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన - షీ టీం ఇంచార్జ్ నర్సింలు



**వికారాబాద్ డిసెంబర్ 18 పరిగి :** వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి,పరిగి డిఎస్పీ శ్రీనివాస్,ల ఆదేశాల మేరకు బుధవారం దోమ మండలం మోత్కూర్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింలు,వికారాబాద్ కళాబృందం అశోక్,సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు వివిధ అంశాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు కళాబృందం వారు మాట్లా డుతూ...రాష్ట్రంలో మహిళలపై విద్యార్థులపై జరుగుతున్న దాడులు, దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. నిర్భయ చట్టం పిఓసిఎస్ఓ ఆక్ట్, 100 డయల్ షీ టీం నెంబర్ 181, అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.ముఖ్యంగా బాల్యవివాహాలకు అడ్డుకట్ట వేయాలి.బాల కార్మిక వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలి చదువుకునే వయసులో ఎవరైనా బాల కార్మికులు,పనులు చేస్తున్నట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వాలి అన్నారు.మానవ అక్రమ రవాణా,మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు,గంజాయి నిర్మూలన,దక్షినిషేధం పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు అధ్యాపక బృందం,కళాబృందం,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఐలపూర్ శ్రీసమ్మక్క సారలమ్మ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చెయ్యాలి

## – తుడుందెబ్బ రాష్ట్ర కో-కన్వీనర్ పోడెం బాబు



**కన్నాయిగూడెం,డిసెంబర్18** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఐలపూర్ గ్రామంలోని వన దేవతలైన శ్రీసమ్మక్క-సారలమ్మ లను తుడుం దెబ్బ రాష్ట్ర, జిల్లా,మండల నాయకులు దర్శించుకున్నారు అనంతరం తుడుందెబ్బ రాష్ట్ర కో కన్వీనర్ పోడెం బాబు ఆదివాసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొప్పుల రవి మాట్లాడుతూ ఐలపూర్ లో గుడి దగ్గర,బోరు పైప్ లైన్స్ లిఫ్టింగ్ ద్వారా గుడ్డి చుట్టుపక్కల నల్లాలు ఏర్పాటు చేయాలి పక్కల విస్తీర్ణం 2ఎకరాల వెడల్పు ఏర్పాటు చేయాలి గుడి దగ్గర ఉన్నటువంటి కరెంటు పోల్స్ పక్కకు తొలగించాలి. సర్వాయి నుండి సారలమ్మ తీసుకువచ్చే క్రమం దారి సమ్మక్క గుడికి వెళ్లే దారికి సర్వాయి రోడ్డు అటాచ్డ్ ఏర్పాటు చేయాలి,సర్వాయి గ్రామంలో కరెంటు ఏర్పాటు చేయాలి ట్రాన్స్ఫారం గుడి చుట్టు పరహార గోడ జాతర వరకి చిన్నబోయినపల్లి సబ్ స్టేషన్ ఏర్పాటు చెయ్యాలి ప్రభుత్వ అధికారులు జాతర విజయవంతం చేయుటకు సహకరించాలని కోరుతున్నాను, కార్యక్రమంలో డైరెక్టర్ పోడెం శోభన్,తుడుందెబ్బ మండలం అధ్యక్షులు గుండ్ల పాపారావు, పూజారి,కోరం సంపత్,దేవర బాల వాసం లాక్సయ్య,వట్టం సాధన్ రావు, ప్రశాంత్ తదితరులు పాలొగొన్నారు

# కార్యకర్తల కుటుంబాలనున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్( పెద్ద శంకరంపేట) డిసెంబర్ 18** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని సంగారెడ్డిపేట గ్రామంలో గ్రామానికి చెందిన విశ్రాంత విఆర్ఓ శని గారి మల్లయ్య గాంధీ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసుకొని తిరిగి రావడంతో ఆయన ఇంటికి మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి వెళ్లి యోగక్షేమాలు



తెలుసుకొని పరామర్శించారు శంకరంపేట్(ఆ) మండలం లోని బుజరాన్ పల్లి గ్రామానికి చెందిన రాజయ్య గారి జగన్నాథరావు దొర భార్య పుష్పలత ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో బుజరాన్ పల్లి లోని వారి సగృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు ఆయనతోపాటు మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్ మాజీ రైతుబంధు సురేష్ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ రమేష్ మాజీ సర్పంచులు గజవాడ నరసింహులు, కిషన్ సెట్, మాజీ కోఆప్షన్ యాదుళ్ళ, నాయకులు వెంకట్ రెడ్డి సంగారెడ్డిపేట మాజీ సర్పంచ్ లక్ష్మీ రమేష్, మాజీ ఉపసర్పంచ్ సంగ్రామ్, నాయకులు లోక కిషన్, కురుమ దుర్గయ్య, శనిగరి గోపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు శనిగరి సాయిలు శనిగరి సామెల్, మంగలి రాములు తదితరులు పాల్గొన్నారు

# సకాలంలో పాడి రైతులకు బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు



**నారాయణఖేడ్ పెద్ద శంకరంపేట డిసెంబర్ 18** ప్రభుత్వ విజయ డైరీకి పాలు పోస్తున్న పాడి రైతులకు అధికారులు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో ఇబ్బందులతో పాటు మనోవేదనకు గులవుతున్నామని రైతులు ఆపోయారు ఇందుకు సంబంధించినది వాళ్ళు ఇలా ఉన్నాయి పెద్ద శంకరంపేట లోని ప్రభుత్వవిజయ డైరీ పాల కేంద్రంలో అధికారులనిర్లక్ష్యంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందుల తో పాటు తీర మనోవేదనకు గురవుతున్నారుపెద్ద శంకరంపేట మండల కేంద్రంలో గల విజయ డైరీ పాల కేంద్రంలో పాడి రైతులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. పాలవిక్రయదారులు రైతుల వద్ద పాలను సేకరించి ప్రభుత్వ ఆధీనంలో ఉన్న విజయ డైరీ కి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు పాలను విక్రయిస్తూ జీవనోపాధి కొనసాగిస్తున్నారు.. పాల కేంద్రవిక్రయదారులకు విజయ డైరీ యాజమాన్యం సకాలంలో బిల్లులు చెల్లించక రైతులకు తీవ్ర ఇబ్బందులను గురి చేస్తున్నారు ఆగస్టు బిల్లు చెల్లించి సెప్టెంబర్ ముళ్ళు చెల్లించకుండా చెల్లించడం ఇలా మాసం తర్వాత మాసం కు బిల్లు ఇవ్వాల్సి ఉండగా ఒక మాసం బిల్లు ఇచ్చి మధ్యలో ఒక మాసానికి ఇవ్వకుండా మనకు మోసానికి బిల్లు ఇవ్వడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు మధ్య మధ్యలో రాణి బిల్లులు తిరిగి వస్తాయా రావా అని మనోవేదన తమను కలిసి వేస్తుందని వారు పేర్కొంటున్నారు ఈ విషయాన్ని ఎవరైనా ప్రజాప్రతిని ద్వారా అధికారం అడిగితే తాము మాస మాసం చెల్లిస్తున్నామని కావాలంటే నవంబర్ నెల బిల్లు చెల్లించామని చూసుకోవచ్చని అధికారులు పేర్కొంటున్నారని వారి పేర్కొన్నారు ఈ విషయమై. మెదక్ జిల్లా డి డి.కి చరవాణి ద్వారా పాడి రైతులు వివరణ కోరగా బిల్స్ వచ్చినప్పుడు తీసుకోవాలని నిర్లక్ష్యపు సమాధానం చెబుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.. గతంలో మాదిరిగా నెలనెలకు పేమెంట్లు ఇవ్వాలని తద్వారా పాల సేకరణ దారులకు రైతులకు న్యాయం చేసినట్లు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం నెలనెల బిల్లు ఇవ్వకపోవడం వల్ల రైతులు ప్రభుత్వ విజయ డైరీ కి పాలు పోలేకపోవడం వల్ల తమకు ఉపాధి కరువవుతుందని ప్రైవేటు డైరీలకు పాలు పోస్తున్నారని ఈ విషయం అధికారులకు పూజిస్తే తాము పాలు ఇన్ని తేవాలని డిమాండ్ చేయడం లేదని ఎంత తెస్తే అంతే ఇస్తామని డబ్బులు వచ్చినప్పుడు తీసుకోవాలి తప్ప తామేమి చేయలేమని అధికారులు పేర్కొంటున్నట్లు పాల సేకర నధార్లు పేర్కొన్నారు ఈ విషయమే స్థానిక డైరీ అధికారిని వివరణ కోరగా ప్రభుత్వం నుండి డబ్బులు వచ్చిన వెంటనే వీరికి చెల్లిస్తున్నామని బకాయిల విషయంలో పై అధికారుల నిర్ణయమే తమ నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు

# వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ...



**నారాయణఖేడ్ డిసెంబర్ 18**ద్ద శంకరంపేట్... పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బూరుగుపల్లి కోటమ్మ తల్లి దేవాలయ ఆలయ ప్రాంగణంలో లో లక్ష్మణ్ ,కిషోర్ కన్నె స్వాములు అయ్యప్ప స్వామి పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహించారు. అయ్యప్ప పడినీ అరటి బెరడులతో వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.. 18 మెట్లపై ప్రత్యేకంగా అలంకరణలు చేసి జ్యోతులను వెలిగించారు. గురు స్వామి రామచంద్ర చారి ఆధ్వర్యంలో స్వామివారికి మహా పడిపూజ పుష్ప గంధం భస్మాభి పంచామృతాభి అభిషేకాల తో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారం. ఈ పూజ కార్యక్రమంతో ఆ ప్రాంతం పరిసరాలు మొత్తం అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారు మోగింది.స్వాములు స్వామివారికి ప్రత్యేక పూజలు భజనలు కీర్తనలతో నిర్వహించారు ఈ పూజా కార్యక్రమం నారాయణఖేడ్ ఎమ్మెల్యే సహోదరుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు స్వాములు. మురళి పంతులు. బాయికాడి రామన్న . రాజు శ్రీహరి. సుధీర్ చంద్ర. సురేంద్ర సాయిరాం. నరేష్. సతీష్ గౌడ్ బాబ్జి అయ్యప్ప స్వాములు పాల్గొనగా ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిగా హాజరైనా డీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోల చంద్రశేఖర్ రెడ్డి కీ గురు స్వాములు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమం లోమండల కాంగ్రెస్ అధ్యక్షులు రాయిని మధుసూదన్ మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.నారా గౌడ్. సంగమేష్ సెట్. పెరుమాండ్ల గౌడ్ విఠల్. కాశిరామ్. కుట్ల రాములు దమ్ము సాయిలు . ఆర్యన్ సంతోష్. సాయిరెడ్డి మాజీ ఎంపీటీసీ లు హరిప్రసాద్ రెడ్డి. ఆకాష్.మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు .బి రాజు. జైపాల్ గౌడ్. రాజగౌడ్. సాయిలు. శివ. వెంకట్ రావ్ పాల్గొన్నారు

# ఆన్లైన్ ద్వారా ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన



**పూడూర్ మండల్ ప్రతినిధి డిసెంబర్ 18** పూడూరు మండల పరిధిలో వివిధ గ్రామాలలో అదేవిధంగా నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో

వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈరోజు ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభించడం జరిగింది ఈ సర్వే ద్వారా ఇల్లు లేనటువంటి ప్రతి ఒక్కరికి ఇండ్లు వచ్చేటట్టుగా సర్వే నిర్వహించడం జరుగుతుంది ప్రతి ఇంటికి వచ్చి ఇంటి పరిస్థితులు తెలుసుకొని యాప్ లో అప్లోడ్ చేసి ఎలాంటి అక్రమాలు లేకుండా పారదర్శకంగా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇండ్లు కట్టి ఇవ్వడం జరుగుతుంది అని ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రామచంద్రయ్య ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# కొత్త ఏడాదిలో మహాకుంభమేళా - అఖారాల పర్యవేక్షణతో కఠిన ఆంక్షలు

**అలహాబాద్,డిసెంబర్18:** కొత్త ఏడాదిలో కుంభమేళా పలకరించబోతున్నది. అయితే ఇక్కడ మార్గదర్శకాలు ఇప్పుడు చ ర్చగా మారాయి. ప్రయాగ్‌రాజ్ లోని మహా కుంభమేళా మరోసారి వార్తల్లో నిలిచింది. కొత్త సంవత్సరంలో జరగనున్న మహా కుంభమేళా లో సనాతనయేతరుల ప్రవేశాన్ని అఖారా పరిషత్ నిషేధించిన తరువాత, ఇప్పుడు నాగ సన్యాసులు కూడా కొత్త మార్గదర్శకాలను వెల్లడించారు. ఈ మార్గదర్శకాలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటారు. సనాతనేతరులు ఎవరైనా మన సంస్కృతితో ఆటలాడినా లేదా జాతర ప్రాంతంలోకి ప్రవేశించినా వారిని పట్టుకుని కఠిన శిక్షలు వేస్తామని స్పష్టం చేశారు. ఈ సమస్యపై తామే చర్యలు తీసుకోగలమని నాగ సన్యాసులు చెబుతున్నారు. ఇంతకు ముందు కూడా సనాతనేతరులు మహాకుంభంలోకి ప్రవేశించకుండా నిషేధం విధిస్తున్నట్లు అఖారా పరిషత్ ప్రకటించింది. ఇప్పుడు నాగ సన్యాసులు.. అఖారా పరిషత్ ప్రకటనకు మద్దతిచ్చి దాన్ని అమలు చేసే దిశగా గట్టి అడుగులు వేశారు. మహా కుంభమేళాలో పాల్గొనే వారు నుదుటిపై తిలకం, మణికట్టుపై కాలవ తప్పనిసరి అని.. సందర్శకుల మహా కుంభమేళా ప్రాంతంలోకి ప్రవేశించడానికి ఇవి ఉన్నవారికి మాత్రమే అనుమతించబడతారని స్పష్టం చేసింది. హిందూ మతాన్ని భ్రష్టు పట్టించే ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్య తీసుకున్నట్లు జునా అఖారాకు చెందిన నాగ సన్యాసి శంకర్ భారతి తెలిపారు. మత స్వచ్ఛతను కాపాడేందుకే ఈ మార్గదర్శకాన్ని అమలు చేశామని చెప్పారు. దీన్ని ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# సిరీస్ మధ్యలో రిటైరవడం ఏంటి.. ఇది సరి కాదు.. అప్పుడు ధోనీ అలాగే చేశాడు అశ్విన్ నిర్ణయంపై గవాస్కర్



అశ్విన్ రిటైర్మెంట్ సమయాన్ని ప్రశ్నించాడు మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్. బోర్డర్ గవాస్కర్ సిరీస్ మధ్యలో రిటైరవడం సరి కాదని, పదేళ్ల కిందట ధోనీ కూడా ఇలాగే చేశాడని అతడు అనడం గమనార్హం.సిరీస్ మధ్యలో రిటైరవడం ఏంటి.. ఇది సరి కాదు.. అప్పుడు ధోనీ అలాగే చేశాడు: అశ్విన్ నిర్ణయంపై గవాస్కర్ టీమిండియా లెజెండరీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ రిటైర్మెంట్ నిర్ణయంపై మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ స్పందించాడు. ఆస్ట్రేలియాతో సిరీస్ ముగిసిన తర్వాత అతడు రిటైరవ్వాల్సిందని సన్నీ అభిప్రాయపడ్డాడు. అశ్విన్ తీసుకున్న నిర్ణయం వల్ల చివరి రెండు టెస్టులకు టీమిండియాకు ఓ ప్లేయర్ తగ్గిపోతాడని అన్నాడు.అశ్విన్ నిర్ణయాన్ని తప్పుబట్టిన గవాస్కర్ ఆస్ట్రేలియాతో మూడో టెస్టు ముగిసిన వెంటనే రవిచంద్రన్ అశ్విన్ తాను రిటైరవుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. వెంటనే అతడు ఇండియాకు కూడా తిరిగి రానున్నాడు. అతని ఈ నిర్ణయం చాలా మందిని ఆశ్చర్యానికి గురి చేసింది. తాజాగా దీనిపై మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్ కూడా స్పందిస్తూ.. అశ్విన్ నిర్ణయాన్ని తప్పుబట్టాడు.“ఈ సిరీస్ తర్వాత నేను ఇండియన్ టీమ్ ఎంపికకు అందుబాటులో ఉండను అని అతడు చెప్పాల్సింది. ఇది 2014-15 సిరీస్ సందర్భంగా మూడో టెస్టు తర్వాత ధోనీ కూడా ఇలాగే రిటైరయ్యాడు. దీనివల్ల ఓ ప్లేయర్ తక్కువవుతాడు” అని స్టార్ స్పోర్ట్స్ తో మాట్లాడుతూ గవాస్కర్ అన్నాడు.చివరి టెస్టుకు ఉండాల్సిందిఎవరైనా గాయపడితే అందుబాటులో ఉంటారనే సెలెక్టర్లు చాలా మంది ప్లేయర్స్ ను ఎంపిక చేశారని ఈ సందర్భంగా గవాస్కర్ తెలిపాడు. అంతేకాదు సిడ్నీలో జరగబోయే చివరి టెస్టుకు అశ్విన్ ఉంటే బాగుండేదని, అది స్పిన్ కు అనుకూలించే పిచ్ అని కూడా సన్నీ చెప్పాడు.“సిడ్నీలో స్పిన్నర్లకు చాలా మద్దతు లభిస్తుంది. అందువల్ల ఇండియా ఇద్దరు స్పిన్నర్లతో బరిలోకి దిగేదేమో. చెప్పలేం. అతడు కచ్చితంగా ఉండేవాడు. మెల్‌బోర్న్ లో పిచ్ ఎలా ఉంటుందో తెలియదు. సాధారణంగా సిరీస్ ముగిసిన తర్వాత ఇలాంటి నిర్ణయాలు ఉంటాయి. సిరీస్ మధ్యలో మామూలుగా ఉండవు” అని గవాస్కర్ అభిప్రాయపడ్డాడు.మరి అశ్విన్ స్థానంలో ఎవరు వస్తారన్న ప్రశ్నకు గవాస్కర్ స్పందిస్తూ.. వాషింగ్టన్ సుందర్ కు అవకాశం ఉంటుందని చెప్పాడు. అశ్విన్ రేపే ఇండియాకు బయలుదేరుతున్నాడని రోహిత్ చెప్పాడు కాబట్టి.. ఇక అతని అంతర్జాతీయ క్రికెట్ ముగిసిపోయిందని, అతడో మంచి క్రికెటర్ అని సన్నీ అన్నాడు.అశ్విన్ నిర్ణయం చాలా మందిని ఆశ్చర్యపరిచింది. అయితే సిరీస్ ప్రారంభానికి ముందే అశ్విన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు రోహిత్ మాటల వల్ల తెలుస్తోంది. తాను పెర్త్ లో అడుగుపెట్టినప్పుడే తనకీ విషయం తెలుసని అన్నాడు. సిరీస్ తొలి టెస్టులో అశ్విన్ కు బదులు సుందర్ ను తీసుకున్నారు. ఆ మ్యాచ్ లో టీమ్ గెలిచినా రెండో టెస్టుకు మళ్లీ అశ్విన్ ను తీసుకొచ్చారు. పింక్ బాల్ టెస్టు వరకు ఆగాలని తాను అశ్విన్ ను కోరినట్లు కూడా రోహిత్ తెలిపాడు. కానీ ఆ మ్యాచ్ లో కేవలం ఒకే వికెట్ తీసి నిరాశపరిచాడు.

# టీమిండియాకి నా అవసరం లేకపోతే.. గుడ్ బై చెప్పడమే మంచిది.. వీడ్కోలుకి ముందు రోహిత్‌తో అశ్విన్




టీమిండియా వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్‌కి బుధవారం గుడ్ బై చెప్పేశాడు. భారత్, ఆస్ట్రేలియా మధ్య గబ్బా వేదికగా ఈరోజు మూడో టెస్టు మ్యాచ్ డ్రాగా ముగిసింది. ఈ మ్యాచ్ ముగిసిన నిమిషాల వ్యవధిలోనే ఇంటర్నేషనల్ క్రికెట్‌కి అశ్విన్ వీడ్కోలు పలికాడు.ఆస్ట్రేలియా గడ్డపై ప్రస్తుతం బోర్డర్- గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఆడుతుండగా.. ఐదు టెస్టుల సిరీస్ ప్రస్తుతం 1-1తో సమంగా ఉంది. నాలుగో టెస్టు మ్యాచ్ డిసెంబరు 26 నుంచి మెల్‌బోర్న్ వేదికగా ప్రారంభంకానుండగా.. ఆఖరి టెస్టుకి జనవరి 3 నుంచి సిడ్నీ ఆతిథ్యం ఇవ్వనుంది.అడిలైడ్‌లో ఛాన్స్ ఇచ్చినా ఫెయిల్‌వాస్తవానికి గబ్బా టెస్టులో అశ్విన్‌కి తుది జట్టులో చోటు దక్కలేదు. పెర్త్‌లో జరిగిన తొలి టెస్టులోనూ అశ్విన్ రిజర్వ్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. అయితే.. అడిలైడ్‌లో పింక్ బాల్‌తో జరిగిన డే/నైట్ టెస్టులో మాత్రం అశ్విన్‌కి ఛాన్స్ దక్కినా.. అతను ఆశించిన మేర వికెట్లు రాబట్టలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో భారత్ జట్టు చిత్తుగా ఓడిపోయిన విషయం తెలిసిందే.ఆస్ట్రేలియా పిచ్‌లపై స్పిన్నర్ల ప్రభావం పెద్దగా లేకపోవడంతో.. మిగిలిన రెండు టెస్టుల్లోనూ అశ్విన్‌ను ఆడించే సంకేతాలు కనిపించలేదు. దాంతో అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించినట్లు తెలుస్తోంది. పెర్త్ టెస్టులో అశ్విన్‌కి తుది జట్టులో చోటు ఇవ్వకపోవడంతో అప్పుడే రిటైర్మెంట్‌పై అశ్విన్ ప్రాథమికంగా నిర్ణయం తీసుకున్నాడట. ఈ విషయాన్ని అశ్విన్ రిటైర్మెంట్ తర్వాత కెప్టెన్ రోహిత్ శర్మ గుర్తు చేసుకున్నాడు.అశ్విన్‌కి అన్నీ తెలుసు“అశ్విన్ చాలా కష్టపడి టీమ్‌లో ఈ స్థాయికి ఎదిగాడు. కాబట్టి.. తుది జట్టులో అతనికి చోటు ఇవ్వలేకపోవడంపై మేము సమాధానం చెప్పాల్సిందే. పిచ్, ప్రత్యర్థి జట్టుకి తగినట్లుగా టీమ్ కాంబినేషన్ ఎంపిక గురించి జట్టు మేనేజ్‌మెంట్ ఏం ఆలోచిస్తుందో అశ్విన్‌కి తెలుసు. కానీ.. ఏ స్పిన్నర్‌ని ఆడించాలో ఆస్ట్రేలియా పిచ్‌లపై మేము ముందే నిర్ణయించుకోలేని పరిస్థితి. దాంతో పెర్త్ టెస్టు టైమ్‌లో అతడ్ని ఒప్పించి.. అడిలైడ్ టెస్టు వరకూ రిటైర్మెంట్ నిర్ణయాన్ని ఆపి ఆడించాం” అని రోహిత్ శర్మ గుర్తు చేసుకున్నాడు.టీమ్‌కి ఉపయోగం లేనప్పుడు ఎందుకు?అశ్విన్ రిటైర్మెంట్ గురించి రోహిత్ శర్మ మాట్లాడుతూ “భారత్ జట్టుకి ఈ సిరీస్‌లో నా అవసరం లేకపోతే.. నేను ఆటకి రిటైర్మెంట్ ప్రకటించడం మంచిదని అశ్విన్ ముందే చెప్పాడు. నిజమే..మెల్‌బోర్న్‌లో పిచ్, పరిస్థితులు ఎలా ఉంటాయో ఇప్పుడే ఓ అంచనాకి రాలేని పరిస్థితి. అశ్విన్ నిర్ణయాన్ని మేము గౌరవిస్తున్నాం. అతను పెద్ద మ్యాచ్ విన్నర్. రిటైర్మెంట్ అనేది పూర్తిగా అతని సొంత నిర్ణయం. అశ్విన్ చాలా చమత్కారమైన మనిషి. ఇందులో ఎలాంటి సందేహం లేదు” అని చెప్పుకొచ్చాడు.భారత్ తరపున 106 టెస్టులు, 116 వన్డేలు, 65 టీ20 మ్యాచ్‌లను అశ్విన్ ఆడాడు. 2022 నుంచి టీ20లకి, 2023 నుంచి వన్డేలకి దూరమైన అశ్విన్.. గత కొంతకాలంగా కేవలం టెస్టుల్లో మాత్రమే ఆడుతున్నాడు. ఇప్పుడు వరుసగా టెస్టు టీమ్ నుంచి కూడా పక్కకి తప్పించడంతో ఈ 38 ఏళ్ల ఆఫ్ స్పిన్నర్ ఇంటర్నేషన్ క్రికెట్‌కి గుడ్ బై చెప్పేశాడు.

# అంకెల్లో అశ్విన్.. తిరుగులేని స్పిన్నర్.. లోయర్ ఆర్డర్ ఆపద్బాంధవుడు.. 14 ఏళ్ల కెరీర్లో ఎన్నో మైల్‌స్టోన్స్



రవిచంద్రన్ అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్ కు బుధవారం (డిసెంబర్ 18) రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఆస్ట్రేలియాతో బ్రిస్బేన్ లో మూడో టెస్టు డ్రాగా ముగిసిన తర్వాత మీడియా సమావేశానికి రోహిత్ తో కలిసి వచ్చిన అతడు.. అంతర్జాతీయ క్రికెటర్ గా తనకు ఇదే చివరి రోజని అన్నాడు. ఈ నేపథ్యంలో టీమిండియా గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్ ప్లేయర్స్ లో ఒకడైన అశ్విన్ అంతర్జాతీయ క్రికెట్ గణాంకాలు ఒకసారి చూద్దాం.అంకెల్లో అశ్విన్- సెప్టెంబర్ 17, 1986లో జన్మించిన అశ్విన్.. జూన్ 5, 2010లో ఇండియా తరఫున తొలి వన్డే ఆడాడు. ఆ తర్వాత ఏడాదికి అంటే నవంబర్ 6, 2011లో వెస్టిండీస్ పై టెస్టు క్రికెట్ అరంగేట్రం చేశాడు.- 38 ఏళ్ల అశ్విన్ టెస్టుల్లో 537 వికెట్లతో ఇండియా తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్లలో రెండో స్థానంలో ఉన్నాడు. అనిల్ కుంబ్లే 619 వికెట్లతో టాప్ లో ఉన్నాడు.- ఇక టెస్టుల్లో 37సార్లు ఒక ఇన్నింగ్స్ లో ఐదు, అంతకంటే ఎక్కువ వికెట్లు తీసుకున్నాడు. ఈ విషయంలో లెజెండరీ స్పిన్నర్ షేన్ వార్న్ ను సమం చేశాడు. ముత్తయ్య మురళీధరన్ 67సార్లు ఈ ఘనత సాధించి ఎవరికీ అందనంత ఎత్తులో ఉన్నాడు.- టెస్టుల్లో అత్యధికంగా 268సార్లు లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లను ఔట్ చేసి వాళ్లపై తన ఆధిపత్యాన్ని ప్రదర్శించాడు.- మొత్తంగా 287 అంతర్జాతీయ మ్యాచ్ లలో అతడు 775 వికెట్లు తీసుకున్నాడు. అందులో 537 టెస్టు వికెట్లు, 156 వన్డే వికెట్లు, 72 టీ20 వికెట్లు ఉన్నాయి. అనిల్ కుంబ్లే 956 వికెట్లతో టాప్ లో ఉండగా.. అశ్విన్ రెండో స్థానంలో ఉన్నాడు. మొత్తంగా ప్రపంచ క్రికెట్ లో అతని స్థానం 11.- టెస్టుల్లో ఆరు సెంచరీలు కూడా చేశాడు. మొత్తంగా 3503 టెస్టు రన్స్ ఉన్నాయి. టెస్టుల్లో 3 వేల రన్స్, 300కుపైగా వికెట్లు తీసుకున్న 11 మంది ఆల్ రౌండర్లలో అతనూ ఒకడు. 2011లో వన్డే వరల్డ్ కప్ గెలిచిన జట్టులో సభ్యుడు. ఛాంపియన్స్ ట్రోఫీ, ఏషియా కప్ గెలిచిన జట్లలోనూ ఉన్న అశ్విన్.. టెస్టు క్రికెట్ లో అత్యధిక ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు సొంతం చేసుకున్న క్రికెటర్.డబ్ల్యూటీసీలో ఛాంపియన్వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ (డబ్ల్యూటీసీ)లో అశ్విన్ ఆధిపత్యం మామూలుగా లేదు. ఇప్పటి వరకూ ఇందులో అత్యధిక వికెట్లు తీసుకున్న బౌలర్ గా రిటైరయ్యాడు.100 వికెట్ల మార్క్ అందుకున్న తొలి బౌలర్ అతడే. డబ్ల్యూటీసీలో 41 మ్యాచ్ లు ఆడిన అశ్విన్ 195 వికెట్లు తీసుకున్నాడు. అతని తర్వాత ఆస్ట్రేలియా స్పిన్నర్ నేథన్ లయన్ 190 వికెట్లతో రెండో స్థానంలో ఉన్నాడు.ఐపీఎల్లోనూ కింగేఅశ్విన్ అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టడానికి అతని ఐపీఎల్ ప్రదర్శనే కారణం. చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ధోనీ కెప్టెన్సీలో అతడు ఐపీఎల్లోకి అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత ఆ టీమ్ ఛాంపియన్ గా నిలవడంలో కీలకపాత్ర పోషించాడు. ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైరైనా ఐపీఎల్ తోపాటు క్లబ్ క్రికెట్ లో అశ్విన్ కొనసాగనున్నాడు. వచ్చే సీజన్ కోసం అతడు మరోసారి సీఎస్కే తరఫునే ఆడనున్నాడు. ఈ మధ్యే వేలంలో తిరిగి అతన్ని దక్కించుకుంది.స్వదేశంలో తిరుగులేని అశ్విన్అశ్విన్ స్వదేశంలో తిరుగులేని స్పిన్నర్. స్పిన్ కు అనుకూలించే ఇండియన్ పిచ్ లపై అశ్విన్ ను ఎదుర్కోవడం ఏ ప్రపంచస్థాయి బ్యాటర్ కైనా సవాలే. అతడు ఇండియాలో 383 టెస్టు వికెట్లు తీసుకోవడం విశేషం. అయితే విదేశాల్లో మాత్రం అంతగా రాణించలేదు.ముఖ్యంగా సేనా (సౌతాఫ్రికా, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా) దేశాల్లో 26 టెస్టులు ఆడిన అశ్విన్.. పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. ఈ మధ్యే అడిలైడ్ లో ఆడగా..మాత్రమే తీశాడు.

# నిష్పత్తిలో బోనస్ షేర్లను ప్రకటించిన పీఎస్యూ కంపెనీబీ రికార్డ్ డేట్ ఎప్పుడంటే..?



బోనస్ షేర్ల జారీకి రికార్డు తేదీని నిర్ణయించినట్లు ఎన్ఎండీసీ ప్రకటించింది. బోనస్ షేర్ల జారీకి వాటాదారుల అర్హతను నిర్ణయించడానికి 2024 డిసెంబర్ 27 శుక్రవారంను ‘రికార్డు తేదీ’గా నిర్ణయించినట్లు ఎన్ఎండీసీ తెలిపింది. ప్రతిపాదిత బోనస్ ఇష్యూ కోసం స్టాక్ ఎక్స్ఛేంజీల నుండి 16 డిసెంబర్ 2024 న సూత్రప్రాయ ఆమోదం పొందినట్లు కంపెనీ తెలిపింది. కేటాయింపు 2024 డిసెంబర్ 30ఎన్ఎండీసీ కంపెనీ అర్హులైన ఇన్వెస్టర్లకు బోనస్ షేర్లను సోమవారం, 30 డిసెంబర్ 2024 న కేటాయిస్తుంది. ఈ బోనస్ షేర్లను మరుసటి రోజు అంటే 2024 డిసెంబర్ 31 మంగళవారం ట్రేడింగ్ కోసం అందుబాటులో ఉంచనున్నట్లు ఎన్ఎండీసీ మంగళవారం రెగ్యులేటరీ ఫైలింగ్ లో తెలిపింది. 2:1 నిష్పత్తిలో బోనస్ ఇష్యూను ఎన్ఎండీసీ గతంలో ప్రకటించింది.

# వదలని వర్షం.. ఇండియా, ఆస్ట్రేలియా మూడో టెస్ట్ డ్రా.. 216 ఓవర్లే సాగిన ఆట

గబ్బా టెస్టు పేలవ డ్రాగా ముగిసింది. తొలి రోజు మొదలైన వర్షం చివరి రోజు వరకూ కొనసాగడంతో ఫలితం సాధ్యం కాలేదు. మ్యాచ్ మొత్తం ఐదు రోజుల్లో కేవలం 216 ఓవర్ల ఆట మాత్రమే సాధ్యమైంది. చివరి రోజు అయితే మొత్తంగా 24 ఓవర్లే వేయగలిగారు. టీమిండియా ముందు ఆస్ట్రేలియా 275 రన్స్ టార్గెట్ విధించగా.. 2.1 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 8 పరుగులు చేసింది. ఆ సమయంలో వెలుతురు సరిగా లేకపోవడం, తర్వాత వర్షం కురవడంతో ఇక ఆట సాధ్యం కాలేదు.గబ్బా టెస్టు డ్రామూడేళ్ల కిందట ఇదే గబ్బాలో చారిత్రక విజయం సాధించిన టీమిండియా.. ఈసారి మాత్రం వర్షం వల్ల బతికిపోయిందని చెప్పొచ్చు. తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 445 పరుగులు చేయగా.. టీమిండియా కిందామీదా పడి 260 రన్స్ చేసి ఫాలో ఆన్ తప్పించుకుంది. తర్వాత రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 7 వికెట్లకు 89 రన్స్ చేసి డిక్లేర్ చేసింది. 275 రన్స్ తో టీమిండియాకు సవాలు విసిరింది. అయితే ఆ సవాలును వరుణుడు సీరియస్ గా తీసుకొని.. ఇండియా ఇన్నింగ్స్ మొదలు కాగానే మళ్లీ వచ్చాడు. దీంతో 2.1 ఓవర్లలో టీమిండియా వికెట్ నష్టపోకుండా 8 రన్స్ చేసింది.అప్పుడే వెలుతురు సరిగా లేకపోవడంతో అంపైర్లు ఆటను నిలిపేసి ముందుగానే టీ టైమ్ తీసుకున్నారు. ఆ సమయం ముగిసే సరికి వర్షం మళ్లీ మొదలైంది. ఈసారి భారీ వర్షం కురవడంతో మళ్లీ ఆట సాధ్యం కాలేదు. వర్షం ఆగకపోవడంతో ఇద్దరు కెప్టెన్లు డ్రాకు అంగీకరించారు. దీంతో ఐదు టెస్టుల సిరీస్ ఇప్పటికీ 1-1తో సమంగా ఉంది.ఫలితం కోసం ఆస్ట్రేలియా సాహసంటీమిండియాను తొలి ఇన్నింగ్స్ లో 260 పరుగులకు కట్టడి చేసి 185 పరుగుల ఆధిక్యం సంపాదించిన ఆ టీమ్.. రెండో ఇన్నింగ్స్ లో 7 వికెట్లకు 89 పరుగులు చేసి డిక్లేర్ చేసింది. మొత్తంగా 274 పరుగుల ఆధిక్యం లభించింది. ఈ మ్యాచ్ లో ఫలితం కోసం ఆ టీమ్ సాహసమే చేసింది. కానీ వర్షంతో దానికి ఫలితం లేకుండా పోయింది.రెండో ఇన్నింగ్స్ లో వేగంగా పరుగులు చేసే క్రమంలో ఆస్ట్రేలియా వరుసగా వికెట్లు కోల్పోయింది. మొదటి నుంచీ ఆ టీమ్ బ్యాటర్లు ధాటిగా ఆడేందుకు ప్రయత్నించారు. దీంతో వికెట్లు పడుతూనే వెళ్లాయి. బుమ్రా 3, సిరాజ్, ఆకాశ్ దీప్ చెరో రెండు వికెట్లు తీశారు. ఆస్ట్రేలియా బ్యాటర్లలో కెప్టెన్ కమిన్స్ 22 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచాడు.



# ఫ్రీ యాక్సెసరీస్ తో మారుతి సుజుకి సెలెరియో లిమిటెడ్ ఎడిషన్ లాంచ్‌బీ ధర రూ. 4.99 లక్షలు మాత్రమే

మారుతి సుజుకి సెలెరియో లిమిటెడ్ ఎడిషన్ భారతదేశంలో లాంచ్ అయింది. దీని ప్రారంభ ధర రూ .4.99 లక్షలు (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ) మాత్రమే. ఈ సెలెరియో లిమిటెడ్ ఎడిషన్ రూ .11,000 విలువైన ఉచిత కాంప్లిమెంటరీ యాక్సెసరీస్ తో వస్తుంది, ఈ ప్రమోషన్ డిసెంబర్ 20, 2024 వరకు చెల్లుబాటు అవుతుంది. ఈ తాజా మోడల్ ఈ సంవత్సరం ప్రారంభంలో లాంచ్ చేసిన డ్రీమ్ సిరీస్ నుండి వచ్చింది.ఇయర్ ఎండ్ ఆఫర్స్ లో భాగంగా..కొత్తగా లాంచ్ చేసిన మారుతి సుజుకి సెలెరియో లిమిటెడ్ ఎడిషన్ వినియోగదారులకు ఇయర్ ఎండ్ ఆఫర్ లో భాగంగా వస్తోంది. ఇందులో ఎక్స్టీరియర్ బాడీ కిట్, క్రోమ్ యాక్సెంట్లతో కూడిన సైడ్ మౌల్డింగ్, రూఫ్ స్పాయిలర్ వంటి ఫీచర్లు ఉన్నాయి. వాహనం లోపల క్యాబిన్ లో డ్యూయల్ టోన్ డోర్ సిల్ గార్డులు, స్టైలిష్ ఫ్లోర్ మ్యాట్ లను అందించారు.




మారుతి సుజుకి సెలెరియో: ఫీచర్లుమారుతి సుజుకి సెలెరియో లోని అధిక వేరియంట్లు స్మార్ట్ ఫోన్ నావిగేషన్ సామర్థ్యాలను కలిగి ఉన్న 7 అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్మెంట్ సిస్టమ్ తో వస్తాయి. ఈ సిస్టమ్ ఆపిల్‌కార్ ప్లే, ఆండ్రాయిడ్ ఆటో రెండింటికీ అనుకూలంగా ఉంటుంది. అదనంగా, ఈ హ్యాచ్ బ్యాక్ లో కీలెస్ ఎంట్రీ, పుష్-బటన్ స్టార్ట్-స్టాప్ మెకానిజం తదితర ఫీచర్స్ ఉన్నాయి. అలాగే, ఇందులో డ్యూయల్ ఎయిర్ బ్యాగులు, ఎబిఎస్ విత్ ఇబిడి, ఇఎస్పి, రివర్స్ పార్కింగ్ సెన్సార్లు, హిల్ హోల్డ్ అసిస్ట్ తదితర సెక్యూరిటీ ఫీచర్స్ కూడా ఉన్నాయి.మారుతి సుజుకి సెలెరియో: స్పెసిఫికేషన్లుమారుతి సుజుకి సెలెరియో మెకానికల్ స్పెసిఫికేషన్లు మారలేదు. ఈ ఎంట్రీ లెవల్ హ్యాచ్ బ్యాక్ లో 1.0-లీటర్ మూడు సిలిండర్ల కె-సిరీస్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 66 బిహెచ్ పి పవర్, 89 ఎన్ఎమ్ గరిష్ట టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్మిషన్, ఏఎమ్టీ రెండింటితో లభిస్తుంది. ఇదే ఇంజన్ సీఎన్జీ వేరియంట్లలో కూడా ఉంటుంది. ఇక్కడ ఇది 56 బిహెచ్పి పవర్, 82.1 ఎన్ఎమ్ గరిష్ట టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఇది ప్రత్యేకంగా 5-స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్ తో వస్తుంది.మారుతి సుజుకి సెలెరియో: ఇంధన సామర్థ్యంప్రస్తుతం మార్కెట్లో ఉన్న అత్యంత ఇంధన సామర్థ్యం కలిగిన వాహనాలలో సెలెరియో ఒకటి. పెట్రోల్-మాన్యువల్ వేరియంట్ తో లీటరుకు 25.24 కిలోమీటర్లు, పెట్రోల్-ఏఎమ్ టీ ఆప్షన్ తో లీటరుకు 26.68 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఇస్తుంది. అదనంగా, సెలెరియో సీఎన్జీ వేరియంట్ కిలోకు 34.43 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఈ గణాంకాలన్నీ ఏఆర్ఏఐ ధ్రువీకరించాయి.

# ‘హెచ్-1బీ’ వీసా పై అమెరికా కీలక నిర్ణయంబీ భారతీయులకు ప్రయోజనకరమేనా?

హెచ్ 1 బీ వీసా సిస్టమ్ లో కీలక సంస్కరణలకు అమెరికా ప్రభుత్వం తెర లేపింది. హెచ్ 1 బీ వీసాల దరఖాస్తు ప్రక్రియను క్రమబద్ధీకరించడం, ఈ సిస్టమ్ లో దుర్వినియోగాలను అరికట్టడం లక్ష్యంగా బైడెన్ ప్రభుత్వం హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్ లో పలు మార్పులను ఆవిష్కరించింది.హెచ్ 1 బీ వీసా సంస్కరణలుమూడు దశాబ్దాలకు పైగా అమలులో ఉన్న హెచ్-1బీ వీసా ప్రోగ్రామ్ అంతర్జాతీయ విద్యార్థులు, వృత్తి నిపుణులు అమెరికాలో పనిచేయడానికి ఒక మార్గం. ఈ విధానంలో పెద్ద ఎత్తున అవకతవకలు చోటు చేసుకుంటున్నాయన్న ఆరోపణలు ఇటీవలి కాలంలో వచ్చాయి. దాంతో చట్టపరమైన వలసలకు సంబంధించి ప్రభుత్వ విధానంలో సంస్కరణలు అవసరమని అధ్యక్షుడు జో బైడెన్ భావిస్తున్నారు. అయితే, అమెరికా తదుపరి అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ నేతృత్వంలోని రాబోయే ప్రభుత్వం ఈ మార్పులను ఎలా ఎదుర్కొంటుందో కచ్చితంగా తెలియదు. కొత్త నిబంధనలు అమలు ఎప్పుడు? అధ్యక్షుడు బైడెన్ పదవి నుంచి వైదొలగ డానికి కొద్ది రోజుల ముందు, అంటే 2025 జనవరి 17 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈ కొత్త నిబంధనల ప్రకారం, దరఖాస్తుదారులు తమ హెచ్-1బీ దరఖాస్తులను సమర్పించడానికి కొత్తగా ప్రవేశపెట్టిన ఐ-129 అప్లికేషన్ ఫామ్ ను ఉపయోగించాల్సి ఉంటుంది. అమెరికా డిపార్ట్ మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ నిర్దేశించిన 85,000 పరిమితిని మించి ఏటా లక్షలాది మంది హెచ్ -1బీ వీసాకు దరఖాస్తులు వస్తున్నాయి. అమెజాన్, గూగుల్, టెస్లా వంటి టెక్ దిగ్గజాలు ఈ హెచ్ 1 బీ వీసా ప్రోగ్రామ్ కు అతిపెద్ద లబ్ధిదారులలో ఒకరుగా ఉన్నాయి. 2024 లో 4 లక్షల కంటే ఎక్కువ దరఖాస్తులు ఈ హెచ్ 1 బీ వీసాల కోసం వచ్చాయంటే, ఈ కేటగిరీలో ఉన్న తీవ్రమైన పోటీని అర్థం చేసుకోవచ్చు.ముఖ్యమైన నిబంధనలుదరఖాస్తుదారులు తమ వీసా దరఖాస్తు తమ డిగ్రీ తో నేరుగా ముడిపడి ఉన్న ఉద్యోగానికి సంబంధించినదని నిరూపించాలి. దీనివల్ల ఈ వీసా సిస్టమ్ దుర్వినియోగం తగ్గుతుంది.పొడిగింపు అభ్యర్థనలను ప్రాసెస్ చేసేటప్పుడు, అంతకుముందు పొందిన అనుమతులను వాయిదా వేసే అధికారం ఇమ్మిగ్రేషన్ అధికారులకు ఉంటుంది.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పవన్ కళ్యాణ్‌తో డీజే టిల్లు ముద్దుగుమ్మ ఐటెం సాంగ్.. ఓజీ నుంచి క్రేజీ న్యూస్

పవన్ కళ్యాణ్ నటిస్తున్న ఓజీ నుంచి క్రేజీ న్యూస్ బయటికి వచ్చింది. సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఓజీ సినిమా ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటుండగా.. ఈ మూవీలో పవన్ కళ్యాణ్‌కి జోడీగా ప్రియాంకా ఆరుళ్ మోహన్ నటిస్తోంది. వచ్చే ఈ ఏడాది ఈ మూవీ థియేటర్లలోకి రానుండగా.. సినిమాలో ఒక ఐటెం సాంగ్ ఉన్నట్లు వెలుగులోకి వచ్చింది. డీజే టిల్లు భామకి ఛాన్స్ఓజీ మూవీని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఎస్ థమన్ మ్యూజిక్ అందిస్తున్న ఈ సినిమాలో శ్రియా రెడ్డి ఓ కీలక పాత్రలో నటిస్తోంది. అలానే జపనీస్ నటుడు కజుకి కిటముర కూడా నటిస్తున్నాడు. దాంతో ఈ సినిమాపై ఇప్పటికే అంచనాలు పెరిగిపోగా.. ఐటెం సాంగ్‌లో డీజే టిల్లు హీరోయిన్ నేహా శెట్టి డ్యాన్స్ చేయబోతున్నట్లు ఓ వార్త హల్‌చల్ చేస్తోంది.క్రేజ్ ఉన్నా.. ఛాన్స్‌లు కరువుడీజే టిల్లుతో



యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న రాధిక అలియాస్ నేహాశెట్టి.. ఇటీవల హీరోయిన్‌గా చేసిన సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేకపోయాయి. డీజే టిల్లు సీక్వెల్.. డీజే స్క్వేర్‌లో కూడా నేహా శెట్టి కనిపించినా ఆమె పాత్ర అందులో చాలా పరిమితం. దాంతో ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు ఐటెం సాంగ్ చేసేందుకు సిద్ధమవుతోందట. మోస్ట్ క్రేజీయెస్ట్ మూవీగా ఓజీఓజీ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచి మోస్ట్ క్రేజీయెస్ట్ మూవీగా అభిమానులు దీన్ని చూస్తున్నారు. దాంతో ఓటీ టీమ్ అడగ్గానే నేహా శెట్టి ఓకే చెప్పేసినట్లు తెలుస్తోంది. అయితే.. ఇప్పటి వరకూ అధికారిక ప్రకటన అయితే రాలేదు. కానీ.. తెలుగు సినిమాల్లో ఈమధ్య ఐటెం సాంగ్స్‌కి బాగా పాపులారిటీ పెరిగిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 మూవీలో శ్రీలీల చేసిన కిస్సిక్ అనే ఐటెం సాంగ్ ఏ తరహాలో తెలిసిందే.

# శ్రీతేజ్ చికిత్స పొందుతున్న ఆసుపత్రికి అల్లు అరవింద్.. రేవతి కుటుంబాన్ని ఆదుకుంటామని హామీ

పుష్ప 2 ప్రీమియర్ షో వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడి ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను బుధవారం అల్లు అరవింద్ పరామర్శించారు. డిసెంబరు 4న రాత్రి ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద పుష్ప 2: ది రూల్ ప్రీమియర్ షో వేయగా.. అక్కడికి అల్లు అర్జున్‌తో పాటు చిత్ర యూనిట్ వచ్చింది. దాంతో అల్లు అర్జున్‌ను చూసేందుకు ఒక్కసారిగా అభిమానులు ఎగబడటంతో తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్ర గాయాలతో ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.పరామర్శకి అందుకే వెళ్లని అల్లు అర్జున్ఈ తొక్కిసలాట ఘటనపై ఇప్పటికే సంధ్య థియేటర్ యాజమాన్యంతో పాటు అల్లు అర్జున్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే.. అల్లు అర్జున్ మధ్యంతర బెయిల్‌పై



గత శనివారం ఉదయం విడుదల అయ్యాడు. జైలు నుంచి విడుదలై తర్వాత శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు అల్లు అర్జున్ వెళ్దామని అనుకున్నాడట. కానీ.. కేసు కోర్టులో ఉండటంతో వెళ్లకూడదని నిర్ణయించుకున్నట్లు అల్లు అర్జున్ తెలిపాడు.

దాంతో అల్లు అర్జున్‌కి బదులుగా అతని తండ్రి అల్లు అరవింద్ ఈరోజు ఆసుపత్రికి వెళ్లి శ్రీతేజ్‌ను పరామర్శించాడు.శ్రీతేజ్ పరిస్థితిపై అల్లు అరవింద్ వాకబుశ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లు అడిగి తెలుసుకున్న అల్లు అరవింద్.. అతని కుటుంబ సభ్యులతో మాట్లాడి అండగా ఉంటామని భరోసా ఇచ్చాడు. కేసు కోర్టులో ఉన్నందున అల్లు అర్జున్ రాలేకపోయాడని.. రేవతి కుటుంబాన్ని ఆదుకుంటామని అల్లు అరవింద్ మరోసారి స్పష్టం చేశారు. అల్లు అర్జున్ అరెస్ట్ తర్వాత శ్రీతేజ్ తండ్రి మాట్లాడుతూ.. తాను కేసు వెనక్కి తీసుకుంటానని చెప్పిన విషయం తెలిసిందే.రూ.1500 కోట్లకి చేరువలో పుష్ప 2పుష్ప 2 మూవీ ఇప్పటి వరకూ రూ.1,469 కోట్లు వసూల్లు రాబట్టింది. ఇందులో సగానికిపైగా హిందీ నుంచే వసూలు కావడం గమనార్హం. తెలుగు, తమిళ్, బెంగాలీ, కన్నడ, మలయాళం, నిలిచింది.

# విజయ్ దేవరకొండతో రిలేషన్ షిప్ గురించి మరింత క్లారిటీ ఇచ్చిన రష్మిక మంధాన.. తోడు కావాలా కదా?



పుష్ప 2 సినిమాతో రష్మిక మంధాన క్రేజ్ మరింత పెరిగింది. సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్ నటించిన పుష్ప 2: ది రూల్ మూవీ డిసెంబరు 5న రిలీజై రికార్డు కలెక్షన్లతో దుమ్ముదులిపేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో మూడు సినిమాలు ఉండగా.. ఇందులో బాలీవుడ్ మూవీస్ రెండు.కొన్నేళ్లుగా యంగ్ హీరోతో డేటింగ్‌రష్మిక మంధాన గత కొన్నేళ్లుగా విజయ్ దేవరకొండతో ప్రేమాయణం నడుపుతోంది. తొలుత బుకాయించిన ఈ జంట.. ఈ మధ్య ఓపెన్‌గా ఒప్పుకుంటోంది. పుష్ప 2 ప్రమోషన్స్ ఈవెంట్‌లో కూడా విజయ్ దేవరకొండతో డేటింగ్‌పై క్లారిటీ ఇచ్చేసిన రష్మిక మంధాన.. తాజాగా మరోసారి తన భాగస్వామికి ఉండాల్సిన క్వాలిటీస్ గురించి పెదవి విప్పింది.గౌరవానికే ప్రాధాన్యత“బంధంలో నా మొదటి ప్రాధాన్యత గౌరవానికి ఇస్తాను. ఒకరినొకరు గౌరవించుకున్నప్పుడు కదా ఉంటుంది.

# హీరోయిన్ సాయి పల్లవి జీవితంలో ఎప్పటికీ నెరవేరని మూడు కోరికలు.. అవి ఏంటంటే?



తెలుగు ఇండస్ట్రీలో మోస్ట్ పాపులర్ హీరోయిన్స్‌లలో సాయి పల్లవి ఒకరు. తెలుగు రాష్ట్రాల్లో ఆమెకున్న క్రేజ్ అంతా ఇంతా కాదు. ముఖ్యంగా సాయి పల్లవి అభిమానులు ఆమెను లేడి పవర్ స్టార్ అని పిలుచుకుంటారన్న విషయం తెలిసిందే. తెలుగులోనే కాకుండా తమిళం, మలయాళ, కన్నడ భాషల్లో కూడా సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా వెలుగొందుతోంది. సినిమాల్లో యాక్టింగ్‌కు తప్పా గ్లామర్, ఎక్స్‌పోజింగ్‌కు ఏమాత్రం చోటివ్వను సాయి పల్లవి జీవితంలో ఎప్పటికీ నెరవేరని మూడు డ్రీమ్స్ లేదా కోరికలు ఉన్నాయట. మరి అవేంటీ?, నెరవేరకపోవడానికి గల కారణాలు ఏంటీ? అనే విషయాలపై ఓ లుక్కేద్దాం.53 ఏళ్ల వయసులో మరణం సాయి పల్లవికి బాలీవుడ్ వర్సటైల్ యాక్టర్ ఇర్ఫాన్ ఖాన్‌తో నటించాలని అనుకుందట. కానీ, ఇర్ఫాన్ ఖాన్‌కోలన్ ఇన్ఫెక్షన్ కారణంగా 53 ఏళ్ల వయసులోనే మరణించారు.

# పుష్ప 2కి వరల్డ్ వైడ్‌గా 1469, ఇండియాలో 1000 కోట్లు! సగానికిపైగా హిందీలోనే ఎక్కువ- లాభాలు ఎంతంటే?

ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ నటించిన లేటెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ పుష్ప 2 ది రూల్. మొదటి నుంచి భారీ అంచనాలు నెలకొన్న ఈ సినిమాకు అల్లు అర్జున్ అరెస్ట్ కావడంతో మరింత హైప్ వచ్చింది. అయితే, తాజాగా 13వ రోజున ఇండియాలో మాత్రం పుష్ప 2 కలెక్షన్స్ పది శాతం మేర పడిపోయాయి.13వ రోజున 24 కోట్లుపుష్ప 2 సినిమాకు ఇండియన్ బాక్సాఫీస్ వద్ద రూ. 24.25 కోట్ల నెట్ కలెక్షన్స్ వచ్చాయి. వీటిలో తెలుగు నుంచి 4.35 కోట్లు, హిందీ ద్వారా రూ. 18.5 కోట్లు, తమిళం నుంచి రూ. 1. 1 కోట్లు,



కన్నడ ద్వారా 15 లక్షలు, మలయాళం నుంచి 15 లక్షలు వసూలు అయ్యాయి. అయితే, 12వ రోజు వచ్చిన రూ. 26.95 కోట్ల నెట్ కలెక్షన్స్‌తో పోలిస్తే 13వ రోజున 10.02 శాతం పుష్ప 2 ది రూల్ వసూల్లు తగ్గాయి.ఇండియాలో వెయ్యి కోట్లుఇక భారతదేశంలో 13 రోజుల్లో పుష్ప 2 మూవీకి రూ. 953.3 కోట్ల నెట్ కలెక్షన్స్ వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. అంటే, సుమారుగా రూ. వెయ్యి కోట్ల వైపుగా ఇండియాలో పుష్ప 2 దూసుకుపోతోంది. అంతేకాకుండా 14వ రోజు అయిన వేస్తున్నారు.


# ఇంటర్వ్యూలో నోరుజారి.. ట్రోలర్స్ దెబ్బకి వివరణ ఇచ్చిన నయనతార భర్త విఘ్నేశ్ శివన్



సౌత్ లేడీ సూపర్ స్టార్ నయనతార భర్త విఘ్నేశ్ శివన్

ఎట్టకేలకు తనపై జరుగుతున్న ట్రోలింగ్‌పై స్పందించాడు. డైరెక్టర్ కూడా అయిన విఘ్నేశ్ శివన్ ఇటీవల హీరో ధనుష్‌ను టార్గెట్ చేస్తూ మాట్లాడే క్రమం నోరుజారి నెటిజన్లకి అడ్డంగా దొరికిపోయాడు. దాంతో ఓ రేంజ్‌లో ట్రోలింగ్ మొదలవడంతో ట్విట్టర్ అకౌంట్‌ను డీయాక్టివేట్ చేసేసి సైలెంట్ అయిపోయాడు. ఎట్టకేలకి ఆ ఇంటర్వ్యూలో తాను మాట్లాడిన మాటలపై విఘ్నేశ్ శివన్ వివరణ ఇచ్చాడు.అజిత్ పేరు చెప్పి.. దొరికివిఘ్నేశ్ శివన్ ఆ ఇంటర్వ్యూలో ఏం మాట్లాడాడంటే? తాను దర్శకత్వం వహించిన నానుమ్ రౌడీ (తెలుగులో నేనూ రౌడీనే) సినిమా చూసి హీరో అజిత్ మెచ్చుకుంటూ తన సినిమా ఎన్నై అరిందాల్ (తెలుగులో ఎంతవాడు గాని) కోసం పాట రాయమన్నట్లు విఘ్నేశ్ శివన్ చెప్పుకొచ్చాడు. ధనుష్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన నేనూ రౌడీనే సినిమా కంటే ముందు తన క్రేజ్‌ను చెప్పుకోవడానికి విఘ్నేశ్ శివన్ ప్రయత్నించాడు.సమాధానం చెప్పలేక ట్విట్టర్ నుంచి అవుట్‌కానీ.. ఇక్కడే నయనతార భర్త నెటిజన్లకి దొరికిపోయాడు. ఎంతవాడు గాని సినిమా 2015, ఫిబ్రవరిలో రిలీజ్ అవగా.. నేనూ రౌడీనే మూవీ అదే ఏడాది అక్టోబరులో విడుదలైంది. దాంతో సినిమా రిలీజ్ అవ్వకుండానే అజిత్ ఎలా చూసి మెచ్చుకున్నాడు?

## శివ పార్వతుల్లా నాగ చైతన్య, సాయి పల్లవి.. తండేల్ నుంచి రెండో పాట శివ శక్తి రిలీజ్ డేట్ ఇదే!



యువ సామ్రాట్ నాగ చైతన్య, హీరోయిన్ సాయి పల్లవి మరోసారి జోడీ కట్టి నటించిన సినిమా తండేల్. వీరిద్దరి కాంబినేషన్‌లో హైలీ యాంటిసిపేటెడ్ మూవీగా తండేల్ తెరెకక్కింది. తండేల్ సినిమాకు చందూ మొండేటి దర్శకత్వం వహించారు.బుజ్జి తల్లి పాటకుఅలాగే, తండేల్ మూవీని అగ్ర నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాసు నిర్మిస్తున్నారు. రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతాన్ని అందించారు. అయితే, ఇదివరకు విడుదలైన తండేల్ మూవీ ఫస్ట్ సింగిల్ బుజ్జి తల్లి పాటకు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది.30 మిలియన్లకుపైగా వ్యూస్‌బుజ్జి తల్లి పాట ఇప్పటికే యూట్యూబ్‌లో 30 మిలియన్లకుపైగా వ్యూస్‌తో దూసుకుపోతుంది. అలాగే, అన్ని మ్యూజిక్ చార్ట్‌లలో అగ్రస్థానంలో ఉంది. ఇక తాజాగా తండేల్ మూవీలోని రెండో పాటకు సంబంధించి అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఇవాళ (డిసెంబర్ 18) తండేల్ మూవీ సెకండ్ సింగిల్ శివశక్తి సాంగ్‌ను డిసెంబర్ 22న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు.కాశీలోని ఘాట్స్‌లో సాంగ్ రిలీజ్‌ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాశీలోని పవిత్రమైన ఘాట్స్‌లో శివ శక్తి పాటను లాంచ్ చేస్తున్నట్లు తాజాగా మేకర్స్ అనౌన్స్ చేశారు. శ్రీకాకుళం గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని, పురాతన శ్రీ ముఖలింగం శివాలయాన్ని ప్రతిబింబించే ఈ పాట సంగీతపరంగా, విజువల్‌గా అద్భుతంగా ఉండనుందని మేకర్స్ చెబుతున్నారు.శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీఓ పండుగను అత్యంత వైభవంగా జరుపుకునే అనుభూతినిచ్చేలా ఈ పాట ఉంటుందని మేకర్స్ చెప్పారు. ఈ జాతర పాటకు శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. అయితే, శివ శక్తి పాటకు సంబంధించిన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఇందులో నాగ చైతన్య, సాయి పల్లవి ఇద్దరు పవర్‌ఫుల్‌గా పోజు ఇచ్చారు. శివ శక్తి పోజులో నాగ చైతన్య, సాయి పల్లవి కనిపించిన విధానం అందరినీ ఆకట్టుకునేలా ఉంది. వారి పోజు పార్వతి పరమేశ్వరుడిలా కనిపిస్తోంది.ఆధాత్మిక ఇతివృత్తం ప్రతిబింబించేలాచుట్టూ పెద్ద సంఖ్యలో జనసమూహం, వారి మధ్య సంప్రదాయ వస్త్రధారణలతో జాతర ఉత్సాహపూరిత వాతావరణం పాటలో ఆధ్యాత్మిక ఇతివృత్తానికి జీవం పోస్తాయని దర్శకనిర్మాతలు పాట గొప్పదనం గురించి చెబుతున్నారు. ఇక ఈ పాటను భారీ బడ్జెట్‌తో గ్రాండ్ స్కేల్‌లో చిత్రీకరించారు. ఇది ఇప్పటివరకు నాగ చైతన్య కెరీర్‌లోనే మోస్ట్ ఎక్స్‌పెన్సీవ్ సాంగ్‌గా నిలిచిందని అంటున్నారు.వచ్చే ఏడాది రిలీజ్‌కాగా, నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన తండేల్ మూవీకి షామ్‌దత్ సినిమాటోగ్రఫీని నిర్వహించారు. అలాగే, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్‌గా పని చేస్తున్నారు. శ్రీనాగేంద్ర తంగల ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. తండేల్ మూవీ వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న చాలా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ‘గేమ్ ఛేంజర్’ నుంచి మరో సాంగ్.. ‘ధోప్’ ప్రోమో రిలీజ్



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ నటిస్తున్న హై వోల్టేజ్ యాక్షన్ మూవీ గేమ్ ఛేంజర్ తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథను అందిస్తున్నాడు. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత రామ్ చరణ్ మూవీ కోసం మెగా అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే.ఆచార్య సినిమా వచ్చిన ఈ సినిమా డిజాస్టర్ అవ్వడంతో వారి ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న గేమ్‌ఛేంజర్ పైనే ఉన్నాయి. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తున్నారు. ఇక ఈ సినిమాను సంక్రాంతి? కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్.ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు మూడు పాటలను విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ వచ్చింది.
తాజాగా మూవీ నుంచి మరోసాంగ్‌ను విడుదల చేయబోతున్నారు మేకర్స్. ఈ మూవీ నుంచి ‘ధోప్’ అనే పార్టీ సాంగ్‌ను డిసెంబర్ 21న రిలీజ్ చేయునున్నట్లు ప్రకటించారు మేకర్స్. ఈ సందర్భంగా సాంగ్ ప్రోమోను పంచుకున్నారు.

# జపనీస్‌లో మాట్లాడిన ప్రభాస్..



జపాన్‌లో విడుదల అవుతున్న విషయం తెలిసిందే. వచ్చే ఏడాది జనవరి 03న జపనీస్ భాషలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్ కోసం చిత్రయూనిట్ జపాన్ వెళ్లిన విషయం తెలిసిందే. దర్శకుడు నాగ్ అశ్విన్ ఇప్పటికే జపాన్ చేరుకొని వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నాడు. అయితే మూవీ ప్రమోషన్స్‌కి జపాన్‌కి ప్రభాస్ వెళ్లలేకపోతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.ఈ సందర్భంగా జపాన్ అభిమానుల కోసం ప్రత్యేక వీడియోను రిలీజ్ చేశాడు. ఈ వీడియోలో ప్రభాస్ జపనీస్‌లో మాట్లాడుతూ.. తాను జపాన్‌కి రాలేకపోతున్నానంటూ ఫ్యాన్స్‌కు క్షమాపణలు చెప్పారు ప్రభాస్. ఒక సినిమా షూటింగ్‌లో భాగంగా కాలికి గాయం కావడంతో ప్రస్తుతానికి రాలేకపోతున్నానని, త్వరలోనే కలుస్తానని అభిమానులకు చెప్పారు. అప్పటివరకు కల్కి సినిమాను ఎంజాయ్ చేయండి అంటూ చెప్పుకోచ్చాడు. ప్రభాస్ జపనీస్‌లో మాట్లాడడంతో ఈ వీడియో వైరల్ అవుతుంది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861